తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ
శుక్రవారం 24 జనవరి 2025
పేజీలు-20

# క్రమశిక్షణతో ఆర్టీసీ ప్రయాణికులను గమ్యస్థానం చేర్చడంలో సురక్షితం




**ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు కల్పించాలన్నదే కాంగ్రెస్ ఉద్దేశం**

**బస్సుల ఆదరణ పెరిగింది.. భద్రత మెరుగయింది**

**పర్యావరణ సంరక్షణ కొరకు ఎలక్ట్రిక్ బస్సులు**

**హుస్నాబాద్ బస్టాండ్ ను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్**

**హుస్నాబాద్, జనవరి 23 (ప్రజా జ్యోతి):**

హుస్నాబాద్ బస్ స్టేషన్ ను 2కోట్ల నిర్మాణ వ్యయంతో ఆధునికరించి గురువారం రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఆధునీకరణలో క్రితం 8ప్లాట్ పాం లు ఉంటే 3అదనంగా మొత్తం 11ప్లాట్ పాం లను అల్యూమినియం షిటింగ్, గ్రానైట్ తో ప్లాట్ పాం, మెట్లు, డ్రింకింగ్ వాటర్, బస్ పాస్ కౌంటర్, మరుగుదొడ్లు ఇతరత్రా నిర్మించినట్లు తెలిపారు. 2023 డిసెంబర్ 9వ తేదీ నుంచి నేటి వరకు వరకు రవాణా చేస్తూ సక్రమంగా బస్సులు నడుపుతూ యాక్సిడెంట్ జరగకుండా బస్సులో ప్యాసింజర్ ప్రయాణం నడిపిస్తున్నటువంటి డ్రైవర్లకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న కార్యక్రమం విజయవంతంగా ముందుకు ముందుకెళ్తుందని అన్నారు. 134 కోట్ల మంది ఒక సంవత్సరంలో ఫ్రీగా ప్రయాణం చేయగా దాదాపు 4500 కోట్లు విలువ ప్రభుత్వం - మిగతా22లో

# తల్లి ప్రోత్సహం ఢిల్లీ దాక నడిపించింది

**జాతీయ యూత్ ఫెస్ట్ లో మండల యువకుడు**

**ప్రధాని, కేంద్ర మంత్రులతో ముఖాముఖి**

**తెలంగాణ రాష్ట్రమ్ తరపున వికసిత్ భారత్ కి ఎంపిక**

**గాజుల పల్లి యువకుడి ఘనత**

**మండల యువకునికి అభినందనల వెల్లువ**





**రాయపోల్ /దౌల్తాబాద్ జనవరి 23 ప్రజా జ్యోతి**

తన బాల్యంలోనే తండ్రిని కోల్పోయాడు, తండ్రి మరణించిన అనంతరం తన తల్లి బీజన్ బీ సహకారం తో విద్యను అభ్యసించాడు. మరో వైపు మేనమామ చాంద్ పాషా ప్రోత్సహం తో తన విద్యాబ్యాసం పూర్తి చేసాడు. ఇంతింతై వటుడింతయై అన్నట్టు ఒక్కో మెట్టు ఎదుగుతూ గాజుల పల్లి నుండి దేశ రాజధాని ఢిల్లీ దాక అలుపెరుగని - మిగతా2లో



**నేతాజీ జయంతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలి**

**గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గవ్వ వంశీధర్ రెడ్డి**

## నేతాజీ ఆశయాలు యువతకు స్ఫూర్తి

# దేశ అభ్యున్నతికి కృషి చేయాలి

**కోహెడ,జనవరి 23(ప్రజా జ్యోతి):**

కోహెడ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గవ్వ వంశీధర్ రెడ్డి నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలను వివిధ నాయకులు కొనియాడారు. వారు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర పోరాటంలో నేతాజీ చేసిన క్రియాశీలక పాత్ర మరవలేనిదని, ఆయన నిష్కళంక దేశభక్తి నేటి తరాలకు స్ఫూర్తి కాస్తుందని పేర్కొన్నారు. ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడైన నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలను కొనసాగించడం ప్రతి పౌరుడి బాధ్యతగా పేర్కొన్నారు. సుభాష్ చంద్రబోస్ చరిత్రను పాఠ్యపుస్తకాల్లో విస్తృతంగా చేర్చాలని, ఆయన జయంతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.వేడుకల అనంతరం సాయి కృష్ణ హాస్పిటల్‌లో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గవ్వ వంశీధర్ రెడ్డి, కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ నాయకులు మంద ధర్మయ్య, పెరుగు నరేందర్ రెడ్డి, వలస సుభాష్ చంద్రబోస్, మంద మల్లేశం, గుగ్గిళ్ళ శ్రీనివాస్, గోవింద్ సురేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే యువసేన, %చీూఖ×% ప్రతినిధులు, ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా హాజరయ్యారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో

# ఎల్లవేళలా పోలీసుల కృషి

**పోలీస్ సేవలు ప్రజలు వినియోగించుకోవాలి**

**పోలీసుల సేవలే ప్రథమ కర్తవ్యం**

**రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ వెల్లడి**



# తల్లి ప్రోత్సహం ఢిల్లీ దాక నడిపించింది

-మొదటిపేజీ తరువాయి

ప్రయాణం చేసాడు. తెలంగాణ రాష్టానికి ప్రాతినిధ్యం వహించి దేశ ప్రధాని, కేంద్ర మంత్రులతో సమావేశం అయ్యో అవకాశం పొందాడు. అంతటి ఘనత సాధించిన దౌల్తాబాద్ మండలం గాజులపల్లి గ్రామానికి చెందిన యువకుడు షాదుల్ గురించి ప్రత్యేక కథనం.

షాదుల్ విద్యాభ్యాసం ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు గ్రామం గాజులపల్లి ప్రాధమిక పాఠశాలలో పూర్తిచేసాడు.. అనంతరం ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రాధమిక ఉన్నత పాఠశాల, దొమ్మటలో పూర్తి చేసాడు.. అనంతరం యస్ ఆర్ ఆర్ జూనియర్ కళాశాల సిద్దిపేట లో ఇంటర్ పూర్తి చేసాడు.. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సిద్దిపేటలో బియస్సి పూర్తి చేసాడు.. తరువాత సర్దార్ పటేల్ కళాశాల సికింద్రాబాద్ లో ఎంయస్సి ఆర్గానిక్ కెమిస్ట్రీ పూర్తి చేసాడు

గాజులపల్లి గ్రామానికి చెందిన పోతుగంటి చంద్రశేఖర్ రెడ్డి షాదుల్ విద్యకు, తన హాస్టల్ , తన కోచింగ్ మరియు తన ఉన్నత చదువులకు మరియు చిన్నటి నుండి ఆర్థిక సాయం అందించారు. జాతీయ స్థాయి దాక వెళ్ళడానికి ఆర్థిక సహకారం అందించాడు.

షాదుల్ ప్రస్థానం

2014 లో నేషనల్ యూత్ డే స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మిరుదొడ్డి మండలంలో నిర్వహించిన ఉపన్యాసా పోటీలో మొదటి బహుమతి పొందాడు 2015 లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి యువతరంగం లో రాష్టస్థాయికి ఎంపికయ్యడు2016 లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లహరి మ్యాగ్జిన్ లో "యువత మేలుకో" అనే ఆర్టికల్ రాసి, యువకులకు ఆదర్శనంగా నిలిచాడు

2017 లో నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపికై.. అప్పటి గవర్నర్ నర్సింహన్ ముందు ఉపన్యాసం ఇచ్చాడు2018 లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల తరుపున యువతరంగం కార్యక్రమానికి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యడు

2018 లో రామకృష్ణ మఠం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఉపన్యాస పోటీలో గెలుపొంది.. నగదు పురస్కారం అందుకున్నాడు

లి 2019 లో అజిమ్ ప్రేమ్ జి యూనివర్సిటీలో ఎంఏ డెవలప్మెంట్ లో సీటు సంపాదించించాడు.. కాని తన కుటుంబ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో తిరిగి ఇంటికి వచ్చాడు.

చిన్ననాటి నుండి మంచి వాక్చాతుర్యంతో పలు సభలలోఏ వక్తగా పేరు తెచ్చుకున్నాడు

ఇప్పుడు తనకు తెలుగు భాష పట్ల ఉన్న ప్రేమతో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ఎంఏ తెలుగు చేస్తున్నాడు

షాదుల్ పదవ తరగతిలో తన గురువు, కవి నార్లపురం రాములు నుండి "మొలదారం లేని మొగోడు" అనే బిరుదు పొందాడుఆ బిరుదే ఈ రోజు తనకు తెలుగు భాషపై మక్కువ పెంచిందని చెబుతాడు షాదుల్

భూ మండలాన్ని బుగులు పెట్టించిన కరోనా మహమ్మారి పై వ్యాసాలు, కవితలు రాసి ప్రజలను ధైర్యపరిచాడు..

2024 నవంబర్ నెలలో గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ - 2025 కార్యక్రమం ప్రవేశపెట్టారు.

ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అభివృద్ధి చెందుతున్నా భారతదేశంలో యువత నైపుణ్యతాను వెలికి తీయడం.

స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని మన భారతదేశంలో వికసిత్ భారత్ కార్యక్రమం మొదటి స్థాయి క్విజ్ పోటీలో 30 లక్షల మంది పాల్గొనగా, అందులో నుండి రెండవ స్టేజి వ్యాసరచనకకు 2లక్షల మంది ఎంపికయ్యారు .. అనంతరం మూడవ స్టేజి పిపిటీ ప్రెసెంటేషన్ లో 9వేల మంది ఎంపికయ్యారు.. అనంతరం నాలుగోవ స్టేజి సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ లో సెంట్రల్ మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ నిర్వహించి భారతదేశం మొత్తంలో పది అంశలపై 500 మందిని ఎంపిక చేశారు. "యువత సాధికారత" అనే అంశంలో తెలంగాణ రాష్టం తరుపున మహమ్మద్ షాదుల్ ఎంపికై తెలంగాణ రాష్టానికి ప్రాతినిధ్యం వహించాడు.

జాతీయ స్థాయి యంగ్ లీడర్స్ డైలాగ్స్ కు ఎంపికైన సందర్బంగా మహమ్మద్ షాదుల్ ని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ రాజ్ భవన్ కు పిలిసి అభినందించారు.

నేషనల్ యూత్ ఫెస్టివల్ 2025 న్యూ ఢిల్లీలో జనవరి 10 నుండి 12 వరకు భారత్ మండపం వేదిక జరిగింది.. ఈ విక్సిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ లో షాదుల్ తన ఆలోచన నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీలకు సంబందంగా విద్యాపథకాలు ప్రవేశపెట్టాలి హమ్ పడే దేశ్ బడే అనే మాదిరిగా పథకాలు ఏర్పాటు చేస్తే.. గ్రామీణ పేద, మధ్యతరగతి బడి బయట ఉన్న పిల్లలకి బడిలో భావితరాల భవిష్యత్తు ఉందానే మార్గం తెలుస్తుందని తన అన్వేషణ మార్గాన్ని ఢిల్లీలో ప్రధాని మోడీ, కేంద్ర యువజన సర్వీసులు %�d%స్పోర్ట్స్ మంత్రి శ్రీ మనసుఖ్ మండవీయా ముందు తన అన్వేషణ మార్గాన్ని తెలిపాడు.

మారుమూల గ్రామం గాజులపల్లి నుండి ఢిల్లీ వరకు వెళ్ళి ఆధునిక భారతదేశ అభివృద్ధిలో తన ఆలోచన వ్యక్తపరిచినందుకు వారి గ్రామ ప్రజలు మహమ్మద్ షాదుల్ కు సన్మానం చేసి హర్షం వ్యక్తం చేశారు

చాల సంతోషంగా ఉంది: షాదుల్

నేషనల్ యూత్ ఫెస్టివల్ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోడీ , ఇస్రో చైర్మన్ డా.వి. నారాయానాన్, మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రా, కేంద్ర మంత్రివర్యులు మనసుఖ్ మండవ్య, కిషన్ రెడ్డి లతో సమావేశాల్లో పాల్గొనడం మరువలేని అనుభూతి నింపింది. వారి సందేశాలు నన్ను చాలా ఉత్తేజపరిచాయి. భవిష్యత్తులో మంచి స్థాయి లో స్థిరపడి మా అమ్మ మామ కష్టానికి ప్రతిఫలం అందిస్తాను.

# శాంతి భద్రతల పరిరక్షణలో ఎల్లవేళలా పోలీసుల కృషి

**మెదక్ (ప్రజాజ్యోతి ), 23 , జనవరి-2025**

తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ పోలీస్ పనిచేస్తుందని ..రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ తెలిపారు.గురువారం డిస్ట్రిక్ట్ పోలీస్ ఆఫీస్ లో కవాతు ప్రాంగణం, సెల్యూట్ బేస్ ను ఆవిష్కరించడానికి మెదక్ జిల్లాకు విచ్చేసిన డిజిపి డాక్టర్ జితేందర్ ను పుష్పగుచ్చంతో స్వాగతం పలికిన మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , ఎస్పీ ఉదయ్ కుమార్, అనంతరం పండితులు వేదమంత్రాలతో డీజీపీకు స్వాగతం పలికారు.సెల్యూట్ బేస్ ప్రాంగణాన్ని శిలాఫలకంతో ప్రారంభించారు. తదుపరి పోలీస్ కవాతులో పాల్గొన్న డిజిపి డాక్టర్ జితేందర్ గౌరవ వందన స్వీకరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాకు మంచి పరే గ్రౌండ్ రావడం శుభ సూచికం అన్నారు పోలీస్ సంక్షేమమే ప్రథమ కర్తవ్యంగా మీకోసం నేనున్నానని అన్నారు.పోలీసులు క్రమశిక్షణ తో పాటు శారీరక దృఢత్వం అలవాటు పడుతుంది చెప్పారు. పోలీసులకు సంబంధించిన ప్రతి విషయన్ని ప్రభుత్వం దగ్గర తీసుకువెళ్తానన్నారు సరెండర్ లివులు బిల్లుల కోసం 200 కోట్ల రూపాయలు ప్రభుత్వం రిలీజ్. చేయడం జరిగిందని చెప్పారు.ఆరోగ్య భద్రతకోసం కూడా 75 కోట్లు విడుదలైనట్లు డిజిపి తెలిపారు.మీకోసం నేనున్నాను అంటూ డీజిపి.. మెదక్ పోలీస్ శాఖకు భరోసా కల్పించారు.అమీన్పూర్, రాయపోల్, చేగుంట, నార్సింగి,మండల కేంద్రాలలో కొత్త బిల్డింగుల మంజూరుకు. ఇతర కొత్త మండల కేంద్రాలలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చర్యలు తీసుకుంటాం. అన్నారు. మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి నిబద్ధత క్రమశిక్షణ గల అధికారిగా ప్రథమ స్థానంలో నిలుస్తారన్నారు.నేను నిర్మల్ ఏసీపీగా ఉన్నప్పుడు ఆయన కడెం ఎస్సైగా పనిచేశారని చెప్పారు.అప్పటినుండి మెదక్ ఎస్పీ ఉదయ కుమార్ రెడ్డి పనితీరు తెలుసన్నారు. ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే తెలంగాణ పోలీసులు క్రమశిక్షణ గల పోలీసులుగా పేరు సంపాదించుకున్నారు. అని అన్నారు ప్రజల శాంతిభద్రత పరిరక్షణ విషయంలో పోలీసులు ఎల్లవేళలా కృషి చేస్తున్నారు అని వివరించారు.నక్సల్స్ సమస్యల మీద నార్కోటిక్ డ్రగ్స్ మీద ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం అని పేర్కొన్నారు.తెలంగాణ పోలీసు పటిష్టంగా ఉంది





టెక్నాలజీని సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని కేసును త్వరితన ఛేదించేందుకు కృషి చేస్తున్నాం. అన్నారు. పోలీస్ శాఖ ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తుంది అని చెప్పారు.ఎక్కడ ఎలాంటి అవాంఛనీ సంఘటనలు జరిగిన వందకు డయల్ చేయాలి అన్నారు.

అర్బన్ ఏరియాలో అయితే పోలీసులు పది నిమిషాలు సంఘటన స్థలానికి చేరుకుంటారు గ్రామీణ ప్రాంతాల్లో అయితే 15 నిమిషాలు సంఘటనకు చేరుకుంటారు. అన్నారు. పోలీస్ సేవలు ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించు కోవాలన్నారు రాష్ట్రంలో వందకు డయల్ సేవలందించేందుకు 2000 వాహనాలు అందుబాటులో ఉన్నాయి. అని వివరించారు. ఏ సమస్య ఉన్న వందకు డయల్ చేయాలి...సైబర్ క్రైమ్ డిజిటల్ క్రైమ్ 1930 సంప్రదించాలన్నారు. ఈ నెంబర్ను ప్రజలందరూ తక్షణమే రిజిస్ట్ చేసుకోవాలి అని తెలిపారు.సైబర్ క్రైమ్ తో 180 కోట్ల రూపాయలు రికవరీ చేశాం అని చెప్పారు. 300.కోట్లను వేరే అకౌంట్ లోకి వెళ్లకుండా అడ్డుకున్నము అని తెలిపారు.ఖాళీగా ఉన్న వాటిని భర్తీ చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఉందని తెలిపారు.ప్రపంచ స్థాయిలో కమాండ్ కంట్రోల్ సెంటర్ 24 వంటలు సేవలందిస్తుంది అని అన్నారు మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ పోలీసులంటే 24 గంటలు డ్యూటీలు ఉండే వ్యక్తులు.ప్రతిపక్ష నాయకులకు పోలీసులకు బందోబస్తు కల్పించే రక్షకులు. 24 గంటలు పని చేస్తారు. అన్నారు.కష్టపడి పని చేసే పోలీసులకు పోలీస్ కానిస్టేబుల్ కొన్ని సమస్యలు ఉన్నాయన్నారు.పోలీస్ మిత్రులకు మెడికల్ బిల్లులు పెండింగ్లో ఉన్నాయి. 13 నెలలు కొత్త బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి..యూనిఫామ్ సర్వీస్ లో ఉండి వారికి వారి సమస్యలు చెప్పుకోలేక భయపడుతున్నారు. టిఏ, డిఎల్ కూడా రావడం లేదు అన్నారు.దీన్ని మొదటి ప్రాధాన్యతగా చూడాలి. అని చెప్పారు.ఉమ్మడి మెదక్ జిల్లాకు సంబంధించి కొన్ని పోలీస్ స్టేషన్ భవనాలు చాలా పెండింగ్లు ఉన్నాయి. కొత్త పోలీస్ స్టేషన్ లు కూడా కావాలన్నారు. మాసాయిపేట, నార్సింగి, హవేలీ ఘన్ పూర్, మండలాలకు కొత్త పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలి. అని చెప్పారు.మెదక్ పట్టణానికి ఒకే పోలీస్ స్టేషన్ ఉంది.అమీన్ పూర్ కు ఒక ఎకరం స్థలం కూడా కేటాయించడం జరిగింది ఒక పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలన్నారు.రాయపోల్ పోలీస్ స్టేషన్ అద్దేభవన్లో నడుస్తుంది అక్కడ కూడా నూతన పోలీస్ స్టేషన్ నూతన భవనం నిర్మాణం. అవసరం ఉంటుందన్నారు.కొన్ని ప్రాంతాల్లో సీసీటీవీలు పని చేయడం లేదని మండల కేంద్రంలో సిసిటీవీ నిర్వాహనకు సహకరించాలని డిజిపి ని ఎంపీ కోరారు.పోలీసులకు డ్యూటీ తో పాటు శారీరక శ్రమ అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి, మల్టీ జోన్ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, డీఎస్పీ ప్రసన్నకుమార్, పోలీస్ శాఖ ఉన్నతాధికారులు జిల్లాలో అన్ని మండలాల ఎస్సైలు , కానిస్టేబుల్స్ సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరవీరుల్లో అగ్రగణ్యుడు నేతాజీ చంద్రబోస్: కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ జనవరి 23(ప్రజా జ్యోతి )**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సుభాష్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... భారత స్వాతంత్ర్య సమర వీరుల్లో నేతాజీ చంద్రబోస్ అగ్రగణ్యుడని కొనియాడారు. జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులుగా మరియు భారతదేశ సైన్యాధిపతి వారి సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో కొనేటి నర్సింహా రావు, తులసి, నాగిరెడ్డి, వీరేశం, గుబ్బల రమణ, రంగనాథ్, కుమ్మరి శంకర్, మల్లేష్ గౌడ్, శైలజ, పాటిల్, మురళి, సంతోష్, త్రిమూర్తులు, నాగార్జున, జగదీష్ చక్రి, పరుశురాం, డి రవి, సలోమి పాటు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు వేగ నియంత్రణను పాటించాలి

**– ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ బోలార్డ్స్ ఏర్పాటు**

**– చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం**




**చేవెళ్ల జనవరి 23(ప్రజా జ్యోతి):**

వాహనదారులు వేగ నియంత్రణను పాటించాలని చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం అన్నారు. గురువారం వాహన ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ బోలార్డ్స్ ఏర్పాటు చేశామని చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం అన్నారు. ట్రాఫిక్ పోలీసులతో కలిసి సిఐ వెంకటేశం నేషనల్ హైవే రోడ్డు ముడిమ్యాల గేటు నుంచి చిట్టెంపల్లి గేటు వరకు, శంకర్పల్లి నుంచి చేవెళ్ల వెళ్లే రోడ్డు, శంకర్పల్లి హైదరాబాద్ వెళ్లే రోడ్డుపై చేవెళ్ల నుంచి షాబాద్ వెళ్లే రోడ్డుపైన రోడ్డు ప్రమాదాలు జరగకుండా అన్ని యూటర్న్ వద్ద రోడ్డు మలుపుల వద్ద విలేజ్ గేట్ల వద్ద ట్రాఫిక్ బొలార్డ్స్ ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశం మాట్లాడుతూ... వాహనదారులు మూలమలుపుల వద్ద గ్రామాల స్టేజిల వద్ద వేగ నియంత్రణ పాటించాలని సూచించారు. వాహనదారులు తప్పకుండా హెల్మెట్లు ధరించాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి వాహనాలు నడిపితే చట్టరీ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడపరాదన్నారు. వాహనదారులు తమ వాహనాలకు తప్పకుండా ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో అందరూ సమానమే వి.జగదీశ్వర్ గౌడ్

**-అర్హత ఉన్న ప్రతిఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు**



**శేరిలింగంపల్లి,జనవరి 23 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధి లోని మాదాపూర్ వార్డ్ కార్యాలయంలో అధికారుల అధ్యక్షతన మన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నెల 26న ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న అభివృద్ధి పథకాలు – ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు అమలు, లబ్ధిదారుల ఎంపిక కొరకు 21.01.2025 నుంచి 24.01.2025 వరకు ఏర్పాటు చేయనున్న ఇందిరమ్మ సభను పరిశీలించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్.ఈ సందర్భంగా ఆయన ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలు, అధికారులు చూపిస్తున్న చొరవను అడిగి తెలుసుకున్నారు.అధికారులు ప్రజలకు అర్థం అయ్యేలా తగు చర్యలు తీసుకుంటూ వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా దరఖాస్తుల స్వీకరణ చేయాలసిందిగా సూచించారు.. ప్రజలు ఎలాంటి అధైర్యం లేకుండా వారికి ఉన్న సందేహాలను అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాల్సిందిగా కోరారు.. ఈ కార్యక్రమం గురించి అవగాహన లేని స్థానికులకు, తెలిసినవారు వెళ్లి వారికి తెలియజేసి, అర్హులైన లబ్ధిదారులను ఎంచుకునే క్రమంలో ప్రజలు కూడా తమ వంతు సాయం చేయాల్సిందుగా ఆయన కోరారు. మన వార్డ్ వద్దనే ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో పాల్గొని, దరఖాస్తులు ఇచ్చి లబ్ధిదారులందరు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

# హైడ్రా కమిషనర్ తో చర్చలు ఫలవంతంగా జరిగాయి

**- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్.**

**కుత్బుల్లాపూర్ జనవరి 23(ప్రజా జ్యోతి )**

నియోజకవర్గంలోని జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూములు పరికిచెరువు అంశం పైన 10 గంటల వరకు స్థానిక నాయకులు మరియు ప్రభుత్వ అధికారులతోటి హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమస్యల పైన చర్చించడం జరిగింది. రంగనాథ్ మాట్లాడుతూ దేవాలయ భూములు దేవాలయ భూములు ప్రభుత్వానికి సంబంధించినవి కానీ ఏ వ్యక్తికో ఏ సంఘానికి చెందినవని కావున ఏర్పాటు చేసినటువంటి దేవాలయాలు కట్టుకున్న గోడల వల్ల కొంతమంది ఆ భూములు తమకి చెందిన వాని భావించి కమర్షియల్ గా ఉపయోగించుకుంటూ లబ్ధి పొందుతున్నారని అలా లబ్ధి పొందడం అనేది చట్టరీత్యా వెంటనే అక్కడ ఏర్పాటు చేసుకున్నటువంటి హద్దులు గోడలను తీసివేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగింది. అదేవిధంగా పరికిచెరువు సంబంధించి అక్కడ కబ్జాదారులు పూచినటువంటి ఫోటోలను వీడియోలను చూసి అసలు ఆ స్థలము ప్రభుత్వాన్నిగా ప్రైవేటుదా అని రెవెన్యూ అధికారులను ప్రశ్నించగా ఆ భూములు ప్రభుత్వానివే అని గతంలో కూడా అక్కడ కూల్చిన మని చెప్పడం, ఆ భూములు మాకు సంబంధించిన యని కాగితాలను కాగితాలను తీసుకొని పరిశీలించాలని ఆదేశించడం జరిగింది. చెరువును ఎట్టి పరిస్థితుల్లో పరిరక్షించు కోవాలని అక్కడ కొత్తగా ఎటువంటి నిర్మాణాలను చేపట్ట కూడదని చేపట్టితో వెంటనే కూల్చివేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. హైడ్రా ఆదేశాల ప్రకారం జూన్ 2024 తర్వాత నిర్మించి నిర్మాణాలను మాత్రమే కూల్చివేస్తారని అంతకుముందు నిర్మాణాలను కాబట్టి ఎవరైనా ప్రజలు డైరెక్ట్ గా రంగనాథ్ కంప్లైంట్ చేయాలని కోరడం జరిగింది.



## కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసిన ట్రస్మా రాష్ట్ర నూతన అధ్యక్షులు శివరాత్రి యాదగిరి

**కుత్బుల్లాపూర్ జనవరి 23(ప్రజా జ్యోతి )**



ఇటీవల ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన జగద్గిరిగుట్ట చైతన్య విద్యానికేతన్ కరస్పాండెంట్ శివరాత్రి యాదగిరి పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడంతో పాటు ఫిబ్రవరి 4వ తేదీ నుంచి నిర్వహించనున్న మండల స్థాయి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన శివరాత్రి యాదగిరి ముందుగా శుభాకాంక్షలు. రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన పాఠశాలల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన శివరాత్రి యాదగిరి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. అనంతరం తెరాస్మా నూతన అధ్యక్షులుగా నియమితులైన శివరాత్రి యాదగిరి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా కోశాధికారి పరశురాం గౌడ్, కుత్బుల్లాపూర్ ట్రస్మా అధ్యక్షులు శ్రీనివాస్, సెక్రటరీ తిరుపతిరెడ్డి, అసోసియేషన్ సభ్యులు నర్సిరెడ్డి, వనజ, అశోక్, ఛాయా, ప్రవీణ్, కుమార్, బలవంత్, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ వేడుకలు

శేరిలింగంపల్లి,జనవరి 23 (ప్రజాజ్యోతి):

కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో హెరిటేజ్ ఫౌండేషన్ ప్రాంతీయ వనరుల శిక్షణ కేంద్రం (హైదరాబాద్)తో కలిసి అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం వేడుకలను సికింద్రాబాద్‌లోని ప్రసిద్ధ హరి హర కళా భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హెరిటేజ్ గ్రూప్ ఆఫ్ కంపెనీల వ్యవస్థాపకుడు కేఆర్ గంగాధరన్ హాజరయ్యారు. గౌరవ అతిథులుగా సిరిసిల్ల మాజీ ఎమ్మెల్యే వీ మోహన్ రెడ్డి,జీహెచ్ఎంసీ ఆసరా సెంట్రల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జీ నాగేశ్వరరావు, హెరిటేజ్ ఫౌండేషన్ ఆర్ఆర్‌టీసీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రభాకర రెడ్డి పాల్గొన్నారు. ఈ ఈవెంట్ ఈ సంవత్సరం థీమ్ 'ఏజింగ్ విత్ డిగ్నిటీ: ది ఇంపార్టెన్స్ ఆఫ్ స్ట్రెంత్నింగ్ కేర్ అండ్ సపోర్ట్ సిస్టమ్స్ ఫర్ ఓల్డర్ పర్సన్స్ వృద్ధుల పట్ల గౌరవం, సంరక్షణ, దృఢమైన మద్దతును పెంపొందించడం ప్రాముఖ్యతను ఈ వేడుక నొక్కి చెబుతుంది. దయా భావం, సమగ్రతతో కూడిన భవిష్యత్తును ప్రోత్సహించే లక్ష్యంతో ఈ వేడుక నిర్వహించారు. ఈ వేడుకలో మహబూబ్ కళాశాల,ఆర్పీ రోడ్ నుంచి హరి హర కళాభవన్, ఎస్డీ రోడ్ వరకు వాకథాన్ నిర్వహించారు. ఈ వాకథాన్‌లో 70 ఏళ్ల పైబడిన 120 మంది సీనియర్ సిటిజన్స్ సహా నాలుగు వందల మంది హాజరయ్యారు.ఈ జనాభా మార్పు, చెల్లింపు చేయబడిన, చేయబడని సంరక్షణను అధికారిక, అనధికారిక స్థాయిల్లో విస్తృత మద్దతు వ్యవస్థల అవసరాన్ని తెలియజేస్తుంది. ప్రజలు వృద్ధాప్యానికి చేరుకుంటున్న కొద్దీ, సమగ్ర ఆరోగ్య సంరక్షణ, ప్రత్యేక సేవలు, బలమైన సామాజిక మద్దతు పట్ల డిమాండ్ పెరిగింది. ముఖ్యంగా మతి మరుపు వంటి సంక్లిష్ట పరిస్థితులతో బాధపడే వృద్ధులకు అవసరాలను తీర్చేందుకు కరుణతో కూడిన, సహజీవనానికి అనుకూలమైన, సన్నద్ధమైన వ్యవస్థను సృష్టించాల్సిన తక్షణ అవసరాన్ని



నొక్కి చెబుతుంది. హెరిటేజ్ ఫౌండేషన్ అనేది భారత ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, అండమాన్ నికోబార్ దీవులను కవర్ చేసే వృద్ధాప్యంపై నియమించబడిన ప్రాంతీయ వనరులు, శిక్షణా కేంద్రం. ఈ ఫౌండేషన్ 1994లో ప్రారంభమైంది. ఫౌండేషన్ 1997 నుంచి వృద్ధాప్యంపై భారతీయ విధాన రూపకల్పనలో కూడా పాలుపంచుకుంది. అనేక మందికి సేవలు అందించింది. భారత ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు వృద్ధులపై జాతీయ విధానం 1999, తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమ చట్టం, 2007, వృద్ధుల కోసం సహాయక పరికరాలను రూపొందించడం, కన్సల్టెంట్ వంటి వాటిని సమీక్షించడానికి ఒక కమిటీతో సహా సీనియర్ సిటిజన్‌లకు సంబంధించిన అనేక విధాన కార్యక్రమాలతో ఫౌండేషన్ కూడా పాలుపంచుకుంది. యూఎన్ఎఫ్పీఏ భారతదేశం, డబ్ల్యుహెచ్ఓ ఎస్ఈఏఆర్ తాత్కాలిక సలహాదారు, యునైటెడ్ నేషన్స్, వైట్ ఇతరులలో వృద్ధాప్యంపై హౌస్ కాన్ఫరెన్స్ లో పాల్గొంది.

# అభివృద్ధి ఫలాలు అందరికీ అందుతాయి గడీల పాలన కాదు ప్రజా పాలన

## - గ్రామసభలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కేశంపేట జనవరి 23 ( ప్రజా జ్యోతి )

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ అభివృద్ధి ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పోమాల్ పల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో విఫలమైనదని ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం గడీల ప్రభుత్వం కాదని ప్రజా ప్రభుత్వం అన్నారు.రాజకీయాలు పక్కన పెట్టి గ్రామాల అభివృద్ధికి వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాటుపడాలని సూచించారు. గ్రామసభలలో ప్రతిపక్షాలు గ్రామాల అభివృద్ధిపై పలు సూచనలు చేయడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే కితాబించారు. ప్రతిపక్షాలు ప్రజా అవసరాల నిమిత్తం చేస్తున్న సూచనలను తూచ తప్పకుండా కృషి చేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఎవరు ఆందోళన చందవద్దని సంక్షేమ పథకాలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసమే గతంలో పని చేసిందని ఇప్పుడు కూడా అదే విధంగా పనిచేస్తుందన్నారు. గత పాలకులు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలమయ్యారని, పది సంవత్సరాల పాలనలో ఏ ఒక్కరికి పక్క ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే ప్రతిపక్షాలను కలుపుకొని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పడంతో ఇతర పార్టీ నేతలు శభాష్




శంకరన్న అని మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రాజారత్నం ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి, ఎంపీ ఓ కిష్టయ్య, వ్యవసాయ అధికారిని శిరీష మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడ వీరేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, కరుణాకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్, కరుణాకర్ రెడ్డి, రావుల పెంటయ్య, గిరి యాదవ్, పల్లె ఆనంద్, శ్రీధర్ రెడ్డి, శ్రవణ్ రెడ్డి,సురేష్ రెడ్డి, తైదా పర్వతాలు, కోడూరు రాములు, గ్యార సురేష్, సుందరయ్య, నరసింహులు, కిషన్ నాయక్, శ్రీనాథ్ వెంకటే, వెంకటేష్, దర్శన్, మల్లేష్ యాదవ్, భీమయ్య, నాగేశ్వర్, కృష్ణ యాదవ్, పవన్ కుమార్ రెడ్డి, రాజు, శ్రీనివాసులు వివిధ గ్రామాల చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# రానున్న స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

కూకట్ పల్లి, జనవరి 23 (ప్రజా జ్యోతి) :

బీసీ ఆజాద్ సైకిల్ యాత్ర ఐదవ రోజు హుజరాబాద్ నుండి కమలాపూర్ వరకు చేరుకుందని బీసీ ఆజాద్ కన్వీనర్ సిద్దేశ్వర్ పటేల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వత సతీష్ కుమార్ పటేల్ అధ్యక్షతన యాత్ర సుమారు 143 కిలోమీటర్ల వరకు సాగుతుందని అన్నారు. ఫిబ్రవరి 2న జరిగే బీసీ భారీ బహిరంగ సభకు బీసీలను చైతన్యవంతులు చేయడం కోసం ఈ సైకిల్ యాత్ర చేస్తున్నట్లుగా పర్వత సతీష్ కుమార్ పటేల్ తెలిపారు. రానున్న స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించకపోతే 42 మందితో ఆమరణ నిరాహార దీక్ష చేయడానికి సిద్ధం అని సిద్దేశ్వర్ పటేల్ అన్నారు.ఈ కార్యక్రమంలో బిసి నాయకులు అంబేద్కర్ ఆజాద్ సంఘం అధ్యక్షుడు కొంగర నరహరి, మాదిగ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి కుంటి విజయకుమార్,రజక సంఘం నాయకులు చామర్తి కుమార్, కమలాపూర్ తీన్మార్ టీం సాగర్ ప్రవీణ్ కమలాపూర్ కి ఘన స్వాగతం గా పలికి పుష్పగుచ్ఛాలి ఇచ్చి విశ్రాంతిని ఏర్పాటు చేశారు. బీసీ నాయకులు మార్కెట్ యార్డు వద్ద ప్రసంగాలతో బీసీ లను చైతన్య పరిచారు.

# ఉజ్వల భవిష్యత్తుపై చదువుతూ క్రీడల్లో రాణించాలి

## - శ్రీ చైతన్య కళాశాల ప్రిన్సిపల్ శేఖర్ డైరెక్టర్ శ్రీకాంత్



చేవెళ్ల జనవరి 23(ప్రజా జ్యోతి):

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ క్రీడలలో రాణించినప్పుడే ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని శ్రీ చైతన్య డిగ్రీ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శేఖర్ డైరెక్టర్ శ్రీకాంత్ అన్నారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో శ్రీ చైతన్య డిగ్రీ జూనియర్ కళాశాలలో వాలీబాల్ కోకో కబడ్డీ క్రీడా పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. శారీరక దృఢత్వం పెరుగుతు oదన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలలో రాణించాలన్నారు. క్రీడ పోటీల్లో ఓడిపోయిన వారు కృంగిపోకుండా విజయం సాధించే వరకు కృషి చేయాలన్నారు.క్రమశిక్షణతో చదువు కుంటే విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యాలను సులువుగా ఛేదించ వచ్చున్నారు. క్రీడ పోటీలు నాలుగు రోజులపాటు నిర్వహిస్తున్నామని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు మనోహర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# భారతదేశ శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత నేతాజీదే....మాధవరం కాంతారావు

కూకట్ పల్లి, జనవరి 23 (ప్రజా జ్యోతి) :



స్వాతంత్ర పోరాటం అహింసా మార్గంలోనే కాదు వీర మార్గంలోనూ తెల్లవారి పై పోరాడుదామని పిలుపిచ్చిన మహా వీరుడని కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జి మాధవరం కాంతా రావు అన్నారు. గురువారం అసెంబ్లీ పరిధిలోని జనతా నగర్ లో బిజెపి సీనియర్ నాయకులు యాదగిరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంతారావు హాజరై నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటం అహింసా మార్గంలోనే కాదు వీర మార్గంలోనూ బ్రిటర్లపై పోరాడుదామని ఆజాద్ హిందూ ఫౌజ్‌ను స్థాపించి దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో కీలకపాత్ర వహించారు. భారత ప్రభుత్వం బోస్ జయంతిని 'పరాక్రమ్ దివస్'గా' నిర్వహిస్తుంది. ఆయన శక్తివంత మైన నినాదం "నాకు రక్తం ఇవ్వండి, నేను మీకు స్వేచ్ఛ ఇస్తాను" భారతీయులలో దేశభక్తిని ప్రేరేపిస్తుంది. రవీంద్రనాథ్ ఠాగూర్ నేతాజీ"ని "దేశ్ నాయక్" అనే బిరుదును అందించారు. క్రమశిక్షణ, దేశభక్తి, దైవభక్తి ఉన్న సేవాతత్పరుడైన సుభాష్ చంద్రబోస్ జీవితం ఆయన పోరాట స్ఫూర్తి మనకు ఆదర్శమని కాంతారావు కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మూసాపేట్ డివిజన్ మాజీ అధ్యక్షులు, జిల్లా కన్వీనర్ ఈగల సాయి, బిజెపి నాయకులు కిరణ్, కిషోర్, నేతాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కురుమ సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించిన సంఘం. రాష్ట్ర అధ్యక్షులు ఎగ్గే మల్లేశం



కల్హే ర్.23. జనవరి ప్రజా జ్యోతి

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గ కురుమ సంఘం ఆంగ్ల నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను నియోజకవర్గం కురుమ సంఘం అధ్యక్షులు జివిన్ ప్రభాకర్ కురుమ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఓల్డ్ ఎమ్మెల్యే క్వాటర్స్ లో కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం,జిల్లా అధ్యక్షులు బూరుగడ్డ పుష్ప నగేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం మాట్లాడుతూ..రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ మున్సిపల్ ఎన్నికల్లో కురుమ కులస్తులు భారీ సంఖ్యలో పోటీకి సిద్ధంగా ఉండాలన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో కురుమ సంఘం అభ్యున్నతికి నిరంతరం పాటుపడుతున్న జివిన్ ప్రభాకర్ కురుమ పనితీరును అభినందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు అంజన్న,నాగల్గిద్దా తాజామాజీ వైస్ ఎంపీపీ పండరి, కురుమ సంఘం మండల అధ్యక్షులు గోపాల్ వల్లూరు మాజీ సర్పంచ్ పండరి,నావనాథ్,యువత నియోజకవర్గం ఉపాధ్యక్షులు దశరథ్ కురుమ, సిర్గాపూర్ మండల అధ్యక్షులు సంతోష్, నగేష్,శ్రీకాంత్ జ్ఞానేశ్వర్,జగన్,బీరప్ప, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంకిరెడ్డి పల్లిలో నేతాజీ జయంతి వేడుకలు

ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :



స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొని అమరులైన మహనీయుల ఆశయాలను కాపాడాల్సిన బాధ్యత మన అందరి పై ఉందని అంకిరెడ్డి పల్లి గ్రామ నవ యువజన సంఘం అధ్యక్షులు బద్రి నాగేందర్ అన్నారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండలం అంకి రెడ్డి పల్లి గ్రామంలో నవయు వజన సంఘం అధ్యక్షులు బద్రి నాగేందర్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుక లు గురువారం ఘనం గా నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలు సిపియం పార్టీ మండల నాయకులు తాటోజీ రవీంద్ర చారి తో కలిసి జాతీయ జెండాను ఎగర వేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..1991 నుండి నవయువజన సంఘం ఆధ్వర్యంలో నేతాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి జయంతి వేడుకలు నిర్వహిస్తున్నామని బద్రి నాగేందర్ తెలిపారు. సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుండి తరిమి కొట్టవచ్చని నమ్మి ఆచరణలో పెట్టిన మొదటివాడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. 1939 లో రెండో ప్రపంచ యుద్ధం మొదలవ గానే ఆంగ్లేయులను దెబ్బతీయటానికి జపాన్ అందించిన సైనిక ఆర్థిక దౌత్య సహకారాలతో ఆజాద్ హింద్ సంస్థను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. మనమంతా స్వేచ్చవాయువులు పీలుస్తున్నా మంటే అది మాహానీయుల త్యాగఫలమని కొనియాడారు. జననం తప్ప మరణం లేని మహానాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ప్రతి సంవత్సరం అంకిరెడ్డి పల్లి గ్రామంలో జరుపుకోవడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు పలువురు పాల్గొన్నారు.

# వేలం పేరుతో ప్రజలను మోసం చేస్తున్న హౌసింగ్ బోర్డు

- రోడ్ల విస్తరణలో ప్లాట్లు పోయే ప్రమాదం ఉంది...కొనుగోలుదారులు జాగ్రత్త
- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హెచ్చరిక

కూకట్ పల్లి, జనవరి 23 (ప్రజా జ్యోతి) :



ప్లాట్ల వేలం పేరుతో ప్రజలను మోసం చేయొద్దని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హౌసింగ్ బోర్డు అధికారులకు సూచించారు. హౌసింగ్ బోర్డు అధికారులు ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నారని, మున్సిపల్ చట్టాలను, మాస్టర్ ప్లాన్ లను పరిగణనలోకి తీసుకోకుండా ప్లాట్లను అమ్ముకుని సొమ్ముచేసుకోవడమే ధ్యేయంగా పనిచేయడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రధానంగా హైదరాబాద్ మాస్టర్ ప్లాన్ ప్రకారం కెపిహెచ్బి కాలనీ ఏడవ ఫేస్ నుంచి గోపాల్ నగర్ వైపు 200 ఫీట్లుగా నిర్ణయించిన రోడ్డు కు పక్కన ఉన్న 146 గజాలు, 78 (50) గజాల రెండు ప్లాట్ లకు 80 ఫీట్ల రోడ్డును చూపుతూ అమ్మకానికి పెట్టడం ద్వారా మోసం చేస్తున్నారని విమర్శించారు. అ రెండు ప్లాట్లను కొనుగోలు చేసేవారు రేపటి రోజున రోడ్డు విస్తరణలో ప్లాట్లు కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. అధికారులు మాత్రం రోడ్డులో ప్లాట్లు పోతే జిహెచ్ఎంసి నష్ట పరిహారం కింద టీడీఆర్ ఇస్తారని చెపుతున్నారని అలా చూసినా సరే ప్లాట్ కొన్న ధరకు టీడీఆర్ ధరను పోల్చితే పావు వంతు కూడా రాదని తెలిపారు. ప్రజలను మోసం చేయడమే లక్ష్యంగా హౌసింగ్ బోర్డు భూములను వేలం వేయడం తీవ్ర అభ్యంతరకరమన్నారు. నిజానికి వేలానికి పెట్టిన 24 ప్లాట్లలో ఒకటి రెండు మినహా ఏ ఒక్క ప్లాట్ కూడా వాస్తు ప్రకారం చూసినా, స్థల విస్తీర్ణం ప్రకారం చూసినా, చివరకు ఇళ్ల నిర్మాణం కోసం జిహెచ్ఎంసి అనుమతుల ప్రకారం చూసినా ఏ ఒకటి కూడా ఉపయోగపడదన్నారు. కూకట్ పల్లి ప్రాంతాలలోని ప్రజలు హౌసింగ్ బోర్డు భూములను కొనుగోలు చేసే ముందు అన్ని రకాలుగా పరిశీలించి ముందుకు సాగాలని సూచించారు. ఒక్కసారి కొనుగోలు చేసిన తరువాత హౌసింగ్ బోర్డు కానీ ఏ ఇతర ప్రభుత్వ సంస్థలు కానీ బాధ్యత వహించవని గుర్తించాలని తెలిపారు. నిజంగా నివాసయోగ్యమైన స్థలం ఉంటే కొనుగోలు చేయొచ్చునని అందుకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. శుక్రవారం జరిగే వేలం ప్రక్రియ లో పాల్గొనే ప్రజలు తప్పనిసరిగా ముందస్తుగా అన్ని పరి శీలించుకొని కొనుగోలు చేయాలని తెలిపారు.

## మౌలిక సదుపాయాలు కల్పించడంలో జిహెచ్ఎంసి అధికారులు విఫలం

- గత ప్రభుత్వంలో మంజూరు చేసిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలి
- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి, జనవరి 23 (ప్రజా జ్యోతి) :



ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో జిహెచ్ఎంసి అధికారులు పూర్తిగా విఫలమయ్యారని కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. హైదరాబాద్ మహానగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తిని బీఆర్ఎస్ పార్టీ నగర మాజీ మంత్రులు తలసాని శ్రీనివాసయాదవ్, సబితా ఇంద్రా రెడ్డి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, వివేకానంద, రాజశేఖర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, గోపీనాథ్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, శంభీపూర్ రాజు తదితరులతో పాటు పలువురు కార్పొరేటర్ లు కలిశారు. హైదరాబాద్ మహానగరంలో ప్రజల శానిటేషన్, వీధి దీపాలు, రోడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కూడా జిహెచ్ఎంసి అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై ప్రశ్నించారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన పనులను, కొంతమేర పూర్తి చేసిన పనులను కూడా ఈ ప్రభుత్వ హయాంలో చేపట్టకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులు శంకుస్థాపన కార్యక్రమంలో ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రొటోకాల్ పాటించకపోవడంపై పిర్యాదు చేశారు. ప్రజా సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లిందుకు ఎన్ని సార్లు ఫోన్ చేసినా కమిషనర్ స్పందించలేదని పలువురు మండిపడ్డారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు తదితర సంక్షేమ పథకాల అర్హుల జాబితా తయారీలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. అక్రమాలకు తావులేకుండా జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో క్షేత్ర స్థాయిలో పరిశీలించి నిజమైన అర్హులను గుర్తించి వారికి అందజేయాలని కోరారు. అనంతరం కూకట్ పల్లి నియోజకవర్గం లో నెలకొన్న సమస్యలు పెండింగ్ పనులపై ఇప్పటికే పలుమార్లు విన్నవించినా పరిష్కారానికి నోచుకోలేదనీ వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలంటూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో డివిజన్ల వారీగా కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, సబియా గౌసుద్దీన్, పగుడాల శిరీష బాబూరావు, మందడి శ్రీనివాసరావు, మహేశ్వరి శ్రీహరి, మాజీ కార్పొరేటర్లు తూము శ్రవణ్ కుమార్, వినతి పత్రాలు అందజేశారు.

# ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ రిపబ్లిక్ డే సేల్ ఆఫర్లు

ముషీరాబాద్, జనవరి 23 (ప్రజా జ్యోతి) :

దేశంలోని ప్రఖ్యాత ఫ్లిప్ కార్ట్ గ్రూప్ ఆధ్వర్యంలోని ప్రముఖ బి 2 బి ఓమ్ని చానెల్ ప్లాట్ఫామ్ ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్-25 జనవరి 20 నుంచి జనవరి 26 వరకు కొనసాగే 'రిపబ్లిక్ డే సేల్'ను తిరిగి ప్రకటించిందని ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ హెడ్, స్ట్రాటజీ అండ్ ట్రాన్స్ ఫర్మేషన్ వైస్ ప్రెసిడెంట్, గ్రూప్ హెడ్ దినకర్ ఐలవరపు గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ పొదుపును పెంచడానికి, కిరాణా వ్యాపారులకు లాభదాయకతను పెంచడానికి రూపొందించిన ఈ వార్షిక ఫ్లాగ్ షిప్ ఈవెంట్ ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ స్టోర్లు, ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ మొబైల్ అప్లికేషన్లో అందుబాటులో ఉంటుందన్నారు.

## పది ఏండ్లలో మీరు చేసిన మోసాలు చాలు, ప్రజలు కాంగ్రెస్ పాలనపై నమ్మకంతో ఉన్నారు

**– టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**




కూకట్ పల్లి, జనవరి 23 (ప్రజా జ్యోతి) :

ప్రజలు కాంగ్రెస్ నమ్మకంతో ఉన్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. గురువారం గాంధీభవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సత్యం శ్రీరంగం మాట్లాడుతూ హరీష్ రావు, కేటీఆర్, కవితలు ప్రజలను రెచ్చగొడుతూ మాట్లాడ్తున్న వ్యాఖ్యలపై ధ్వజమెత్తారు. గ్రామ సభలలో పోలీసులు రాజ్యమేలుతున్నారని హరీష్ రావు అన్న మాటలకు సూటిగా ప్రశ్నిస్తున్న మీ ముఖ్యమంత్రి పోలీసులు లేకుండా గ్రామ సభలకు వచ్చారా, అసలు మీరు ఏనాడైనా గ్రామ సభలకు పోలీసులు లేకుండా పోయారా, కేసీఆర్ ఏ రోజైనా మంత్రులతో సమీక్ష చేశారా అని ప్రశ్నించారు. ఏ మంత్రికి స్వేచ్ఛ లేకుండా పరిపాలన చేశారు. సిద్దిపేట జిల్లాకు కేసీఆర్, హరీష్ రావు లు ప్రాతినిధ్యం వహించారు కదా పది సంవత్సరాలలో మీరు ఎన్ని రేషన్ కార్డులు ఇచ్చారు, ఎన్ని ఇండ్లు ఇచ్చారు. మీరు రైతు బంధు పథకంలో భూ స్వామ్యులకు, పెట్రోల్ బంకుకు, ఫంక్షన్ హాళ్లు, పార్కింగ్ స్థలాలను నిర్వహిస్తున్న భూములకు ఇచ్చారు. కంచే చేను మేసిన చందంగా బిఆర్ఎస్ కౌలు దారుడిని కిరాయిదారునిగా అభివర్ణించి కౌలు రైతులకు ఏమాత్రం సహాయం అందకుండా చేసింది కేసీఆర్ సర్కార్, దాంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే రైతులను ఆత్మహత్యల వైపు పూరి కొలిపినట్లు అయింది. మీ హాయంలో సుమారు 7వేల మంది రైతులు చనిపోయారన్నారు. మా ప్రజా ప్రనుత్వంలో 40 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. ఈ సంవత్సరం 45లక్షల ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని చెప్పారు. గ్రామ సభలో పేర్లు లేనివాళ్ళు మళ్ళీ అప్లై చేసుకోవాలని క్లియర్ గా చెప్పారు ఐనా హరీష్ రావు, కేటీఆర్, కవితలు ప్రజలను ఎందుకు రెచ్చగొడుతున్నారు. పదేండ్లు రేషన్ కార్డులు ఇవ్వలేరు కానీ ఇప్పుడు గ్రామాలల్లో లొల్లులు పెడుతున్నారు. రేషన్ కార్డుల నిరంతర ప్రక్రియ, లిస్టులో పేర్లు లేకుంటే మళ్లీ అప్లై చేసుకోండి అర్హులందరికీ ఇండ్లు ఇస్తాం అన్నారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికలో భాగంగా హైదరాబాద్ లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాము. హైదరాబాదును నెట్ జీరో సిటిగా, పర్యావరణ రహితంగా తీర్చిదిద్దాలనేది మా ప్రజా ప్రభుత్వం లక్ష్యం. సింగపూర్, దావోస్ పర్యటనలో 70 వేల కోట్లు పెట్టుబడులు తీసుకొస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కి, రైసింగ్ టీమ్ కు శుభాకాంక్షలు తెలియజేసారు. దావోస్ లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికపై కొత్త రికార్డు నమోదు చేసింది. రూ 56,300 కోట్లు దావోస్ లో ఒక్కరోజులోనే తెలంగాణకు రికార్డు స్థాయి పెట్టుబడులు. ఒకే రోజు దిగ్గజ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుందన్నారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావుకు సూటిగా ప్రశ్నిస్తున్న హౌసింగ్ బోర్డ్ స్థలాలు కాంగ్రెస్ కబ్జాలు చేస్తుందని అంటున్నారు, హౌసింగ్ బోర్డు కాలనిలో అన్ని ప్రభుత్వ స్థలాల్లో వైన్ షాపులు పెట్టి అందరి దగ్గర డబ్బులు వసూలు చేసింది నిజం కాదా? త్వరలోనే ఎమ్మెల్యే కృష్ణారావు అవినీతి మీద ప్రజలు ధర్నా చేస్తారన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాలను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుంది. పది ఏండ్లలో మీరు చేసిన మోసాలు చాలని, ప్రతి పేద కుటుంబాలందరికి కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుంది అన్నారు.

## కార్మికులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్

కూకట్ పల్లి, జనవరి 23 (ప్రజా జ్యోతి) :



కార్మికులకు ఏలాంటి అన్యాయం జరిగిన కార్మికుల తరపున పోరాడుతానని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అన్నారు. పటాన్ చెరువు నియోజకవర్గంలోని ఇండస్ట్రీ ఏరియా "ధనలక్ష్మి ట్రాన్స్ పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ రెడీమిక్స్ కంపెనీ"లో 21 మంది డ్రైవర్ లు గత కొన్ని సంవత్సరాలుగా పని చేస్తున్నారు. ఏ కారణం లేకున్నా కానీ వేతనం ఇవ్వకుండా, డ్రైవర్ లనీ విధుల నుండి తీసివేశారు. రెడీమిక్స్ డ్రైవర్ లకి గత సంవత్సరం జులై, ఆగస్టు, సెప్టెంబర్, మొత్తం మూడు నెలల, వేతనం 21మంది డ్రైవర్ కార్మికులకు మొత్తం 19,0000 లక్షల రూపాయలు రావాల్సి ఉండగా డబ్బులు ఇవ్వకుండా, ఏదో రకంగా నిర్లక్ష్యం చేస్తూ డ్రైవర్ లని అందర్ నీ ఇబ్బంది పెడుతూ పంపించేవాడు. రెడీమిక్స్ డ్రైవర్ లకి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ లకి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు. ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన, "ధనలక్ష్మి ట్రాన్స్ పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్", రెడీమిక్స్ కంపెనీ వద్దకు వెళ్లి 21 మంది కార్మిక డ్రైవర్ లకు రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, డ్రైవర్ లకి మొత్తం, మూడు నెలలు వేతనం 1900000/- లక్షల రూపాయలు ఇప్పించాడు. డ్రైవర్ లు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి మా తరపున, మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 25 న మందకృష్ణ మాదిగ రాక కోళ్ల శివ మాదిగ ఎమ్మార్పీఎస్

**– జాతీయ ప్రధాన కార్యదర్శి**

సిద్దిపేట ప్రజాజ్యోతి :



లక్ష డబ్బులు వేల గొంతులు దండోరా ప్రదర్శనను విజయవంతం చేయాలని సిద్దిపేట జిల్లా ఎంఆర్పిఎస్ అనుబంధ సంబంధాల ముఖ్య నాయకులతో పట్టణంలోని వయోల గార్డెన్ లో గురువారం సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి కోళ్ల శివ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి కొమ్ము శేఖర్ లు హాజరై మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఈ నెల 25న సిద్దిపేట లో జరిగే లక్ష డబ్బులు వేల గొంతులు ప్రదర్శన సన్నాహక సమావేశానికి వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.. జిల్లాలో ఉన్నటువంటి ప్రతి మాదిగ మాదిగ ఉపకులాలు అన్ని వర్గాల ప్రజాస్వామికవాదులు ఇట్టి సన్నాహక సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ముంద్రాతి కృష్ణ, పెర్క పార్శరాములు,సామ్రాట్ ప్రకాష్,లింగంపల్లి శ్రీను, యాదగిరి, రాములు, మల్లేశం, ఆంజనేయులు, రమేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నేడు బడ్జెట్ పాఠశాలల కొత్త సంఘం ఏర్పాటు

**–కరీంనగర్ నియోజకవర్గం టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి జగ్గు మల్లారెడ్డి**




సిద్దిపేట ప్రజాజ్యోతి :

రాష్ట్రంలో ప్రైవేట్ బడ్జెట్ పాఠశాలల మరో కొత్త సంఘం ఆవిర్భావం కానుంది. కొత్త సంఘం ఏర్పాటు వివరాలను కరీంనగర్ నియోజకవర్గం టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి జగ్గు మల్లారెడ్డి తెలిపారు. గురువారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ తుర్కయంజాల్ శుభం కన్వెన్షన్ హాల్ లో నేడు రాష్ట్రంలోని ప్రైవేట్ బడ్జెట్ పాఠశాలలు 25 జిల్లాల పాఠశాలల ప్రతినిధులు హాజరై, మరో కొత్త సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ సంఘం ఆవిర్భావానికి ముఖ్యఅతిథిగా బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి, ఏఐసిసి కో ఆర్డినేటర్ కత్తి వెంకటస్వామి, టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. ఈ సంఘం ఆవిర్భావం తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి, తల్లిదండ్రులకు,అందుబాటులో ఫీజులను ఉంచడానికి, బడ్జెట్ పాఠశాల సంఘం హామీ ఇస్తుందని తెలిపారు. ఈ సంఘం ఆవిర్భావానికి సభకు ప్రతి జిల్లాలోని పాఠశాల వ్యవస్థాపకులు అందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రతినిధులు భగవాన్ రెడ్డి, సత్యం, శ్రీకాంత్ ,రవీందర్ రెడ్డి,హనుమంత రెడ్డి, వెంకటేష్ ,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలకు పార్కింగ్ గా మారిన మర్కూక్ ఎంపీడీవో కార్యాలయం

మర్కూక్ జనవరి 23(ప్రజాజ్యోతి )



ప్రజా సమస్యలు వెళ్లబుచ్చుకుందామని వచ్చిన బాధితులకు కనీస వసతులు ఉండవు, కనీసం వికలాంగులు మహిళలు వస్తే కూర్చోవ దానికి కుర్చీలు త్రాగడానికి మంచి నీరు కూడా ఉండవని కానీ అధికారులు మాత్రం ఎంపీడీవో కార్యాలయంలో లోపల వాహనాలు నిలుపుకోవడం దారుణమైన సంఘటన అని మండల ప్రజలు అంటున్నారు. మర్కుక్ మండల ఎంపీడీవో కార్యాలయం లోపల అధికారులు రెండు రోజులుగా వాహనాన్ని అందులోనే ఉంచారు. ఇంతటి నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించడం ఎంతవరకు సమంజసము ఆ అధికారులకే తెలియాలనిఅంటున్నారు. దీనికి గాను కార్యాలయాన్ని సందర్శించిన వ్యక్తులు మాట్లాడుతూ సమస్యకు దరఖాస్తు ఇస్తే అది లేదు ఇది లేదు అని సాకులు చెప్పి తిప్పించుకోవడం, ఏదైనా సమస్య వుందని చెప్తే ఒళ్లంతా గర్వంతో మాట్లాడడం తెలిసే అధికారులకు, ప్రభుత్వ కార్యాలయానికి సంబంధించిన నియమాలు తెలియవా అని అంటున్నారు. ప్రజలు నో పార్కింగ్ లో వాహనాలు నిలిపితేనే ఫైన్ లు వేసే ప్రభుత్వం ప్రభుత్వ కార్యాలయం లోపాల వాహనాలు నిలపడం న్యాయమేనా అని మండల ప్రజలు అంటున్నారు.

## గణేష్ పల్లి లో ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



మర్కూక్ జనవరి 23(ప్రజాజ్యోతి )

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం గణేష్ పల్లి లో గురువారం 128 వ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు గ్రామ తాజా మాజీ సర్పంచ్ మంజుల శ్రీరాములు అధ్యక్షతన నిర్వహించారు స్థానిక సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం మాజీ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్, తీగుల్ మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ మాట్లాడుతూ అందరికీ సుభాష్ చంద్రబోస్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు, యువతకు ఆదర్శం సుభాష్ చంద్రబోస్ అని భారతదేశ స్వాతంత్ర సంగ్రామం లో ముఖ్య భూమిక పోషించిన సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నేటి యువత సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్రను చదువుకోవాలని, మరణం లేని నేతగా సుభాష్ చంద్రబోస్ ప్రపంచవ్యాప్తంగా పేరు తెచ్చుకున్న నేత అని గణేష్ పల్లిలో ప్రతి సంవత్సరం సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో సారధి ఫౌండేషన్ చైర్మన్ గుడాల శేఖర్ గుప్త,అంగడి కిష్టాపూర్ తాజా మాజీ సర్పంచ్ లక్ష్మీ రాములు గౌడ్, గణేష్ పల్లి మాజీ ఉపసర్పంచ్ మహేష్, నాయకులు రామరాజు, గోవర్ధన్, నాగరాజు, యాదగిరి, కనకయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్ కే సాధ్యం బైరం రమేష్

గజ్వేల్ జనవరి 23(ప్రజాజ్యోతి )



సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అనంతరావుపల్లి లో గురువారం ప్రజాపాలన గ్రామసభ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు బైరం రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు దార మల్లేశం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమం కోసం పాటుపడుతుందని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దశలవారీగా 6 గ్యారంటీలు అమలు చేస్తుందని అందులో భాగంగా గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగిందని, అర్హులై ఉండి గతంలో దరఖాస్తు చేసుకొని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని, నిరుపేదలకు రేషన్ కార్డులు మంజూరు చేయడం, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుంది అని, ఇది నిరంతర ప్రక్రియ అని, గత బిఆర్ఎస్ హయాంలో 10 సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇచ్చిన దాఖలాలు లేవని, నిరుపేదలకు అండగా నిలుస్తున్న కాంగ్రెస్ మీద ఆరోపణలు చేయడం ప్రతిపక్షాలు మానుకోవాలని హితవు పలికారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఎమ్మార్వో శ్రావణ్, గ్రామ సెక్రటరీ, నాయకులు మల్లేశం,రామారావు దామనమైన నర్సింలు, బైరం సంగీత, గజ్వేల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కొప్పు రాజు, రవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దావు గారి కిషన్ యాదవ్, ప్రభాకర్ బైరం కరుణాకర్, తుమ్మ స్వామి, గోపాల్, బైరం రాజు, బైరం మహేష్, దాసరి రాజు, కరుణాకర్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## సౌత్ సెంట్రల్ రైల్వేతో బ్యాంక్ ఆఫ్ బరోడా అవగాహన ఒప్పందం

**- వ్యక్తిగత ప్రమాద బీమా కవర్, జీతం పొందే సిబ్బంది, పెన్షనర్లకు రిటైల్ రుణాలపై ప్రత్యేక ఆఫర్లు**

ముషీరాబాద్, జనవరి 23 (ప్రజా జ్యోతి) :

దేశంలోని ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఒకటైన బ్యాంక్ ఆఫ్ బరోడా, బరోడా ప్రభుత్వ జీతం ప్యాకేజీ కోసం సికింద్రాబాద్‌లోని సౌత్ సెంట్రల్ రైల్వే(ఎస్.సీ.ఆర్)తో ఒక అవగాహన ఒప్పందం(ఎంఓయూ)పై సంతకం చేసినట్లు ప్రకటించింది. ఎంఓయూ యొక్క ప్రయోజనాలు ఎస్.సీ.ఆర్ పరిధిలోకి వచ్చే 6 రాష్ట్రాలకు అందజేయ బడతాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, మధ్య ప్రదేశ్, తమిళనాడు. మెరుగైన ఉచిత సమగ్ర వ్యక్తిగత ప్రమాద బీమా కవర్(పిఎఐ), ఉచిత హాస్పిటల్ సౌకర్యం, రిటైల్ రుణాలపై ప్రత్యేక ఆఫర్లు, డెబిట్, క్రెడిట్ కార్డులు, అనేక ఇతర ప్రయోజనాలతో సహా ప్రత్యేక ప్రయోజనాలను ఎంఓయూ కవర్ చేస్తుంది. ఈ ప్యాకేజీ ఆడపిల్లల వివాహం(18-25) తిరిగి చెల్లింపు, ఉన్నత విద్య కవర్, దిగుమతి చేసుకున్న మందుల రవాణా వంటి వ్యక్తిగత ప్రమాద బీమాతో యాడ్ ఆన్ కవర్‌ను కూడా అందిస్తుంది. ఐఆర్‌పిఎస్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ జి.ఆర్.ఎస్ రావు, ఐఆర్‌పిఎస్ డిప్యూటీ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ జయ శంకర్ చౌహాన్, బ్యాంక్ ఆఫ్ బరోడా జనరల్ మేనేజర్, జోనల్ హెడ్ రితేష్ కుమార్, బ్యాంక్ ఆఫ్ బరోడా డిజిఎం ఎంవిఎస్ సుధాకర్, బ్యాంక్ ఆఫ్ బరోడా ఎజిఎం అభిషేక్ భారతి సమక్షంలో ఎంఓయుపై సంతకం చేశారు. దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగులకు అందిస్తున్న ప్రయోజనాల ప్యాకేజీలో ముఖ్యమైనది విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణం సంభవించినప్పుడు రూ. 1.25 కోట్ల వరకు వ్యక్తిగత ప్రమాద బీమా, రూ. 100 లక్షల వరకు ఆఫ్ డ్యూటీ, రూ. 10.00 లక్షల గ్రూప్ టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ సౌకర్యం. ఈ ప్యాకేజీని 70 సంవత్సరాల వయస్సు వరకు పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కూడా విస్తరించ బడుతుంది, బరోడా ప్రభుత్వ ఉద్యోగి జీతం ఖాతా ద్వారా పెన్షన్‌ను బదిలీ చేయడం జరుగుతుంది. బ్యాంకు మార్గదర్శకాల ప్రకారం ఈ సౌకర్యం పొడిగించ బడుతుంది.




## రాజ్ గోపాల్ పేట్ గ్రామం వద్ద సెంట్రల్ లైటింగ్, ఫుట్ పాత్ తో కూడిన డ్రైనేజ్ ను ఏర్పాటు చేయాలి

**- కేంద్ర మంత్రి నీతిన్ గడ్కరి కి లేఖ రాసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు**

సిద్దిపేట ప్రజాజ్యోతి :

సిద్దిపేట నియోజకవర్గం పరిధి లోనిర్మిస్తున్న సిద్దిపేట - ఎల్కతుర్తి జాతీయ రహదారి లో భాగంగా రాజ్ గోపాల్ పేట్ గ్రామం వద్ద సెంట్రల్ లైటింగ్ ఫుట్ పాత్ తో కూడిన డ్రైనేజ్ ఏర్పాటు చేయాలని ఇటీవల ప్రజలు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ని కోరగా ఈ సందర్భంగా కేంద్ర రోడ్డు రవాణా జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరి కి మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు లేఖ వ్రాసారు. ఈ సందర్భంగా సిద్దిపేట - ఎల్కతుర్తి జాతీయ రహదారి పనులు ముమ్మరంగా సాగుతున్నాయని కేంద్ర మంత్రి కి హరీష్ రావు ధన్యవాదములు తెలుపుతున్నట్లు లేఖలో పేర్కొన్నారు. సిద్దిపేట ఎల్కతుర్తి జాతియ రహదారి నిర్మాణం లో భాగంగా రాజ్ గోపాల్ పేట్ గ్రామ పరిధిలో రోడ్డు వేగవంతంగా మారిందని, రోడ్డు పక్కన అభివృద్ధి పెరగడం, వాహన రాకపోకలు పెరిగిన నేపథ్యంలో అదేవిధంగా పాదాచారుల పనులు కార్యకలాపాలు కూడ పెరిగాయని ఇటీవల గ్రామ ప్రజలు తన దృష్టి కి తెచ్చినట్లు లేఖలో హరీష్ రావు పేర్కొన్నారు.. గోపాల్ పేట్ గ్రామం లో సెంట్రల్ లైటింగ్ డ్రైనేజ్ లేక పోవడం వలన ప్రజలకు అసౌకర్యంగా ఉండి ఇబ్బంది పడుతున్నారని. రాజ్ గోపాల్ పేట్ గ్రామ పరిధిలో 1కిలోమీటర్ సెంట్రల్ లైటింగ్ డ్రైనేజ్ ఏర్పాటు చేయాలనీ కోరారు.. పెరిగిన అభివృద్ధి, రాకపోకల దృష్ట్యా ఈ గ్రామం లో సెంట్రల్ లైటింగ్ మరియు ఫుట్ పాత్ కూడిన డ్రైనేజ్ అవసరం ఉన్నదన్నారు. డ్రైనేజ్ నిర్మాణం చేపట్టడం వలన రోడ్డు మీదకు నీళ్లు రాకుండా వాహన ప్రయాణాలు రాకపోకలు సజావుగా సాగుతాయని వర్షా కాలం లో కానీ ఇతర నీటి ప్రవాహల ద్వారా రోడ్డు పై నీళ్లు నిలవకుండా ఉంటుందని చెప్పారు ప్రజలకు ఇబ్బంది ఉండదన్నారు. కావున సిద్దిపేట ఎల్కతుర్తి జాతీయ రహదారి నిర్మాణం లో భాగంగా, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా రాజ్ గోపాల్ పేట్ గ్రామ పరిధిలో 1కిలోమీటర్ సెంట్రల్ లైటింగ్ మరియు ఫుట్ పాత్ కూడిన డ్రైనేజ్ నిర్మాణం చెప్పట్టాలని లేఖ లో కేంద్ర మంత్రి ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కొరారు.

## అర్హులందరికీ పథకాలను వెంటనే అందే విధంగా అమలు చేయాలి

చేర్యాల ప్రజాజ్యోతి :

ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆయుష్మాన్ భరోసా భూమిలేని మహిళలకు 12 వేల రూపాయలు, ఇందిరమ్మ రైతు భరోసా పథకాల ను ప్రజలకు అందించకుండా ప్రజా పాలన పేరుతో గ్రామాలలో ప్రభుత్వ అధికారులు నిర్వహించే గ్రామ సభలు లబ్ధిదారులను నిరాశకు గురి చేస్తున్నాయని ఈ ప్రజా పాలన సభలతో కాలయాపన తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందని ద్రాక్షగా మారాయని ఈ పద్ధతి ప్రభుత్వం మానుకోవాలని వెంటనే లబ్ధిదారులకు పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో ప్రజా పాలన సభలో డిమాండ్ చేశారు. గురువారం రోజున ముస్త్యాల రైతు వేదిక లో గ్రామ కార్యదర్శి, ఎంపీడీవో, ఏపీవో, ఏ ఏ ఓ, రెవెన్యూ అధికారి హాజరై జరిపిన ప్రజా పాలన గ్రామసభలో ప్రభుత్వ పథకాల అమలుతీరు ను కొంగరి వెంకట మావో ప్రశ్నించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను మరోసారి ప్రచారం చేసుకోవడానికి తప్ప లబ్ధిదారులకు ఈ ప్రజా పాలన సభల ద్వారా ఏమాత్రం లబ్ధి జరిగింది లేదని అన్నారు. ఇల్లు లేని కుటుంబాలకు పక్కా ఇంటి నిర్మాణం కోసం ఇంటి జాగా ఉన్న వారికే ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తామని కాలయాపన చేయడమే తప్ప లబ్ధిదారులకు అందించింది ఏమీలేదని, ఇంటి స్థలం లేని వారికోసం ఎలాంటి ఆలోచన చేయకపోవడం దుర్మార్గమని, ఇంటి స్థలాలు లేని వారికి ఇంటి స్థలాలను చూపించాలని నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేయించాలని, రైతులకు పెట్టుబడి సహాయం మూడున్నర ఎకరాల తరి, ఏడున్నర ఎకరాల ఖుషి ఉండి పంట పండించే భూములకే వర్తింప చేస్తుందని నిబంధనలను పెట్టి ఏ రైతుకు పెట్టుబడి సహాయం అందించకుండా దాటవేసే ధోరణితో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన తీరు స్పష్టమవుతున్నదని ఈ ప్రజా వ్యతిరేక విధానాలపై పథకాలను లబ్ధిదారులకు అందించడంలో కాలయాపన చేస్తూ నిజమైన లబ్ధిదారులను సైతం నిరుత్సాహానికి గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.



# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే గ్రామ సభల లక్ష్యం.





## - మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి

మోమిన్ పేట జనవరి 23( ప్రజా జ్యోతి )

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించడానికి గ్రామ సభలు ఎంతో ఉపయోగ పడతాయని మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు మోమిన్ పేట మండలం చంద్రయాన్ పల్లి గ్రామంలో ఎంపీడీవో విజయలక్ష్మి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ పథకం రేషన్ కార్డుల పంపిణీ తదితర కార్యక్రమాలు ఈనెల 26వ తేదీ నుండి అందించడమే లక్ష్యంగా గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఇప్పటివరకు దరఖాస్తులు ఇవ్వకుండా మిగిలిన వారు మళ్ళి దరఖాస్తు చేసుకునేలా అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు వ్యవసాయ భూమి లేని జాతీయ ఉపాధి హామీ జాబ్ కార్డు పొంది పని దినాలలో కనీసం 20 రోజులు పని చేసి ఉంటే వారికి సంవత్సరానికి 12 వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఇస్తామని తెలిపారు రైతు భరోసా ద్వారా ఎకరాకు 12 వేలు ఇస్తుందన్నారు పంటతో సంబంధం లేకుండా వ్యవసాయ యోగ్యమైన భూమి ఉంటే రైతు భరోసా అందుతుందన్నారు దరఖాస్తులు చేసుకున్న వారి పత్రాలను పరిశీలించి లబ్ధిదారుల వివరాలను గ్రామసభల ముందు అధికారులు చదివి వినిపిస్తారని ఎవరైనా అభ్యంతరాలు ఉంటే చెప్పొచ్చని సూచించారు వాటిని పరిగణలోకి తీసుకొని తదుపరి చర్యలు చేపడతామన్నారు రైతు భరోసా పథకంలో తమ పేర్లు గల్లంతయిన లేక భూమి ఎక్కువ తక్కువ పడిన గ్రామ పంచాయతీ వద్దకు వచ్చి చూసుకోవాలన్నారు ప్రజల ముందుకు రావడం అంటే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించడం ప్రధాన ఉద్దేశం అన్నారు రాజకీయాలకు అతీతంగా జరిగే ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎంపీడీవో విజయలక్ష్మి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి వ్యవసాయ అధికారి జయ శంకర్ పంచాయతీ కార్యదర్శి వీణ పెంటయ్య పోలీస్ సిబ్బంది నాయకులు నర్సింలు వెంకట్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి మల్లయ్య కృష్ణ లింగం గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే గ్రామ సభల లక్ష్యం

## - మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి

మోమిన్పేట్ జనవరి 23 (ప్రజా జ్యోతి)



ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించడానికి గ్రామ సభలు ఎంతో ఉపయోగ పడతాయని మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు మోమిన్ పేట మండలం దుర్గం చెరువు గ్రామంలో పంచాయతీ కార్యదర్శి అనిత అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా ఇందిరా మా ఆత్మీయ పథకం రేషన్ కార్డుల పంపిణీ తదితర కార్యక్రమాలు ఈనెల 26వ తేదీ నుండి అందించడమే లక్ష్యంగా గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఇప్పటివరకు దరఖాస్తులు ఇవ్వకుండా మిగిలిన వారు మళ్ళి దరఖాస్తు చేసుకునేలా అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు వ్యవసాయ భూమి లేని జాతీయ ఉపాధి హామీ జాబ్ కార్డు పొంది పని దినాలలో కనీసం 20 రోజులు పని చేసి ఉంటే వారికి సంవత్సరానికి 12,000 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఇస్తామని తెలిపారు రైతు భరోసా ద్వారా ఎకరాకు 12000 ఇస్తుందన్నారు పంటతో సంబంధం లేకుండా వ్యవసాయ యోగ్యమైన భూమి ఉంటే రైతు భరోసా అలుతుందన్నారు దరఖాస్తులు చేసుకున్న వారి పత్రాలను పరిశీలించి ఎంపిక చేసి లబ్ధిదారులు వివరాలను గ్రామసభల ముందుకు అధికారులు చదివి వినిపిస్తారని ఎవరైనా అభ్యంతరాలు ఉంటే చెప్పొచ్చని సూచించారు వాటిని పరిగణలోకి తీసుకొని తదుపరి చర్యలు చేపడతామన్నారు రైతు భరోసా పథకంలో తమ పేర్లు గల్లంతయిన లేక భూమి ఎక్కువ తక్కువ పడిన గ్రామపంచాయతీ వద్దకు వచ్చి చూసుకోవాలన్నారు ప్రజల ముందుకు రావడం అంటే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించడం ప్రధాన ఉద్దేశం అన్నారు రాజకీయాలకు అతీతంగా జరిగే ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీవో యాదగిరి పంచాయతీ కార్యదర్శి అనిత మర్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంటు వెంకటేశం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కృష్ణ కారోబార్ శ్రీనివాస్ సత్యనారాయణ గౌడ్ మాజీ సర్పంచ్ కొండకల్ మల్లయ్య డీలర్ కొండకల్ నాగయ్య ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్లు మంగమ్మ రాములమ్మ గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# హిందువాహిని ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 23 (ప్రజా జ్యోతి):



నారాయణజిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని ఆజాద్ నగర్ చౌరస్తాలో హిందూ వాహిని ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హిందూవాహిని ప్రాంత ప్రశిక్షణ సహ ప్రముఖ విజయకృష్ణ మాట్లాడుతూ అహింసతో స్వతంత్రం సాధ్యం కాదని హింసతోనే సాధ్యమని మాటకు మాట తూటకు తూటనే సమాధానం అని సుభాష్ చంద్రబోస్ అన్నారని అని గుర్తు చేసారు. మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వతంత్రం ఇస్తానని, అలాగే విదేశాల్లో హిందూ మనుగడ ప్రమాదంలో పడిందని దానిని కాపాడుకునే బాధ్యత మన అందరి పై ఉందని గుర్తు చేసారు దేశం కోసం పని చేయాలంటే హిందూ వాహినిలో చేరాలని యువకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణ పేట జిల్లా సహ సంయోజక్ అంజనప్రసాద్, ప్రవీణ్ కుమార్, కల్లూరి రవి కుమార్, రాము, మహేష్, ఆనంద్, రఘు, వెంకటేష్, భీమేష్ చంద్ర శేఖర్ మొదలగు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్ఓసి చెక్కు అందజేసిన మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



చేర్యాల ప్రజాజ్యోతి :

ఆకునూరు గ్రామానికి చెందిన లబ్ధిదారులు బోయిని బాలవ్వకు మంజూరైన 4 లక్షల రూపాయల ఎల్ఓసి చెక్కును గురువారం చేర్యాల మండల కేంద్రంలో అందజేశారు జనగామ డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో చేర్యాల మండల అధ్యక్షులు కొమ్ము రవి జిల్లా ప్రధాన కార్యదర్శి పుర్మ ఆగంరెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు గ్రామ అధ్యక్షులు ఆకుల రాజు బోయిని నరేష్ తొల్ల రాజేశ్వరి సుర సంపత్ బుమని బాలరాజు చిపురి భిక్షపతి పాల్గొన్నారు.

# క్రీడా పోటీలు ప్రారంభం



చేర్యాల ప్రజాజ్యోతి :

ముస్త్యాల మోడల్ పాఠశాలలో కీ శే ముస్త్యాల బాలకృష్ణయ్య విశ్రాంత ఉపాధ్యాయులు స్మారకార్థంగా రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహకంగా బహుమతులను ప్రధానం చేస్తామని కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఆటల పోటీలను ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జినుగు బిక్షం నరేందర్, వేణు ఉమా మహేశ్వరి చైతన్య దేవేందర్ పిడి స్వాతి పిటి బాలరాజు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన తుపత్రాల గ్రామస్తులు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 23:



అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి,ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్. టీపీసీసీ అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి ఐజ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాస్టర్ మధుకుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జయన్నల ఆధ్వర్యంలో ఐజ పట్టణం 06 వ వార్డ్ తుప్పత్రాల కౌన్సిలర్ కుర్వ ఆంజనేయులు మరియు గ్రామస్తులు హైదరాబాద్ లో సంపత్ కుమార్ నివాసంలో భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలన,సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ అవుతున్న సందర్భంలో సంపత్ కుమార్ నాయకత్వంలో రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యం అని ఒక ప్రకటనలో తెలిపారు.ఈకార్యక్రమంలో ఐజ పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, తుప్పత్రాల గ్రామ వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల కోసం దరఖాస్తుల సందడి

**-పల్లెల్లో బిజీబిజీగా అధికారులు**



**తాండూర్ జనవరి 23 ప్రజా జ్యోతి:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల కోసం పల్లెల్లో దరఖాస్తుల సందడి నెలకొంది. గురువారం రోజు మండలంలోని గౌతాపూర్, బెల్కటూర్, అయినెల్లి వీరారెడ్డిపల్లి, చెన్గేష్ పూర్, కోనాపూర్, నారాయణపూర్, తదితర గ్రామాలలో ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించారు. ఇదివరకు ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు మినహా అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. గ్రామాలలో ముఖ్యంగా రేషన్ కార్డులో పేర్లను మోదు, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, రైతు భరోసా వంటి పథకాల కోసం ప్రజలు దరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా అప్పలూరు అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. ఇటి కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పట్వారి ఆనంద్ రావు,ఫక్రోజి, రాములు అశోక్, అంబికా, వీరప్ప, పార్వతమ్మ, శివకుమార్, ఆయా పంచాయతీ కార్యదర్శులు పాల్గొనగా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జెన్నె నాగప్ప, గౌతాపూర్ మాజీ సర్పంచ్ రాజప్ప గౌడ్, రాజు రెడ్డి, హరీశ్వర్ రెడ్డి, సంగప్ప, పలువురు ప్రజా ప్రతినిధులు అంగన్వాడి టీచర్లు, కారోబర్లు పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## ఆడపిల్లల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి, జనవరి 23 (ప్రజా జ్యోతి):**

సమాజంలో ఆడపిల్లల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. కేంద్ర ప్రభుత్వం బాలికల అభ్యున్నతికి "బేటి బచావో బేటి పడావో" కార్యక్రమం ప్రారంభించి జనవరి 22వ తేదీకి పదేళ్లు పూర్తయిన సందర్భంగా మార్చి 8వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు నిర్ణయించారు. ఇందులో భాగంగా, గురువారం కలెక్టరేట్లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా, బేటి బచావో బేటి పడావో కార్యక్రమానికి సంబంధించి వాల్ పోస్టర్లను కలెక్టర్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ నుంచి వెంకటేశ్వర్లు తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. సమాజంలో ఆడపిల్లల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరు ప్రోత్సహి ంచాలని చెప్పారు. బాలికల ఎదుగుదలకు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ఎంతగానో తోడ్పడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని సుధారాణి, జిల్లా వైద్య శాఖ అధికారి శ్రీనివాసులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 21 నుండి 24 వరకు ప్రజా పాలన గ్రామసభలు

**- ప్రజలు ఎవ్వరు కూడా అయోమయానికి గురికావద్దు**
**- అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి**
**- మండల పరిధిలోని పలు గ్రామాలలో ప్రజా పాలన గ్రామసభలు**
**- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

**యాలాల్ జనవరి 23 ప్రజా జ్యోతి**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలకవర్గంలో భాగంగా యాలాల మండలం సంగం కుర్దు, రాఘవాపూర్, కమల్ పూర్ గ్రామాలలో గురువారం ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న నాలుగు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం ఈ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హత గల వారందరూ దరఖాస్తు ఫారంతో పాటు ఫోటో, ఆధార్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ పుస్తకం జిరాక్స్ కాపీలను జత పరచాలని తెలిపారు. ప్రభుత్వ పథకాల మంజూరు ప్రక్రియ నిరంతరం కొనసాగుతూనే ఉంటుందన్నారు. మొదటి విడతలో పేర్లు గాని లబ్ధిదారులు ఏమాత్రం చింతించనవసరం లేదన్నారు. ప్రతి ఒక్క లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలు అయిన ఆత్మీయ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల కోసం ప్రత్యేక గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ కూడా ఈ యొక్క గ్రామ సభల్లో పాల్గొని సంక్షేమ పథకాలు పొందడానికి అర్హత ఉండి ఉన్నవాళ్లు గ్రామ సభల్లో తప్పకుండా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎవరు కూడా అయోమయానికి గురికావద్దన్నారు. గ్రామ సభలలో అధికారులు ప్రజాప్రతినిధులు అందరూ సమన్వయం చేసుకుంటూ అర్హులు అనర్హులను గుర్తించి ఈ యొక్క లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. గ్రామసభలలో అధికారులు ప్రకటించిన లిస్టులో అవి ఫైనల్ కావన్నారు. నిజమైన లబ్ధిదారులు ఎవరన్నా రానివారు ఉంటే వెంటనే ప్రజా గ్రామసభలలో సంబంధిత అధికారులకు అప్లికేషన్ చేసుకోవాలన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు అర్హులైన వారి అప్లికేషన్స్ ను అధికారులు తప్పకుండా తీసుకుంటారన్నారు. అధికారులు కూడా గ్రామసభలలో ప్రజలకు వారు అడిగిన విధంగా సమాధానం చెబుతూ అప్లికేషన్స్ తీసుకోవాలన్నారు. గ్రామ సభల్లో పాల్గొంటున్న అధికారులు ఎవ్వరు కూడా నిర్లక్ష్యం వహించకుండా ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభలలో పాల్గొని వారి నుంచి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. అంతకు ముందు బెన్నూర్ లో ఎస్డిఎఫ్ నిధుల నుండి మంజూరైన రూ. 5 లక్షల విలువగల స్కిల్ డెవలప్మెంట్ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, తాండూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, రాష్ట్ర టిపిసిసి ప్రచార కార్యదర్శి కరణం పురుషోత్తమరావు, మండల బీసీ సెల్ అధ్యక్షులు అమృతప్ప, మాజీ జెడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు గురు రాజ్ జోషి, వికాస్ జోషి, రాఘవేందర్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, అక్బర్ బాబా, మండల పార్టీ మాజీ అధ్యక్షులు భీమయ్య, హనుమంతు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం పోరాట ఫలితంగానే డయాలసిస్ సెంటర్

**-పృథ్వీరాజ్-అంబేద్కర్ యువజన సంఘం,అధ్యక్షులు**

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 23 (ప్రజా జ్యోతి):**




మఖ్తల్ నియోజక వర్గ పరిధిలోని డయాలసిస్ బాధితులు నారాయణ పేట, మహబూబ్ నగర్ వంటి పట్టణాలకు డయాలసిస్ చేసుకోవడానికి వెళ్లే క్రమంలో వారు,వారి కుటుంబ సభ్యులు పడుతున్న ఇబ్బందులను మానసిక కృంగుబాటును అర్థం చేసుకొని అంబేద్కర్ యువజన సంఘం మఖ్తల్ గా తక్షణమే తప్పకుండా మఖ్తల్ లో డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయాలనే ఓకే డిమాండ్ తో మఖ్తల్ తహసిల్దార్ కార్యాలయం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు పలుమార్లు మరియు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి గారికి వినతి పత్రాలు ఇవ్వడం, నిరసన కార్యక్రమాలు చేపట్టడం మొదలైన వాటి ద్వారా నిరంతరాయంగా దృష్టి పెడ్తూ పోరాటం చేయడం జరిగింది. అంబేద్కర్ యువజన సంఘం మఖ్తల్ ఆధ్వర్యంలోని బాధితుల న్యాయమైన నిరసనను పరిగణనలోకి తీసుకొని శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరితో పాటు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ గార్లుకు మఖ్తల్ మరియు ఆత్మకూరు లలో డయాలసిస్ సెంటర్స్ ఏర్పాటు చేసినందుకుగాను వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజలు వారికున్న సమస్యల పరిష్కారానికై ఐక్యంగా పోరాటం చేయడం ద్వారానే మాత్రమే పరిష్కారం అవుతాయని అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ ప్రజలకు పిలుపునిస్తున్నము.. అదే విధంగా ఇక మీదట కూడా మా అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ నియోజకవర్గ ప్రజా సమస్యల పై వాటి పరిష్కారానికై నిబద్ధతగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ అధ్యక్షులు పృథ్వీరాజ్, ఉపాధ్యక్షులు బండారి వెంకటేష్, అంబేద్కర్ యువజన సంఘం క్రియాశీలక సభ్యులు శ్రీహరి తేజ వర్ధన్, గొల్లపల్లి రాజు, రామచందర్, మాలెకట్టి శ్రీనివాసులు, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పక్షం పత్రిక 2025 క్యాలెండర్ ఆవిష్కరణ

**నర్వ మండలం ప్రజా జ్యోతి ,జనవరి - 23**



పత్రిక రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన ప్రతి పక్షం 2025 క్యాలెండర్ ను గురువారం నాడు స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నందు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసం చెన్నయ్య సాగర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అనతి కాలం లో ప్రతి పక్షం పత్రిక అందరికి అందుబాటులోకి వచ్చి పాఠకుల మన్ననలను పొందిందని,ఎప్పటికప్పుడు వార్తలను సేకరించి ప్రత్యేక జిల్లా అనుబందము,క్లిప్పింగ్స్ ఆన్లైన్ ద్వారా పంపుతూ ప్రజలకు,అధికారులకు దగ్గరైన్దని కొనియాడారు.ఈ కార్య క్రమంలో మల్లన్ కోటి శంకర్, కల్వాల్ మాజీ ఎంపిటీసి లు సుధాకర్ రెడ్డి,విజయ్,కాంగ్రెస్ నాయకులు వివేక వర్ధన్ రెడ్డి,బీసం రవి కుమార్, జగదీశ్వర్ రెడ్డి,ప్రతి పక్షం పత్రిక రిపోర్టర్ మ్యాతరి గోపాల్,జి అంజి,యస్ ఆంజనేయ రెడ్డి,జాలిం కుర్మన్న,ఖాజా,విజయ్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

- ప్రపంచం గర్వించదగ్గ నాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్
- నేతాజీ ఆశయ సాధనకు ప్రతి పౌరుడు పాటు పడాలి
- ఏబీవీపీ నగర అధ్యక్షులు అంజనేయ రెడ్డి

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 23 (ప్రజా జ్యోతి):**



ప్రముఖ భారత స్వాతంత్ర్య సమరయోధుడు, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాపు వెన్నులో వణుకు పుట్టించిన గొప్ప ధీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఏబీవీపీ మక్తల్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏబీవీపీ పూర్వ నాయకులు కొండయ్య ,రఘుప్రసన్న భట్, ప్రతాప్ రెడ్డి పాల్గొని నేతాజీ జయంతి సందర్భంగా నేతాజీ, స్వామి వివేకానంద ,భరతమాత చిత్రపటాలకు పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఏబీవీపీ మక్తల్ నగర అధ్యక్షులు అంజనేయ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రపంచానికే ఒక నూతన పోరాట పటిమ నేర్పించిన గొప్ప స్వాతంత్ర సమరయోధుడు, పరిపాలన దక్షుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. స్వాతంత్ర అనంతరం వారు జీవించి ఉన్నట్లయితే నేటి భారతదేశ స్వరూపం వేరేలా ఉండేదని అన్నారు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యమని విర్రవీగిన శత్రువుల వెన్నుల్లో వణుకు పుట్టించిన గొప్ప ధీశాలి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని జయంతి తప్ప వర్ధంతి లేని అమరవీరుడని అన్నారు. అలాంటి గొప్ప యోధుని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్క భారతీయుడు కృషి చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. 2025 జాతీయ సైనిక దినోత్సవం సందర్భంగా డొనేట్ బ్లడ్ సేవ్ లైఫ్ అని పిలుపునిచ్చిన నేషనల్ ఆర్మీ సైతం నాకు రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వాతంత్రాన్ని ఇస్తాను అని చెప్పిన నేతాజీ పిలుపును స్ఫూర్తివంతంగా తీసుకుని దేశానికి సేవ చేస్తున్నారని తెలియజేశారు. అలాంటి నేతాజీ జయంతి సందర్భంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం నిజంగా ఆనందంగా ఉందని రక్త దానం చేసిన ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామని అన్నారు. అనంతరం రక్తదానం చేసిన వారికి బ్లడ్ డొనేషన్ సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమంలోఏబీవీపీ వంశీ,వినయ్ , సందీప్ , నాని ,రాకేష్, ప్రతాప్ రెడ్డి , సుకన్యశేఖర్ , కుర్మయ్య ఆచార్య , రాజా గౌడ్ ,మహేష్ సాగర్ , విద్యార్థులు మరియు వివిధ క్షేత్రాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన సాంకేతికతను అందిపుచ్చుకుని మంచి ఫలితాలు సాధించాలి





-జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 23 (ప్రజా జ్యోతి):**

పదో తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధించేందుకు నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.గురువారం నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థినీ విద్యార్థులకు పదవ తరగతి పాఠాలు సులభంగా అర్థమయ్యేలా టూడీ, త్రీడీ యానిమేషన్, క్యూఆర్ కోడ్ కలిగిన డిజిటల్ స్టడి మెటీరియల్ ను మక్తల్ ఎమ్మెల్యే డా.వాకిటి శ్రీహరి సహకారంతో రూపొందించగా ఆ స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమానికి నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి, జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులుతో కలిసి స్టడీ మెటీరియల్ బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలలో పదవ తరగతి చదివే విద్యార్థినీ విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా రూపొందించిన స్టడీ మెటీరియల్స్ ను స్థానిక ఎమ్మెల్యే తన సొంత డబ్బులతో తయారు చేయడం ఎంతో గొప్ప విషయమని అన్నారు.నూతన సాంకేతికతో తయారుచేసిన స్టడీ మెటీరియల్ ను ప్రతీ విద్యార్థి ఉపయోగించుకుని పదో తరగతిలో మాంచి మార్కులు సాధించి, మెటీరియల్ అందించిన స్థానిక ఎమ్మెల్యేకు, తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి, చదివిన పాఠశాలకు, మరీ ముఖ్యంగా నారాయణపేట జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. గతేడాది పదో తరగతి ఫలితాల్లో జిల్లా ర్యాంకు రాష్ట్రంలోనే పదో



స్థానంలో నిలించిందని, ఈ సారి కూడా అన్ని ప్రభుత్వ పాఠశాలలలో వందకు వందశాతం ఉత్తీర్ణత సాధించి జిల్లా ర్యాంకును మరింత పై స్థాయికి పెంచాలని కలెక్టర్ సూచించారు. అయితే కార్యక్రమ అనంతరం స్థానిక ఎమ్మెల్యే పదో తరగతి విద్యార్థులకు భోజన వసతిని ఏర్పాటు చేశారు. అంతేకాకుండా స్వయంగా ఎమ్మెల్యేనే విద్యార్థులకు భోజనాన్ని వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంఈఓ అనిల్ గౌడ్, బి కే ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణా రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అన్ని మండలాల అధ్యక్షులు, ప్రభుత్వ పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

- కౌన్సిలర్ మంజుల రాఘవేందర్ గౌడ్



**కల్వకుర్తి, జనవరి 23(ప్రజా జ్యోతి):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా ఇందిరమ్మిన్లు రేషన్ కార్డుల జారీ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని కౌన్సిలర్ మంజుల రాఘవేందర్ గౌడ్ అన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని 12వ వార్డులో గ్రామసభ కౌన్సిలర్ మంజుల రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందుతాయని అందుకు అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు సహకారం అందించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మధు, బిజెపి జిల్లా నాయకులు రాఘవేందర్ గౌడ్, నాయకులు నూనె శ్రీను, యాదవ్, నాయకులు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం



**కల్వకుర్తి,జనవరి 23 (ప్రజాజ్యోతి):**

కల్వకుర్తి మండల పరిధిలోని తోటపల్లి గ్రామానికి చెందిన బంగారయ్య, మహేశ్,నాగమ్మ మరియు వెంకటాపురం గ్రామానికి చెందిన నాగరాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోయిన విషయం తెలుసుకున్న బిజెపి నేత జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు ధైర్య పడొద్దు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వారి వెంటబిజెపి మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్, బండేల రామచంద్ర రెడ్డి, కృష్ణ గౌడ్,దుర్గ ప్రసాద్,రాఘవేందర్ గౌడ్,సురేందర్,నర్సింహ మండ రాజిరెడ్డి భూత అధ్యక్షులు మట్ట మహేష్ గౌడు పి లింగారెడ్డి లడ్డు గౌడ సురేష్ శ్రీనివాస చారి లక్ష్మారెడ్డి ఎలికట్ట రవీందర్ రెడ్డి వెంకటాపూర్ నరసింహారెడ్డి రాంరెడ్డితదితరులు పాల్గొన్నారు.

# అధికార, ప్రతిపక్ష నాయకుల మధ్య వాగ్వాదం

**జహీరాబాద్, జనవరి 23( ప్రజా జ్యోతి న్యూస్ )**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలం రురాసంగం గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో అధికార, ప్రతిపక్ష పార్టీ నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. జీర్లపల్లిలో సంక్షేమ పథకాలు అనర్హులకు కేటా యించారని గ్రామస్తులు ఆందోళనకు దిగారు. గందరగోళ పరిస్థితులతో చాలాసేపు సభను అధికారులు నిలిపి వేశారు. అర్హులకు న్యాయం చేస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో మళ్లీ సభలు మొదలయ్యాయి.

## అర్హులైన ఒక్క లబ్ధి దారుడు కూడా మిస్ కావద్దు అడిషనల్ కలెక్టర్ విజయేంద్ర ప్రతాప్



జడ్చర్ల : జనవరి 23 (ప్రజా జ్యోతి)

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గ్రామ వార్డు సభలు నిర్వహించి రేషన్ కార్డు ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా పథకాల అమలుకు అర్హులైన లబ్ధిదారుల నుండి అప్లికేషన్ల స్వీకరణ చేయడం జరుగుతుందని ఇందులో అర్హులైన ఏ ఒక్క లబ్ధిదారులు కూడా మిస్ కాకుండా అధికారులు చూడాలని మహబూబ్ నగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేంద్ర ప్రతాప్ అన్నారు బుధవారం జడ్చర్ల మున్సిపాలిటీలోని తొమ్మిదవ వార్డులో నిర్వహిస్తున్న వార్డు సభ కు అడిషనల్ కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజమైన పేదలకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రతి ఒక్కరి ఫిర్యాదును స్వీకరించి లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు మంజూరు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి 9వ వార్డు కౌన్సిలర్ చైతన్య చౌహాన్ వార్డు సభ సభ్యులు బెన్నీ గోపాల్ శేఖర్ నీలవేణి కిషన్ మహేష్ వెంకటేష్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు ఈ వార్డు సభలో 2005 కొత్త రేషన్ల కార్ కొరకు దరఖాస్తులు 113 మంది ఇందిరమ్మండ్ల కొరకు దరఖాస్తు చేసుకున్నారని కౌన్సిలర్ చైతన్య చౌహాన్ తెలిపారు.

## పంచాయతీ కార్యదర్శిని మార్చాలి

**– జిల్లా అదనపు కలెక్టర్ ముందు ఆందోళన**



కొల్చారం (ప్రజాజ్యోతి)

పంచాయతీ కార్యదర్శి మార్చాలంటూ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ఎదుట ప్రజాపాలన గ్రామసభలో ప్రజలు ఆయన తో వాగ్వాదానికి దిగారు. జిల్లాలోని కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామంలో గురువారం ప్రజాపాలన కార్యక్రమం తహసిల్దార్ గఫర్ మియా అధ్యక్షతన నిర్వహించారు.ఈ సభకు అదనపు కలెక్టర్ నగేష్ ముఖ్యఅతిథిగా హాజరై రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా ,రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు ,తదితర పథకాల గురించి వివరించారు .ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన లబ్ధిదారుల పేర్లను తహసిల్దార్ చదువుతుండగా ఇండ్లు ఉన్న వారికే ఇండ్లు మంజూరు కావడంతో అర్హులైన నిరుపేదలకు సంబంధించిన పేర్లు లిస్టులో లేకపోవడంతో ఆగ్రహానికి గురైనా ప్రజలు లంచాలు తీసుకొని పంచాయతీ కార్యదర్శి మౌనిక అట్టి పేర్లను ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన జాబితాలో చేర్చారని ఆరోపించారు. అర్హులైన వారు అసహనం వ్యక్తం చేస్తూ పంచాయతీ కార్యదర్శిని మార్చాలంటూ అదనపు కలెక్టర్ నగేష్ తో వాగ్వాదానికి దిగారు. గొడవకు కారణమైన పంచాయతీ కార్యదర్శి పై జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అసహనం వ్యక్తం చేశారు. తదనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన వారందరికీ కూడా విడతల వారిగా ఇండ్లు మంజూరు అవుతాయని ఆయన అన్నారు.

# భూమి లేని పేదలందరిని అర్హులుగా గుర్తించాలి

**– దుష్ప్రచారాలను నమ్మవద్దు**

**– రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**



వనపర్తి, జనవరి 23 (ప్రజా జ్యోతి):

గణతంత్ర దినోత్సవం సందర్భంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో సెంటు భూమి లేని పేదలందరిని అర్హులుగా గుర్తించాలని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. గురువారం మధ్యాహ్నం పాన్గల్ మండలం గ్రామ సభలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లాబ్ధిదారునికి అందాలని సూచించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పై అధికారులతో మాట్లాడుతూ కొంతమంది కూలీలు ఎక్కువ కూలీ వస్తుందని ఉపాధి హామీ పనిలో కాకుండా బయట పనికి పోవచ్చుని అంతమాత్రాన వారిని అనర్హులుగా చెప్పలేమని చెప్పారు. అందువల్ల ఉపాధి హామీలో కూలీ, జాబ్ కార్డుకు సంబంధం లేకుండా సెంటు భూమి లేని కూలీ లకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అర్హులుగా గుర్తించాలని ఆదేశించారు. బయట ఎవరో చెప్పే మాటలు, దుష్ప్రచారాలను నమ్మవద్దని, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ మంజూరు చేయడం జరుగుతుందనీ తెలియజేశారు. పిల్లలకు బాగా చదివించాలని, ప్రభుత్వ పాఠశాలల్లోనే మంచి వసతులు, నాణ్యమైన విద్యా అందించడం జరుగుతుంది కాబట్టి ప్రైవేట్ పాఠశాలలకు పంపించి డబ్బులు వృధా చేసుకోవద్దని సూచించారు. పౌష్టికాహారంతో పాటు కనీస వ్యాయామం చేసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అనంతరం 61 మంది కళ్యాణ లక్ష్మీ, 2 శాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులు అందరినీ గుర్తించడమే గ్రామ సభ ముఖ్య ఉద్దేశ్యమని, గ్రామ సభ అనేది చాలా బలమైన వేదిక అని దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాన్ గల్ గ్రామంలో ఇటీవల చేసిన రైతు రుణమాఫీ లో 658 మంది రైతులకు 5.30 కోట్ల రుణమాఫీ జరిగినట్లు తెలిపారు. రైతు భరోసా కింద 25 ఎకరాల భూమిని వ్యవసాయ యోగ్యత లేని భూమి గా గుర్తించినట్లు తెలియజేశారు. ఆర్డీఓ సుబ్రమణ్యం, ప్రత్యేక అధికారి ఉమాదేవి, తహసిల్దార్, ఎంపీడీఓ, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# సమాజంలో పత్రిక రంగానికి వేల కట్టలేం

**– అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు**

**– ఘనంగా ప్రజా జ్యోతి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ**



నాగర్ కర్నూల్ జనవరి 23 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

సమాజంలో ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి సమస్యలు పరిష్కరించే దిశగా వారధిగా నిలుస్తున్న పత్రికా రంగానికి వేల కట్టలేమని అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన ప్రజా జ్యోతి దినపత్రిక 2025 క్యాలెండర్ను అచ్చంపేట పట్టణ కేంద్రంలోని మున్సిపల్ చైర్మన్ చాంబర్లో అచ్చంపేట కమిషనర్ వి శ్యాంసుందర్, ప్రజా జ్యోతి దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాపర్ సయ్యద్ షఫీ, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ప్రజా జ్యోతి దినపత్రిక నూతన క్యాలెండర్ల ఆవిష్కరణ చేశారు. అనంతరం అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు మాట్లాడుతూ సమాజంలో పత్రికా రంగానికి ప్రత్యేక గుర్తింపు తో పాటు గౌరవం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. అదేవిధంగా సమాజంలో ఉన్న సమస్యలను వెలికి తీసి పరిష్కరించే దిశగా పత్రికా రంగాలు పనిచేస్తాయని ఆయన అన్నారు. సమాజంలో పత్రికా రంగానికి స్వేచ్ఛగా పనిచేసే విధంగా అందరూ సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. అదేవిధంగా ప్రజల పక్షాన సమస్యలు పరిష్కరించే దిశగా పత్రిక రంగాలు కథనాలు రాయాలని ఆయన వివరించారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ వి శ్యాంసుందర్, కాంగ్రెస్ నాయకులు మౌయిజ్, కపిలవాయి శేఖర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**–జడ్చర్ల మండలం చిట్టబోయినపల్లి గ్రామ సభలో మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



జడ్చర్ల జనవరి 23 (ప్రజా జ్యోతి)

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందచేయనున్నట్లు కలెక్టర్ విజయేందిర బోయి వెల్లడించారు. ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల పై గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు జడ్చర్ల మండలం చిట్టబోయిన పల్లి గురువారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలలో కలెక్టర్ పాల్గొన్నారు. ఆయా పథకాల కింద దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు దారుల గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు.ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులకు పేర్లు లేని వారు, దరఖాస్తు చేయని అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.గ్రామ సభ లో చదివిన జాబితాలు దరఖాస్తు దారుల జాబితా మాత్రమే నని, తుది జాబితా కాదని స్పష్టం చేశారు.అర్హులైన వారు జాబితా లో పేరు లేని వారు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి అర్హులైన వారికి మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.ఎవ్వరూ ఆందోళన చెందనవసరం లేదని వివరించారు.గ్రామ సభలో దరఖాస్తులు స్వీకరించారు.ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలుపాలని కోరారు.సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, .రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు తదితర పథకాల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి, అర్హులందరికీ లబ్ది చేకూరుస్తామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమం లో తహశీల్దార్ బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఒక్క పేదవాడికి అన్యాయం జరిగినా సహించేది లేదు

**-అర్హత కలిగిన వాళ్ళందరికీ ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు రావాల్సిందే**

**-జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి**

జడ్చర్ల జనవరి 23 (ప్రజాజ్యోతి)




ఇందిర మైండ్లు రేషన్ కార్డుల మంజూరు లో ఏ ఒక్క పేదవాడికి అన్యాయం జరిగిన తాను సహించేది లేదని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ఇండ్లు రేషన్ కార్డులు మంజూరయ్యేలా చూసుకోవాల్సిన బాధ్యత ఇందిరమ్మ కమిటీ సభ్యులు అధికారులదేనని స్పష్టం చేశారు ప్రజా పాలనలో భాగంగా గురువారం జడ్చర్ల మండలంలోని నతురుల్లాబాద్ మల్లె బోయినపల్లి మున్సిపాలిటీలోని నిమ్మబావిగడ్డ తదితర ప్రాంతాల్లో జరిగిన గ్రామసభ వార్డు సభలో ఎమ్మెల్యే అనురుద్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఇప్పటికి కూడా గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో పెంకుటిల్లు రేకుల ఇల్లు గుడిసెలు కనిపిస్తున్నాయని వీరులో కొంత మంది ఇల్లు లేకపోగా మరి కొంత మందికి రేషన్ కార్డులు లేవని ఇంకొంతమందికి ఇల్లు రేషన్ కార్డులు రెండు కూడా లేవని తెలిపారు ప్రస్తుతం ఇలాంటి వారందరికీ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు ఇల్లు లేని పేద కుటుంబాలకు ఇంటి పట్టాలు ఇవ్వడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డును కూడా అందించాలన్నారు రేషన్ కార్డులు కేవలం బియ్యం తీసుకోవడానికి మాత్రమే కాకుండా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల్లో లబ్ధి పొందడానికి ప్రతిపాదికగా ఉంటుందని గుర్తు చేశారు ఈ కారణంగానే అర్హత కలిగిన పేద కుటుంబాలకు రేషన్ కార్డులు రాకపోతే వారు అన్ని విధాల నష్టపోయే అవకాశం ఉంటుందని అందుకే అర్హత కలిగిన పేదలలో ఏ ఒక్కరికి కార్డు రాకపోయినా తాను సహించని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామాల నాయకులు గ్రామసభలో ముందుండి అర్హత కలిగిన వారందరి పేర్లు జాబితాలో రాయించాలని రాజకీయ కారణాలు వ్యక్తిగత విభేదాల కారణంగా అర్హత కలిగిన పేదలకు అన్యాయం జరగకూడదని హితవు చెప్పారు రాజకీయ విభేదాలు ఉంటే వాటిని ఎన్నికల సమయంలోనే చూసుకోవాలి తప్ప తక్షేమానికి ముడి పెట్టకూడదన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ బ్రహ్మం గౌడ్ జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి కౌన్సిలర్ రహీం కాంగ్రెస్ నాయకులు మీనాజుద్దీన్ ఖాజా ఆలీముద్దీన్ మహమ్మద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇస్తాం

**- నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి.**

నారాయణఖేడ్:




అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామ పంచాయతీ లో గురువారం ప్రజా పాలనలో భాగంగా గ్రామసభ కార్యక్రమంలో పాల్గొన శాసనసభ్యులు .అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్క పథకమందే విధంగా మ ప్రభుత్వం మరియు నేను కృషి చేస్తానని అన్నారు . పది సంవత్సరాల నుండి ఏ ఒక్కరికి కూడా కొత్త రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదు గత ప్రభుత్వం కానీ మా ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే కొత్త రేషన్ కార్డులను జారీ చేయడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు వంటి పథకాలను ప్రజలకు అందివ్వడం జరుగుతుందని అని అన్నారు. ఈ పథకాలను త్వరలోనే అమలు చేయబోతున్నామని అన్నారు. గ్రామాలలో ప్రజలకు ఎలాంటి అవసరం ఉన్న నా దృష్టికి తీసుకొని రావాలని ప్రజలను కోరుతున్నాం అని అన్నారు. ప్రజా పాలన అనేది నిరంతర ప్రక్రియ కాబట్టి ఎవరు కూడా ఆందోళన చేద్దాం చెందవద్దని కోరారు, సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగిస్తామని, ఎక్కడైనా సమస్య వస్తే తన దృష్టికి తేవాలని తెలిపారు. అనంతరం గ్రామం లోని అంగన్వాడి కేంద్రం లో తానికిచేయడం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మార్వో భాస్కర్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, గ్రామ అధికారులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రమేష్ చౌహాన్, పండరి రెడ్డి,మాణిక్యం, గిరిధర్ చౌహాన్, శివ రెడ్డి, నగా భూషణ్ రెడ్డి, అనంతసాగర్ గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొంటున్నారు.

# ప్రజాపరిపాలన ను సద్వినియోగం చేసుకోవాలి

**- పేర్లు లేని లబ్దిదారులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దు**

**- జిల్లా అధికారులను ఆదేశించిన మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్**

మెదక్ (ప్రజాజ్యోతి)



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపరిపాలన కార్యక్రమానికి తిరిగి గత రెండు రోజుల నుండి నిర్వహిస్తున్న విషయం అందరికి తెలిసిందేనని... ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక నిర్వహించిన ప్రజాపరిపాలన లో నమోదు చేసుకున్న లబ్దిదారుల పేర్లు లీస్టులో రాకపోతే ఎవరు కూడా ఆందోళన చెందవద్దని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ లబ్దిదారులకు తెలియజేశారు. గురువారం మెదక్ లో పర్యటించిన ఎమ్మెల్యే పట్టణంలోని పలు వార్డుల్లో లబ్దిదారులతో ముఖాముఖిగా మాట్లాడడమే కాకుండా వారి వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ రేషన్ కార్డు ప్రక్రియ అనేది నిరంతరం కొనసాగుతుందని, రేషన్ కార్డు దాని కోసం ఎవరు కూడా ఆందోళన చెందవద్దని ఆయన సూచించారు. లబ్దిదారులు పొందే పథకాల్లో జాప్యం ఉండకుండా అధికారులు చొరవ చూసుకోవాలని ఆయన ఆదేశించారు. అంతే కాకుండా ప్రజాపరిపాలన కోసం వచ్చే లబ్దిదారులకు అన్ని విధాలుగా వసతులను ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులకు ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ఆదేశించారు. అనంతరం ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను ఏవిధంగా రిజిష్టర్ లో నమోదు చేస్తున్నారన్న విషయాన్ని పరిశీలించారు.

## పార్టీలకు అతీతంగా పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలి

**- ఎమ్మెల్యే కొణింటి మాణిక్ రావు**




జహీరాబాద్, జనవరి 23( ప్రజా జ్యోతి న్యూస్ )

ఝరసంఘం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 4 పథకాల అమలు కోసం నిర్వహించిన గ్రామ సభ కార్య క్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా పేదల oదరికీ ప్రభుత్వ పథకాలు అందించాలని రాజకీయాలకు అతీతంగా పథకాలకు లబ్దిదారుల ఎంపిక జరపాలని, ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు అంద జేయాలని, పథకా లకు గతంలో దరఖాస్తు చేసుకోని వారికి, దరఖాస్తు చేసుకున్నా పేరు రాని వారికి మళ్లీ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని. ప్రతి దరఖాస్తునూ క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అంద జేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మాజి ఎంపీపీ బొగ్గుల సంగమేశ్వర్ మాజి సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు బొగ్గుల జగదీశ్వర్, పట్టణ అధ్యక్షులు ఎజాస్ బాబా, నాగన్న పటేల్, విలాస్, సంగన్నా, బలరాజ్, ఫయాజ్, అతీక్, అజర్ ఉద్దీన్, సద్దాం, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు



జహీరాబాద్, జనవరి 23( ప్రజా జ్యోతి న్యూస్ )

ఝరాసంఘం మండలం తుమ్మన్ పల్లి గ్రామానికి చెందిన హన్మంత్ రెడ్డికి రూ.60, 000 ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదల అయిన చెక్కులను శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు, మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం చేతుల మీదుగా గురువారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పీటీసీ పండరినాత్, మాజీ ఎంపీపీ బొగ్గుల సంగమేశ్వర్, మాజీ సర్పంచ్, ఫోరమ్ అధ్యక్షులు బొగ్గుల జగదీశ్వర్, పట్టణ అధ్యక్షులు ఈజాస్ బాబా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన గ్రామ సభలలో పాల్గొన్న ఐజిపి మరియు ఎస్పీ

బొంరాస్ పెట్ /దుద్యాల జనవరి 23 (ప్రజా జ్యోతి):



తెలంగాణ రాష్ట్ర గౌరవ డిజిపి శ్రీ డాక్టర్ జితేందర్ గారి ఆదేశాల మేరకు ఈ రోజు మల్టీ జోన్ -2 IGP శ్రీ .సత్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన లో దుద్యాల మండలం లోని హకీంపేట్ గ్రామ సభలో మరియు ఎస్పీ సత్యనారాయణ బొంరాస్ పేట్ మండలం లోని తుంకి మెట్ల గ్రామ సభ పాల్గొనడం జరిగింది. మరియు ఆయన మండల అధికారులు మరియు గ్రామ ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్యం సిద్ధించడంలో సుభాష్ చంద్రబోస్ పాత్ర కీలకం



కొల్చారం (ప్రజాజ్యోతి )

దేశ స్వాతంత్ర్యం సిద్ధించడంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ కీలకపాత్ర పోషించారని మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గడ్డమీది నర్సింలు పేర్కొన్నారు. నేతాజీ జయంతి సందర్భంగా గురువారం మండలంలోని పోతంశెట్టిపల్లి చౌరస్తాలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగానే ఆయన మాట్లాడుతూనేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర్య సమరయోధుడు. ఒకవైపు గాంధీజీ మొదలైన నాయకులందరూ అహింసావాదం తోనే స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తే బోస్ మాత్రం సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి, అది ఆచరణలో పెట్టిన వాడు. ఇతని మరణం ఇప్పటికీ ఒక రహస్యంగా మిగిలిపోయిందని అన్నారు. కార్యక్రమంలో సిద్దిరాములు, శ్రీను, సుధాకర్, మహేష్, సత్య నారాయణ, పోచయ్య, దుర్గేష్, ప్రవీణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రేగోడు లో ప్రజాపాలన



ప్రజా జ్యోతి జనవరి 23:

రేగోడ్ గ్రామ సభ లో ప్రత్యేక అధికారి విట్టల్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన గ్రామ సభ లో ఎలాంటి అపోహలకు తావులేకుండా లబ్దిదారులకు అర్థం అయ్యేలా నాలుగు పథకాలలో అర్హులైన వారి పేర్లు చదివి వినిపించారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఓ విట్టల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టుతున్నా పథకాలు వర్తిస్తాయని, రేషన్ కార్డ్, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ భరోసా, ఆత్మీయ భరోసా పలు సంక్షేమ పథకాలు వస్తాయని పేర్కొన్నారు. లబ్ధిదారుల పేర్లు లిస్ట్‌లో రాకపోతే ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు హెల్ప్ డెస్క్ ప్రత్యేక కౌంటర్ ఉంటుంది అని అక్కడ కూడా దరఖాస్తు చేసు కోవచ్చని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిరోజ్ ఖాన్ పీసీసీ సభ్యులు మున్నూరు కిషన్ నాయకులు మాజీ ఎంపీటీసీ మన్నే నరేందర్ పోలీస్ కృష్ణ చోటు మియా శ్యామ్ రావు కులకర్ణి పిఏసిఎస్ వైస్ చైర్మన్ రాధా కిషన్ మల్లికార్జున్ శివకుమార్ డైరెక్టర్ శ్రీధర్ గుప్తా ఫాజిల్ పంచాయతీ సెక్రెటరీ తరుణ్ ఏఈఓ భూలక్ష్మి చిదిరి కృష్ణ మాజీ ఎంపిటిసి గొల్ల నరసింహులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలు చిరస్మరణీయం...

**- విహెచ్ పి రాష్ట్ర సహా సంపర్క్ ప్రముఖ రామ్ రెడ్డి....**

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి

స్వాతంత్ర సంగ్రామంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేసిన సేవలు చిరస్మరణీయమని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సహ సంపర్క ప్రముఖ రామ్ రెడ్డి అన్నారు.. గురువారం నేతాజీ జయంతి పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని పేటలోని నేతాజీ విగ్రహానికి మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.. మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్..శిశు మందిర్ ప్రబంధకారిని సభ్యులు తదితరులు.. పూలమాలలు వేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామ ఉద్యమంలో దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోయ్యాయన్నారు.. భారతదేశ స్వాతంత్రం కోసం నేతాజీ ఆజాద్ హిందూ ఫౌజ్ సంస్థను ఏర్పాటు చేసి దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన మహనీయుడని కొనియాడారు..ప్రస్తుత యువత విద్యార్థులు ఆయన సూచించిన మార్గంలో పయనించాలన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ



జంగం శ్రీనివాస్.. మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్.. శిశు మందిర్ ప్రబంధ గారిని సభ్యులు జంగం రాఘవులు.. బొడ్డ ప్రకాశం.. ప్రధానాచార్యులు వీరప్ప.. ఆర్ఎస్ఎస్ బాధ్యులు జైహింద్ రెడ్డి.. సీతారామారావు.. రవి వర్మ.. బొగుడాల కృష్ణ.. విద్యార్థులు పాల్గొన్నారు.. ఆర్ వి ఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పేటలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పేట ఎస్ఐ శంకర్.. ఆర్ వి ఎస్ అధ్యక్షులు గంగారెడ్డి. గాండ్ల సంగమేశ్వర్. హరికిషన్.. నరసింహ చారి.. సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు....

## తండ్రి ఆశయ సాధన కోసమే జాబ్ మేళా టిఎస్ ఐడిసి మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్





**- 500 యువకులకు ఉద్యోగాలు జాబ్ మేళాక విశేష స్పందన**

**- 110 కంపెనీల హెచ్ఆర్లు**

**జహీరాబాద్, జనవరి 23( ప్రజా జ్యోతి న్యూస్ )**

తన తండ్రి మాజీ మంత్రి మహమ్మద్ ఫరీదోద్దీన్ ఆశయ సాధన కోసమే మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేయడం జరిగిందని మాజీ టీఎస్ ఐడిసి చైర్మన్ మహమ్మద్ తన్వీర్ అన్నారు. గురువారం జహీరాబాద్ పట్టణంలోని ఫ్రెండ్స్ కల్యాణ మండపంలో మహమ్మద్ ఫరీదోద్దీన్ మెమోరియల్ మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని తన సోదరి డాక్టర్ ఆపియా తంజీంతో కలిసిప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తన తండ్రి కుటుంబ సభ్యులతో కలిసి కూర్చున్నప్పుడు ఒకే మాట చెప్పేవారు తన చుట్టుపక్కల ఉన్నటు వంటి వారు కూడా సుఖసంతోషాలతో ఉండేటట్లు చూసుకోవాలని తన నియోజకవర్గంలోని యువతి యువకులకు ఉద్యోగాలు కల్పించి వారికి ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని సూచించే వారని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసమే మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ జాబ్ మేళాకు మార్మూల ప్రాంతమైనటువంటి జహీరాబాద్ పట్టణానికి రాష్ట్ర నలు మూలల నుండి వివిధ పరిశ్రమల నిర్వా హకులు వారి యొక్క హెచ్ఆర్ సిబ్బందిని పంపించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. జహీరాబాద్ ప్రజలకు నిరుద్యోగులకు చక్కటి సదవకాశం కల్పించాలన్న లక్ష్యంతో తన తండ్రి అభిమానులు ఎంతోమంది ఈ జాబ్ మేళా దిగ్విజయం చేసేందుకు రాత్రింబవళ్లు కష్టపడ్డారని అన్నారు. ఈ జాబ్ మేళాలో మొత్తం 110 పరిశ్రమల నిర్వాహకులు 600 పై మంది యువకులకు ఉద్యోగాల కోసం ఎంపిక చేసుకోవడం జరిగిందని అన్నారు. ఇందు లో 360 మంది యువకులకు స్పాట్లోనే నియామక పత్రాలను అందజేయడం జరిగిందని అన్నారు. మిగతా వారికి వివిధ కంపెనీలు వారం రోజులు లోపట నియామక పత్రాలను అందజేయ నున్నట్లు తెలిపారు.

## కుల్కచర్ల గ్రామ పంచాయతీలో విజయవంతమైన గ్రామసభ పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

కుల్కచర్ల మండలం జనవరి 23 ప్రజాజ్యోతి

కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు ముందుంటుందని పరిగి శాసనసభ్యులు టి రామ్మోహన్ రెడ్డి అన్నారు గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూలిప్రజా పాలన లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అనుగుణంగా ఆరు గ్యారెంటీలను పూర్తి చేయడానికి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను హామీలను మరికొద్ది రోజుల్లో పూర్తి చేసే విధంగా ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతుందని ఆయన అన్నారు ఈ సందర్భంగా లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది ఇల్లు లేని పేదలకు కుల్కచర్ల మండలంలో అర్హులను గుర్తించి అందరికీ సొంత ఇంటి కలను నెరవేర్చే విధంగా నాయకులు పనిచేస్తారని అన్నారు కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒక్క నాయకుడు పేదల కోసమే పనిచేస్తారని పేదలకు లబ్ధి చేకూరడం కొరకు ఆర్నిశలు కృషి చేస్తారని తెలిపారు త్వరలో అందరికీ కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు విద్యుత్ ఉచితం గురించి 200 యూనిట్ల వరకు ఉచితమైన



విద్యుత్ సరఫరా నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు బోలసని భీంరెడ్డి పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు బ్లాక్ బి అధ్యక్షుడు కర్ర భరత్ కుమార్, ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, యువ నాయకుడు కుమ్మరి స్వామి వేపూరి రాజేందర్ మాజీ ఎంపిటిసి చెలిమిల ఆనందం మాజీ ఎంపీపీ ఆంజనేయులు గౌడ్ జలీల్ పాషా మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు

# కారు ఢీకొని వ్యక్తి మృతి, ఒకరికి గాయాలు

పరిగి, జనవరి 23 (ప్రజాజ్యోతి):

పొలానికి ఎరువులు, పురుగు మందు తోసుకొస్తానని ద్విచక్ర వాహనం పై వెళ్లిన రైతు వెనక వైపు నుండి కారు ఢీ కొనడంతో మృత్యువు వాత లో పడ్డాడు. వికారాబాద్ జిల్లా పరిగి మండలం పోల్కంపల్లి గ్రామానికి చెందిన రైతు బాయికాడి చిన్న బుచ్చయ్య (68) అదే గ్రహానికి చెంది గణపురం శ్రీనివాస్ చెందిన ద్విచక్ర వాహనం పై గురువారం పరిగి బయలుదేరారు. పరిగి సమీపం రాగానే హైదరాబాద్ రోడ్డు లోని ఇండియన్ పెట్రోల్ పంపు దగ్గర పెట్రోల్ వేయించడానికి తమ ద్విచక్ర వాహనం ఇండికేటర్ వేసి మలుపుగా వెనక వైపు నుండి మారుతి కారు వేగంగా వచ్చి ఇండికేటర్ ఢీకొనడం బాయికాడి చిన్న బుచ్చయ్య కు తలకు తీవ్ర గాయాలు శ్రీనివాస్ కు తలకు చేతులకు గాయాలయ్యాయి. ఈ విషయం గణపురం శ్రీనివాస్ చిన్న బుచ్చయ్య కొడుకైన బి. శ్రీశైలం కు ఫోన్ చేసి తెలుపగా వారు తక్షణమే అక్కడికి వచ్చి 108 సమాచారం అందించగా క్షతగాత్రులను వెంటనే వికారాబాద్ లోని ఈష హాస్పిటల్ కు తరలించారు. తలకు తీవ్ర గాయమైన బాయికాడి చిన్న బుచ్చయ్య





చికిత్స పొందుతూ మధ్యాహ్నం మృతిచెందాడు. శ్రీనివాస్ చికిత్స పొందుతున్నాడు. మృతుడి కొడుకు బి. శ్రీశైలం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు.

# విద్యార్థుల ఆరోగ్యం,పరిశుభ్రత అత్యంత కీలకం





**-విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలి**
**-అదనపు కలెక్టర్ దేవ సహాయం**

నాగర్ కర్నూల్, జనవరి 23 ప్రజా జ్యోతి

గురుకుల పాఠశాలలలో విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత అత్యంత కీలకమని జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం అన్నారు.గురువారం రాత్రి బిజినపల్లి మండల పరిధిలోని సాంఘిక గురుకుల సంక్షేమ వసతి గృహాన్ని జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వండిన భోజనాన్ని ఆయన పరిశీలించి టీచర్స్ మెస్ కమిటీ తో భోజనం ఎలా ఉందో అరా తీశారు.బియ్యాన్ని పరిశీలించి బియ్యం స్టాక్ రిజిస్టర్ను పరిశీలించి వచ్చే బియ్యాన్ని ఒకరోజు ముందే శుభ్రం చేసుకుని సిద్ధంగా ఉంచుకోవాలని ఏజెన్సీకి సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ విద్యార్థులతో ముచ్చటిస్తూ భవిష్యత్తులో ఏం కావాలనుకుంటున్నారు,మీ ఆశయం ఏమిటని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పదవ తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్ ను పరిశీలించి గురుకుల పాఠశాలలలో ఏమైనా సమస్యలుంటే నివేదిక ఇవ్వాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు.పాఠశాలలో చదువులు వసతులు సమస్యలు తదితర అంశాలను పరిశీలించారు. గురుకుల పాఠశాలలలో పరిశుభ్రత పై అధిక ప్రధానత ఇవ్వాలని విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత అత్యంత కీలకమని ప్రభుత్వం ప్రకటించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని అన్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి పాఠశాలలోనే రాత్రి బస చేసారు.

# మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవు

**- ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి**
**- జిల్లా రోడ్డు రవాణా అధికారి శాఖ మానస**

వనపర్తి, జనవరి 23 (ప్రజా జ్యోతి):

వాహనదారులు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ ను తప్పకుండా పాటించాలని, మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవనీ జిల్లా రోడ్డు రవాణా శాఖ అధికారి మానస అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా గురువారం డి టి ఓ కార్యాలయం ప్రాంగణంలో రోడ్డు భద్రతా నియమాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిటిఓ మానస మాట్లాడుతూ.. వాహనదారులు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ ను తప్పకుండా పాటించాలని సూచించారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ప్రమాదంలో గాయపడిన లేదా మరణించిన కుటుంబంలో ప్రతి ఒక్కరు బాధపడాల్సి వస్తుందని ఆమె తెలిపారు. మైనర్లు త్రిబుల్ రైడింగ్ లో ఎన్నో ప్రమాదాలకు గురై కాళ్లు చేతులు విరిగిపోయిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. తమ మీదే ఆధారపడ్డ కుటుంబానికి అండగా ఉండాలని, ప్రతి ఒక్కరు రోడ్డు



భద్రత నియమాలను పాటించాలని ఈ సందర్భంగా వాహనదారులను ఉద్దేశించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎ ఓ సాబేరు భాను, ఎంవిఐ జె సైదులు కానిస్టేబుల్ సంతోష్, క్లర్కులు కార్తికేయ ఇందిరమ్మ, హొంగార్డులు వెంకటేష్, శ్రీనివాసులు, డాటా ఎంట్రీ ఆపరేటర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగులు అందజేసిన సంఘర్ష ఎంపవర్మెంట్ ఫౌండేషన్



సిర్గాపూర్ 23(ప్రజాజ్యోతి):

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కిషన్ నాయక్ తండాలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సంఘర్ష ఎంపవర్మెంట్ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు స్కూల్ బ్యాగులను అందజేశారు. సంఘర్ష ఫౌండేషన్ వారికి గ్రామస్థులు శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. మా తరపున విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎలాంటి సందేహాలైన వాటిని నెరవేరుస్తామని అన్నారు. అలాగే విద్యార్థులు కూడా వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ముందుకు సాగాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘర్ష ఎంపవర్ మెంట్ ఫౌండేషన్ పెద్దలు కిషన్ నాయక్ తండా ఉపాధ్యాయురాలు సునీత, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## భువన్ క్రికెట్ పోటీలో గెలుపొందిన ఉద్బల్ టీం







జహీరాబాద్, జనవరి 23( ప్రజా జ్యోతి న్యూస్ )

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం సత్వార్ గ్రామంలో జరుగు తున్న భువన్ క్రికెట్ టవర్నమెంట్ లో ఉద్బల్ మ్యాచ్ ఫైనల్ లో గెలిపొందింది.ఉద్బల్ మరియు సత్వార్ జట్ల మధ్య జరిగిన పోటీలో మొదట బాటింగ్ చేసిన ఉద్బల్ జట్టు నిర్దారిత 10 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 85 పరుగులు చేసింది. 86 పరుగుల లక్ష్యంతో బరిలో దిగిన సత్వార్ జట్టు నిర్దారిత 10 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 76 పరుగులు మాత్రమే చేసింది. దింతో ఉద్బల్ జట్టు 9 పరుగులతో విజయం సాధించింది. ఈ క్రికెట్ టవర్నమెంట్ బైండ్ల నర్సిములు ఆధ్వర్యంలో నిర్వాహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిరాగ్ పల్లి ఎస్ ఐ రాజేందర్ రెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులను అంద జేశారు. ఫైనల్ లో గెలుపొందిన ఉద్బల్ టీం కు 25,000 వేలు, రనర్ గా నిలిచిన గా సత్వార్ టీంకు 15,000 వేల రూపాయ లు ఎస్ఐ అందజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ మాజీ సర్పంచ్ చెంద్రశేఖర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బుచ్చనెల్లి మాజీ మాణిక్ రెడ్డి, తీన్మార్ మల్లన్న టీం జహీరాబాద్ ఇంచార్జ్ నర్సిములు పాల్గొన్నారు.

## భారత సైన్యాధినేతకు ఘన నివాళులు

**-నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆదర్శనీయుడు**

**-నేతాజీ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు సొంబూరి సోమశేఖర్**

**తాండూర్ జనవరి 23 ప్రజాజ్యోతి:**



భారతదేశ స్వాతంత్రం అనంతరం దేశానికి దిశ నిర్దేశం చేసేందుకు ఏర్పరిచిన సైన్యం దేశ చరిత్రలోనే మరువు రానిదశ అన్నారు. భారత దేశానికి సైన్యాన్ని ఏర్పరిచిన సైన్యాధిపతి సుభాష్ చంద్రబోస్ నేటి తరానికి ఆదర్శనీయుడు అన్నారు. దేశానికి చేసిన ఆయన త్యాగం మరువలేనిదని కొనియాడారు. నేతాజీ కలలు కన్న భారతదేశం కోసం నేటి యువత నిజం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇంకా ఎన్నో అసమనతలు వివక్షలు మతం పేరుతో జాతి పేరుతో మనుషుల్ని విడదీసే పాలకుల రాజ్యం నశించి పోవాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో కోటం సిద్ధు, ఘనపూర్ శంకర్, కోటం రాజశేఖర్, ఆర్ విజయ్ కుమార్, రాజశేఖర్, సందీప్, గౌరీ శంకర్,సతీష్ తదితరులు ఉన్నారు.

## మానసిక వికలాంగుల పట్ల సహృద్భావంతో మెలగాలి

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్ బాబు**







**నాగర్ కర్నూల్, జనవరి 23 ప్రజా జ్యోతి**

మానసిక వికలాంగుల పట్ల సహృద్భావంతో మెలగాలని జిల్లా న్యాయమూర్తి డి.రాజేష్ బాబు అన్నారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశాను సారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ నాగర్కర్నూల్ ఆధ్వర్యంలో గురువారం కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన రెండు రోజుల ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఫర్ లీగల్ సర్వీస్ యూనిట్ నాల్సా లీగల్ సర్వీసెస్ టు పర్సన్స్ విత్ మెంటల్ ఇల్నెస్ అండ్ విత్ ఇంటలెక్చువెల్ డిజబులిటీస్ స్కీం కార్యక్రమానికి జిల్లా న్యాయమూర్తి డి.రాజేష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా మాట్లాడుతూ మానసిక వికలాంగులకు మానసికంగా ఏ పని చేస్తున్నారో వారికే తెలియదని,మానసిక వికలాంగుల పట్ల సమాజం సహృద్భావంతో మెలగాలని వారిపై వివక్ష చూపరాదని మన నాగర్కర్నూల్ జిల్లాలో మానసిక వికలాంగులు ఉన్నట్లయితే వారిని గుర్తించి డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నాగర్ కర్నూల్ వారిని సమాచారం ఇచ్చినట్లయితే వారిని మానసిక వికలాంగుల కేంద్రంలో చేర్పి చేర్పించడం జరుగుతుందని అన్నారు. మానసిక వికలాంగులు ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేరు కాబట్టి వారు ఏం చేస్తున్నారు వారికి అర్థం కాదని అన్నారు. అనంతరం జడ్జి జి.సబిత మాట్లాడుతూ మానసిక వికలాంగుల పట్ల మనం సోదర భావంతో మెలుగుతూ కుటుంబ సభ్యుల అనుమతితో వారిని ప్రభుత్వ మానసిక కేంద్రంలో చేర్పించినట్లయితే వారు కొద్ది రోజుల్లో కోలుకుంటారని,అలా చేర్పించిన వారు సమాజంలో ఎంతో మేలు చేసిన వారు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ ఎం.మధుసూదన్ రావు.ప్రసాదరావు.ఆర్. సత్యనారాయణ. న్యాయవాదులు, పారా లీగల్ వాలంటర్లు, పత్రిక సోదరులు, సిబ్బంది కేశవరెడ్డి, రాజు, బాలరాజు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సబ్బండ ప్రజలకు సంక్షేమ ఫలాలు

**- అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ కొనసాగుతున్న గ్రామసభలు**

**నాగర్ కర్నూలు జనవరి 23 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**



ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించి, 26 నుంచి అమలు చేస్తున్న నాలుగు సంక్షేమ పథకాలు అర్హత కలిగిన సబ్బండ ప్రజలకు సంక్షేమ ఫలాలు కాంగ్రెస్ పాలనలోనే నిరుపేదలకు అందుతాయని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పేర్కొన్నారు. గురువారం అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండలం కేంద్రంలోని కేసీ తాండ, మగ్గంపూర్ గ్రామాల్లో జరుగుతున్న గ్రామ సభ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు నేడు ఏనాడు చూసిన సబ్బండ ప్రజలకు, కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో కటిక నిరుపేదలకు ఇల్లు రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని ఎమ్మెల్యే వంశీకృష్ణ పేర్కొన్నారు. గత టీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక ఇల్లు కానీ నిరుపేదలకు రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని తద్వారా రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు విస్మరించి, కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వాన్ని కట్టబెట్టారని ఆయన వివరించారు. అదేవిధంగా సంక్షేమ పథకాల మంజూరులో పార్టీలకు అతీతంగా నిజమైన అర్హులైన కటిక నిరుపేదలకు సంక్షేమ పథకాలు లబ్ది చేకూరే విధంగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఈనెల 21 నుంచి 24 వరకు పట్టణాలతో పాటు పల్లెల్లో ప్రత్యేక అధికారుల సమక్షంలో అర్హులను లబ్ది చేకూరే విధంగా గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన వాక్యానించారు. ఇప్పటికే ప్రభుత్వ పాలనలో తెలంగాణ రాష్ట్రంలోని ఆడపడుచులకు ఉచిత బస్సు ప్రయాణం తోపాటు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 500 రూపాయలకు గ్యాస్ కనెక్షన్ తో పాటు ఆరోగ్యశ్రీని గతంలో ఐదు లక్షల నుంచి పది లక్షల వరకు స్థాయిని పెంచడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా వరంగల్ డిక్లరేషన్ లో ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులకు రెండు లక్షల లోపు రైతు రుణమాఫీ చేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కాగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని విశ్వసించి పట్టం కట్టినందుకు నిరుద్యోగ సమస్య లేకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడాది కాలంలోనే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా రైతులు పండించిన సన్నావట్లకు 500 రూపాయలు బోనస్ ఇచ్చిన ఘనతతో పాటు గతంలో ఎప్పుడు లేని విధంగా ధాన్యం సేకరణ చేసిన, 45 గంటల లోపల రైతుల ఖాతాలో డబ్బు జమ చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అమలు చేస్తున్న పథకాల మాదిరి ఈ నెలలోనే మరో నాలుగు పథకాలు ప్రారంభం కానున్నాయని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ప్రజలు ఎవరు అధైర్య పడవద్దు తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన ఏకైక లక్ష్యం అన్నారు. అదేవిధంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఈ ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్రంలో పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించినప్పుడే పల్లెలుగాని పట్టణాలు కానీ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. అదేవిధంగా సంక్షేమ పథకాలలో జరుగుతున్న తప్పుడు సమాచారం పై క్రింది సాయి కార్యకర్తలు పార్టీ కార్యకర్తలు ప్రజల్లో అవగాహన కల్పించాలని వారికి కాంగ్రెస్ క్యాడర్ అండగా నిలబడాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ గ్రామ సభ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రంగినేని శ్రీనివాసరావు మండల పార్టీ అధ్యక్షులు కొత్త నాగేశ్వరరావు మండల పార్టీ ముఖ్య నాయకులు గ్రామ ప్రజలు తత్తర్లు పాల్గొన్నారు

# కేరళ హై స్కూల్ విద్యార్థులు హెల్మెట్ పై అవగాహన



**హుస్నాబాద్, జనవరి 23 (ప్రజా జ్యోతి)**

హుస్నాబాద్ పట్టణంలోని కేరళ హై స్కూల్ కు చెందిన విద్యార్థులు గురువారం పట్టణ వాహనదారులకు అనభేరి చౌరస్తాలో హెల్మెట్ పై, సీట్ బెల్ట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డుపై ప్రయాణం చేసే ప్రయాణికులకు హెల్మెట్ పెట్టుకున్న వారికి పుష్పగుచ్ఛం ఇచ్చి కృతజ్ఞతలు తెలియజేశారు. హెల్మెట్ పెట్టుకొని వారికి పుష్పగుచ్ఛం అందించి హెల్మెట్ లేకపోవడం ద్వారా ప్రమాదం, జరిగే అనర్థాలు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ప్రిన్సిపల్ బుర్ర రాజేందర్ మాట్లాడుతూ రోడ్డుపైన ప్రయాణం చేస్తున్నప్పుడు హెల్మెట్ ధరించకపోవడం, కార్లు సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం ద్వారా ప్రమాదాలకు గురి అయినట్లయితే మనుషులు చనిపోయే అవకాశాలు ఉంటాయన్నారు. మన దేశంలో ప్రతి మూడు నిమిషాలకు ఒకరు ఆక్సిడెంట్ లో చనిపోతున్నారని మనం ఆరోగ్యవంతంగా ఉండి మన కుటుంబ సభ్యులతో ఉత్సాహంగా ఉండి రోడ్డుపైన హెల్మెట్ పెట్టుకోకపోవడం ద్వారా మనం ప్రమాదాలకు గురి కావాల్సి వస్తుందని అదేవిధంగా చనిపోవడానికి కూడా కారణం అవుతుందన్నారు. జబ్బు పడి చనిపోయే వారి వారి సంఖ్య కన్నా, సరిహద్దుల్లో యుద్ధంలో ఆర్మీ వారు చనిపోయేవారికి సంఖ్య కన్నా రోడ్డు ప్రమాదంలో చనిపోయే వారి సంఖ్య ఎక్కువగా ఉందని కావున మన అందరము రోడ్డు భద్రత నియమాలు పాటించి హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించినట్లయితే మనం ప్రమాదం జరిగినప్పటికీ ప్రాణాలతో బయటపడవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్, ప్రిన్సిపాల్ బుర్ర రాజేందర్ సెక్రటరీ, కరస్పాండెంట్ అల్లి శైలేందర్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కావద్దు

- విద్యార్థి దశ కీలకం సద్వినియోగం చేసుకుంటే భవిష్యత్తు బాగుంటుంది
- సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి
- హుస్నాబాద్ ఏఎస్ఐ మల్లేశం

హుస్నాబాద్, జనవరి 23 (ప్రజా జ్యోతి)

హుస్నాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ బాయ్స్ విద్యార్థులకు సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి షీ టీం బృందంతో కలిసి ఏఎస్ఐ మల్లేశం అవగాహన కల్పించారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ మేడమ్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరీక్షలు సమీపిస్తున్నందున ఇష్టపడి చదువుకుని లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. విద్యార్థి దశ చాలా కీలకం సద్వినియోగం చేసుకుంటే భవిష్యత్తు బాగుంటుందన్నారు. చెడు అలవాట్లకు బానిసలు కావద్దన్నారు. మిమ్ములను చదివించడానికి తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని ప్రతిరోజు గుర్తుంచుకోవాలి అన్నారు. సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు తెలిసి తెలియని వయసులో ప్రేమ పెళ్లి అంటూ జీవితాలు నాశనం చేసుకోవద్దని తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి




చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. పెద్దలను గురువులను గౌరవించాలని సూచించారు. ఇష్టపడి చదివే వారు తప్పకుండా ప్రయోజకులు అవుతారని జీవితంలో మంచిగా స్థిరపడతారని తెలిపారు. తాత్కాలిక ఆనందం గురించి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. క్లాస్ రూమ్ లలో అందరితో కలిసి ఉండాలని ఏదైనా సమస్య ఉంటే వెంటనే సంబంధిత క్లాస్ టీచర్ కు లేదా హెడ్మాస్టర్ కు తెలియపరచాలి. లేకపోతే పోలీసులకు, షీటీమ్స్ ను కానీ సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ వాసుదేవా రెడ్డి, ఉపాధ్యాయులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య , హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుల్ ప్రశాంతి, కానిస్టేబుల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి గ్రామంలో ప్రజా పాలన గ్రామసభలో గందరగోళం




- జాబితాలో పేర్లు లేకుంటే ఆందోళన వద్దు.
- ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా పథకం లో భూమి లేనివారికి ఇవ్వకుండా
- ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా లో భూమి ఉన్న వారిని ఎంపిక చేయడం సరైనది కాదు

రాయపోల్ జనవరి 23 ప్రజాజ్యోతి.

ప్రభుత్వ పథకాల కోసం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలలో జాబితాలో పేర్లు లేని వారు ఆందోళన చెందవద్దని మండల స్పెషల్ ఆఫీసర్ బాబు నాయక్, ఎంపీడీవో బాలయ్య, తహసిల్దార్ దివ్య, ఎంపీఓ శ్రీనివాస్ లు అన్నారు. గురువారం రాయపోల్ మండలంలోని చిన్న మాసన్ పల్లి,టెంకంపేట గ్రామాలలో ఉదయం, కొత్తపల్లి, రామ్ సాగర్ గ్రామాలలో మధ్యాహ్నం ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న నాలుగు



సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందించేందుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నామన్నారు. జాబితాలో ఉన్న వారి పేర్లను గ్రామసభలలో చదివి వినిపించారు. వాగ్వాదాలు, నిరసనలు, నిలదీతల మధ్య కొనసాగింది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో అనర్హుల పేర్లు ఉన్నాయని, భూమి లేక జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అందించాలని అధికారులను నిలదీశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులు పనిచేసే ఉండాలనే నిబంధన తొలగించి అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలన్నారు. ప్రభుత్వం వచ్చి సంవత్సరం పూర్తి అయిన కానీ ఇప్పటివరకు ఇచ్చిన హామీలను పూర్తి చేయలేదని గ్రామాల ప్రజలు అన్నారు అదేవిధంగా కొత్తపల్లి గ్రామంలో రుణమాఫీ ఇప్పటివరకు కొంతమందికి అయిందని మిగతా వారికి రాకపోవడంతో రైతులు అధికారులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు ఏఈవోలు అంగన్వాడి కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 14 వ వార్డులో బోర్ ను వేయించిన మున్సిపల్ చైర్మన్

పరిగి, జనవరి 23 (ప్రజాజ్యోతి):

మున్సిపల్ పరిధిలోని 14వ, వార్డులో నీటి సమస్యను తీర్చడానికి కౌన్సిలర్ మీర్ తాహేర్ అలి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ దృష్టికి తీసుకుని రావడంతో మున్సిపల్ అభివృద్ధి లో భాగంగా బోర్ వేయించడం జరిగింది. రాబోయే వేసవి కాలంలో నీటి సమస్య ఏర్పడకుండా బోరను వేయించి నట్లు కౌన్సిలర్ మీర్ తాహేర్ అలి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంకటయ్య, మేనేజర్ సంపత్ కుమార్, కాలనీ వాసులు, జావీద్ , మాజీద్, వహీద్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



## కల్లుగీత కార్మికులకు లైసెనన్స్ అందజేసిన

- మాజీ ఎంపీపీ లతా నరేందర్ రెడ్డి



తొగుట జనవరి23( ప్రజా జ్యోతి )

మండల పరిధిలోని జప్తిలింగారెడ్డి పల్లి గ్రామంలో గ్రామనికి చెందిన 9 మంది కల్లు గీత కార్మికులకు మాజీ ఎంపీపీ గంధరి లత నరేందర్ రెడ్డి గురువారం రోజున లైసెన్స్ అందజేశారు. ఈ సందర్భగా మాట్లాడుతూ దుబ్బాక నియోజికవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి సహకారంతో లైసెన్స్ లు మంజూరైనట్లుగా గీత కార్మికులు శ్రీనివాస్ రెడ్డి కీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిలివెరీ రాంరెడ్డి. ఎన్నం భూపాల్ రెడ్డి. జీడిపల్లి స్వామి. తిరుమలు. నర్సింలు గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత బిఆర్ఎస్ నాయకులు నకిర్త ప్రభు



గజ్వేల్ ములుగు జనవరి 23(ప్రజా జ్యోతి ):

సిద్దిపేట జిల్లా, ములుగు మండల్, కొత్తూర్ గ్రామానికి చెందిన గుడ్ల పెంటయ్య గుండెపోటుతో మరణించడం జరిగింది .విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ నాయకులు నకిర్త ప్రభు మృతుని కుటుంబాన్ని పరామర్శించి ,మృతుని కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సాయం అందించటం జరిగింది . వీరి వెంట బిఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు, కొట్టురి నాగేష్ ,గుంటి ప్రభాకర్ , గుంటి రాము , కుమ్మరి పెంటయ్య , తుపాకుల జనార్దన్ , నకీర్త మల్లేష్ , బక్క విష్ణు , గువ్వబాబు, కొట్టూరి ప్రభాకర్ , కొట్టురి రాజు , చింతల ప్రభాకర్ , లంబడి సామి , నెల్లూరి రాజు, కర్రే మహేష్ , పరుపుని శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## కొత్త రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

–అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు

హుస్నాబాద్, జనవరి 23 (ప్రజా జ్యోతి):



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ లో భాగంగా ఈనెల 26న ప్రారంభిస్తున్న నేపథ్యంలో గురువారం పట్టణంలోని 11వ వార్డులో వార్డు సభ నిర్వహించారు. వార్డ్ కౌన్సిలర్, వార్డు ఆఫీసర్ తో పాటు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు పాల్గొని అర్హులైన వారి జాబితాను వెల్లడించారు. కొత్త రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని లిస్టులో పేరు రానివారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కాగా అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను విజయవంతంగా విజయవంతంగా అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ వార్డ్ ఇంచార్జ్ పూదరి వరప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ పచ్చిమట్ల రాధిక, పొన్నం సప్న, నరేష్, శ్రీనివాస్, వార్డ్ ఆఫీసర్ లు శారద, శంకర్, సువార్త, మమత, హిమబిందు, ఆర్పి స్వర్ణలత, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**–జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

నాగర్ కర్నూలు, జనవరి 23 ప్రజా జ్యోతి



విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్బాధావత్ సంతోష్ అధికారులను హెచ్చరించారు. గురువారం నాగర్ కర్నూల్ పట్టణం లోని 13వ వార్డులో నిర్వహించిన నాలుగు పథకాల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు నిర్వహించిన గ్రామసభకు ప్రత్యేకాధికారిగా హాజరు కావలసిన మున్సిపల్ బిల్ కలెక్టర్ పావని గైర్ హాజరు కావడంతో జిల్లా కలెక్టర్ బిల్ కలెక్టర్ పావని ని విధుల నుండి సస్పెండ్ చేశారు.కలెక్టర్ ఆదేశాలతో బిల్ కలెక్టర్ పావని ని సస్పెండ్ చేస్తున్నట్లు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

## విశ్రాంత ఉద్యోగుల సంఘంలో నేతాజీ 128వ జయంతి



నాగర్ కర్నూల్, జనవరి 23 ప్రజా జ్యోతి

నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రాధాకృష్ణ భవన్ గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128 జయంతి సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చరిత్రపుటల్లో అమరుడై జయంతి తప్ప వర్ధంతి లేని ఏకైక నాయకుడు సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. 1943 అండమాన్ దీవులలో స్వాతంత్ర పథకాన్ని రెపరెపలాడించి బ్రిటిష్ పాలకుల వెన్నులో చలి పుట్టించి స్వాతంత్రం ఇవ్వక తప్పేలా లేదని జడిసి పలాయనం చిత్తగించేలా చేసి అమ్మ భారతి దాస్య శంఖరాలను తెంచి భారత ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, వెంకటశెట్టి, బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి,యుగంధర్ రెడ్డి, పాండు, శ్రీనివాసులు, సాయి రెడ్డి, అనురాధ, ప్రసాద్, విశ్రాంత ఉద్యోగులు నివాళులు అర్పించారు.

## ప్రజాజ్యోతి నూతన సంవత్సర డైరీ ను ఆవిష్కరించిన

**- అడిషనల్ డీజీ పిఐబి శృతి పాటిల్**

శేరిలింగంపల్లి,జనవరి 10( ప్రజా జ్యోతి ):



పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని మీడియా కమ్యూనికేషన్ అడిషనల్ డీజీ పి.ఐ.బి శృతి పాటిల్ అన్నారు. గురువారం శృతి పాటిల్ చేతుల మీదుగా ప్రజా జ్యోతి నూతన సంవత్సర డైరీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మీడియా కమ్యూనికేషన్ పి ఐ బి గాయత్రి, ప్రజా జ్యోతి పత్రిక జనరల్ మేనేజర్ కన్యాలాల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు ప్రత్యేక అధికారి డీఈవో రమేష్ కుమార్

– నాగర్ కర్నూల్ జనవరి 23 (ప్రజా జ్యోతి ప్రతినిధి)




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులకు అర్హులైన వారికి అందుతాయని ప్రత్యేక అధికారి డీఈవో రమేష్ కుమార్ అన్నారు. గురువారం తిమ్మాజీపేట మండలము లోని పలు గ్రామాలలో గుమ్మకొండ, అప్పాజీపల్లి,పుల్లగిరి,తాండలలో రైతు వేదిక గ్రామ పంచాయతీ కార్యాలయలలో నిర్వహించిన గ్రామ సభకు తాసిల్దార్ రామకృష్ణయ్య, డిప్యూటీ తహసిల్దార్ జ్యోతి,ఎంపీడీవో లక్ష్మీ దేవమ్మ, అదేవిధంగా వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల జనవరి 21 నుండి 24 వరకు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇళు ్ల,రేషన్ కార్డులలో మార్పులు చేర్పులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో ప్రజలు ఎవరు అందోళన చెందాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు వర్తిస్తుందని అధికారులు తెలిపారు.ఇళ్లు,కాలనీలుగా మారిన భూములు, గుట్టలతో సాగుకు అనుకూలంగా లేని భూములను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని ప్రత్యేక అధికారి అన్నారు. గ్రామ సభలలో దరఖాస్తులు అందజేయవచ్చని,వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింప జేస్తామని అధికారులు గ్రామస్థులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవిచంద్ర, ఏఈఓ శివకుమార్,పంచాయతీ కార్యదర్శి వివిధ శాఖల అధికారులు ఆదేవిధంగా గ్రామ మాజీ ఉప సర్పంచ్ మంగళగిరి నరేందర్ గ్రామ ప్రజలు వివిధ పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జీ నారాయణమ్మ ఇన్‌స్టిట్యూట్ లో నెక్సోరా 2025 సాంకేతిక ఉత్సవం

**– ఇది ప్రతిష్మాత్మక జాతీయ స్థాయి సాంకేతిక ఉత్సవం**

శేరిలింగంపల్లి,జనవరి 23 (ప్రజాజ్యోతి):



జీ. నారాయణమ్మ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (జీఎన్ఐటీఎస్) ప్రతిష్మాత్మక జాతీయ స్థాయి సాంకేతిక ఉత్సవం 'నెక్సోరా 2025' నిర్వహించింది. ఐఎస్టీఈ,సీఎస్ఐ, ఐఈఈఈ, ఐఎండ్ఐ, ఏసీఎమ్, ఐఈ, ఐఈటీఈ, ఆర్ అండ్ డీ వంటి విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవం తొలి రోజు విశిష్టమైన ఆవిష్కరణలు, సాంకేతిక ప్రతిభతో ఆకట్టుకుంది. గురువారం పేపర్ ప్రెజెంటేషన్స్, పోస్టర్ ప్రెజెంటేషన్స్ అత్యంత ఉత్సాహభరితమైన 'ఆరణి 1.0' హ్యాకథాన్ వంటి ఆసక్తికర కార్యక్రమాలతో ప్రారంభమైంది. ప్రాజెక్ట్ ఎక్స్పో ద్వారా విద్యార్థులు తమ ఆధునిక ఆలోచనలు, సాంకేతిక పరిష్కారాలను ప్రదర్శించారు.డ్రోన్ షో, రోబోటిక్స్ షో,ఎలక్ట్రిక్ వెహికల్ షో వంటి దృశ్యాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ ప్రధాన కార్యక్రమాలతో పాటు టెక్ రేస్, టెక్ ట్రివియా, టెక్ టాంకా వంటి 26 సాంకేతిక, ఇతర పోటీలు నిర్వహించారు. ఇవి విద్యార్థుల సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలను ప్రోత్సహించాయి.మిగతా రెండు రోజుల నెక్సోరా 2025 లో జీఎన్ఐటీఎస్ విద్యార్థులు 'అలంకృతి' అనే సాహిత్య, సాంస్కృతిక, క్రీడా ఉత్సవం నిర్వహిస్తారు. ఇందులో వాద ప్రతివాదాలు, ఉల్లాసకరమైన పోటీలు జరుగుతాయి.ఈ ఉత్సవం ముగింపు రోజున వార్షికోత్సవం నిర్వహించనున్నారు.

## జేఎన్టీయూహెచ్ పరీక్షల విభాగం డైరెక్టర్ డాక్టర్ అరుణకుమారి ని తొలగించాలి

కూకట్ పల్లి, జనవరి 23 (ప్రజా జ్యోతి) :



అక్రమ మార్కుల వ్యవహారంకు కారణమైన జేఎన్టీయూహెచ్ ఎగ్జామినేషన్ డైరెక్టర్ అరుణ కుమారి ని సస్పెండ్ చేయాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. వెంకటేశ్వరరావు కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర యూనివర్సిటీల కో-కన్వీనర్ నూకల నాగరాజు మాట్లాడుతూ గతంలో అరుణ కుమారి పైన అనేక లాలాదేవిలా అవకతవకల ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న అరుణ కుమారుని తెలంగాణ పీజీసెట్ కన్వీనర్ గా కొనసాగించడం సిగ్గుమాలిన చర్య, జేఎన్టీయూహెచ్ అనుబంధ కాలేజీలో సబ్జెక్టుల్లో ఫెయిల్ అయిన విద్యార్థుల నుంచి సబ్జెక్టుకి లక్ష చొప్పున వసూలు చేసి సబ్జెక్టులను పాస్ చేయడం చాలా సిగ్గుమాలిన చర్య జేఎన్టీయూహెచ్ ప్రతిష్టను దిగజార్చే చర్య, ఈ అక్రమాలపైన జెఎన్టిహెచ్ యూనివర్సిటీ విచారణ కమిటీ వేసినప్పటికీ ముఖ్య పాత్ర పోషించిన వారిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. కేవలం ఉన్నత అధికారుల అనుచర మనుషులు కాబట్టి ప్రొఫెసర్ అరుణ కుమారుని ఉన్నతాధికారులు కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. దీనిని ఏబీవీపీ తీవ్రరంగా ఖండిస్తుంది. వెంటనే ప్రొఫెసర్ అరుణ్ కుమార్ ని ఎగ్జామినేషన్ విభాగం నుంచి సస్పెండ్ చేయాలి. చేసిన తర్వాతే జెఎన్టియు యూనివర్సిటీ అక్రమ మార్కుల పై వేసిన ఉన్నత కమిటీతో విచారణ కల్పించాలి. లేదంటే ఏబీపీ ఉద్యమ ఉధృతం చేస్తుంది లేకపోతే ప్రొఫెసర్ అరుణ కుమారి సాక్షాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి విభాగ్ కన్వీనర్ శ్రీనాథ్, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ నువ్వా పుజిత్, శివమణి, యశ్వంత్, రిషి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు మంజూరు లో ఇండ్లు లేని నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత



- దామోదర్ రాజనర్సింహా, రాష్ట్ర వైద్య ఆరోగ్య , కుటుంబ సంక్షేమ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి
- నేరేడిగుంట గ్రామ సభకు కలెక్టర్, అదనపు కలెక్టర్ లతో కలిసి హాజరైన మంత్రి
- 1994 లో కొనుగోలు చేసిన 5 ఎకరాల్లో పది రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల కాలనీ ఏర్పాటుకు శంకుస్థాపన
- అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు ఇస్తాం

సంగారెడ్డి , జనవరి 23 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ఇల్లు లేని నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అన్నారు. గురువారం అందోల్ మండలం నేరడిగుంటలో జరిగిన గ్రామసభ కు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు , అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ లతో కలిసి మంత్రి హాజరయ్యారు. సందర్భంగా గ్రామస్తులతో మంత్రి మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గతంలో తాను గ్రామంలోని నిరుపేద ప్రజల అవసరాల కోసం, గ్రామ అభివృద్ధి పనుల నిర్మాణాల కోసం 1994 లో 5 ఎకరాల భూమి కొనుగోలు చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ భూమిని ఏం చేయాలని మంత్రి గ్రామ ప్రజలను అడిగారు. స్థలాలు లేని నిరుపేద ప్రజలకు ఇళ్లస్థలాలకు పంపిణీ, ఆసుపత్రిని ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలియజేయడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. భూమిని సర్వే జరిపించి లేఅవుట్ ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని , గ్రామంలోని నిరుపేద లబ్ధిదారులను ఇండ్ల స్థలాలు పంపిణీ కోసం ఎంపిక చేయాలని మంత్రి ఆందోల్ ఆర్డీవో పాండును ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన రోజే నేరేడిగుంట గ్రామానికి పీహెచ్సికి భూమిపూజ చేస్తామన్నారు. నేరేడు గుంట నుంచి బ్రాహ్మణ పల్లికి కొత్త రోడ్డు, నేరేడుగుంట -ఎర్రారం రోడ్డు వెయిస్తామని తెలియజేసారు.



పార్టీలకతీతంగా నిరుపేద ప్రజలకు ఇల్లు లేని వారికి మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. పంటలు సాగు చేస్తున్న వ్యవసాయ భూములన్నీటికి రైతు భరోసా కింద ప్రతి పంటకు 6000 చొప్పున ప్రభుత్వం అందజేయున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. రేషన్ కార్డు లేని వారికి నూతన రేషన్ కార్డుల మంజూరు తో పాటు పాత రేషన్ కార్డులలో పేరు లేని వారికి పేర్ల నమోదుకు ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు మంత్రి తెలిపారు. రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని మంత్రి దామోదర్ రాజనర్సింహా తెలిపారు. గత పది సంవత్సరాల పాలనలో గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఆయా పథకాల అమలు కోసం వచ్చిన దరఖాస్తులను అధికారులు క్షేత్రస్థాయిలో కి వెళ్లి పరిశీలించారని అనంతరం గ్రామసభలను ఏర్పాటు చేసి గ్రామసభలలో లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియ చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తున్నదని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరి కి సంక్షేమ పథకాలు ఇలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామసభలలో దరఖాస్తు చేసుకొని లబ్ధిదారులు ఎంపీడీవో కార్యాలయం లో ఏర్పాటుచేసిన ప్రజా పాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి , పిడి హౌసింగ్ చలపతిరావు, అందుల ఆర్డీఓ పాండు, తాసిల్దార్ విష్ణు సాగర్, వివిధ సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు , తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రపంచం భారత్ వైపు చూసేలా చేసిన స్వామి వివేకానంద

- ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ప్రొ.ఎం.కుమార్
- ఘనంగా స్వామి వివేకానంద 162వ జయంతి ముగింపు ఉత్సవాలు

ముషీరాబాద్, జనవరి 23 (ప్రజా జ్యోతి) :

ప్రపంచమంతా భారతదేశం వైపు చూసేలా చేసిన మహోన్నత వ్యక్తి, శక్తి స్వామి వివేకానంద అని ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ప్రొ. ఎం.కుమార్ అన్నారు. తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో తెలంగాణ సిటిజన్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162వ జయంతి ముగింపు ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పిఎస్ నారాయణ, తెలంగాణ సాహిత్య అకాడమీ భాషా, సంస్కృతిక శాఖ కార్యదర్శి డా.ఎన్.బాలచారి, జాతీయ పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధి మండలి సలహాదారులు డా.లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పన్ డైరెక్టర్ డాక్టర్ ప్రేమ్ చంద్ జైన్, టీసీసీ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్, కార్యదర్శి ఇట్టా ఉదయశ్రీ రెడ్డి, డాక్టర్ రవితేజ, కుమారి వచన ప్రియా పాటిల్, బత్తుల హేమంత్ పాల్గొని ప్రసంగించారు. ప్రొ.ఎన్.లక్ష్మణ్ నాయక్, డా.జె.అచ్యుతా రెడ్డి దేవి, డా.సారహా నహీద్, తయ్యబా తసీన్, డా.డి.సరిత, డా.కటకం భాస్కర్, ఎడ్ల నారాయణ, ఏ.రాంబాబు, సావిత్రి, సుబేదార్ మణి కిషన్




ముదిరాజ్, శృతికాంత్ భారతి, జి.నవీన్ కుమార్, చంద్రశేఖర్ చంద్రముఖి, భద్రమోని నరేందర్, సరిత నాయుడు లకు జాతీయ ఐక్యత అవార్డు-25 అందజేశారు. దివ్య సల్లాసింగ్, దొండల మహేష్, తేలు పవన్ కుమార్, గోగికల్ బాలాజీ సూర్య వంశీ, ఇందుగపల్లి సూరిబాబు, తేల్ సుధారాణి లకు జాతీయ యువజన అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సరోజినీ నాయుడు వనిత మహా విద్యాలయ, రాజ్ బహదూర్ వెంకట్రామారెడ్డి మహిళా కళాశాల ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా కళాశాల, బేగంపేట్ ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల, జాగ్రుతి బిజేఆర్ డిగ్రీ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని సంస్కృతి కార్యక్రమాలను ప్రదర్శించారు.

# విద్యార్థులకు ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించాలి

- జిల్లా వైద్యాధికారి గాయత్రీ దేవి

-ముగిసిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమం.



సంగారెడ్డి , జనవరి 23, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

విద్యార్థులకు తలెత్తే ఆరోగ్య సమస్యలు చేపట్టాల్సిన జాగ్రత్తలపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసినట్లు జిల్లా వైద్యాధికారి గాయత్రీ దేవి తెలిపారు. జిల్లాలోని ప్రతి మండలం నుండి ఇద్దరు ఉపాధ్యాయులు ఇద్దరు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు వైద్యాధికారి తెలిపారు. శిక్షణ పొందిన వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు ఆయా మండలాలలో ప్రతి పాఠశాల నుండి ఇద్దరు మధ్య ఆరోగ్య శాఖ సిబ్బందికి ఇద్దరు ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వను న్నట్లు తెలిపారు శిక్షణ పొందిన వారు ఆయా పాఠశాలలో విద్యార్థులకు తలెత్తే ఆరోగ్య సమస్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాల్సి ఉంటుందన్నారు. ఈ శిక్షణలో పిల్లల ఆరోగ్య సమస్యలకు సంబంధించి 16 మాడ్యూల్స్ పై నిర్వహించి నట్లు తెలిపారు. విద్యాశాఖ తరపున నలుగురు మాస్టర్ ట్రైనర్ తో కలిసి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది శిక్షణ కార్యక్రమం నిర్వహించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: శాసనసభ్యులు డాక్టర్. పి .సంజీవరెడ్డి.



కల్హే ర్.23. జనవరి ప్రజా జ్యోతి

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గ మండల కేంద్రమైన కల్హే ర్ లోని బాచేపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో డాక్టర్ పి సంజీవరెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని.బలహీన బడుగు వర్గాలు. సామాజి కంగా. ఆర్థికంగా.వెనుకబడిన వర్గాలకు. హరిజన గిరిజన మైనార్టీ వారి అభివృద్ధికి. విద్యాపరంగా ఉన్నంత స్థాయికి తీసుకెళ్లే ముఖ్య ఉద్దేశం కాంగ్రెస్సే పార్టీది. అని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. బాచేపల్లి గ్రామ పంచాయతీ ప్రజా పాలన కార్యక్రమంలో . ప్రజా పాలనలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్క పథకం అదే విధంగా కృషి చేస్తానని. అర్హత ఉండి ఎవరికైనా రేషన్ కార్డు గాని ఇంద్రమ్మ ఇల్లు గాని రానివారు నిరాశ చెందకుండా తిరిగి దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందగలరు. ఎవరో చెప్పిన పనికిమాలిన మాటలను నమ్మవద్దని. ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు. ఎంపీడీవో. పంచాయతీరాజ్ సెక్రెటరీ , గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# గ్రామసభలో గందరగోళం.. రసాబాసగా గ్రామసభ

- సంక్షేమ పథకాల్లో అనర్హులకే ఎక్కువ ప్రాధాన్యత
- బిఆర్ఎస్ అధ్యక్షులు రవిగౌడ్ ఆధ్వర్యంలో వినతి
- అర్హత ఉన్న ఏ ఒక్కరికి పథకాలు వర్తించలేదు
- జాబితాల్లో పేరు ఉన్నవారికి లేనివారికి మధ్య ఘర్షణ
- న్యాయం కోసం పోరాడతామన్న బిఆర్ఎస్ నాయకులు



**యాచారం, జనవరి 23 (ప్రజాజ్యోతి):**

రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులకై అధికారులు గురువారం నిర్వహించిన గ్రామ సభ రసాభాసగా మారింది. గురువారం నల్లవెల్లిలో నిర్వహించిన గ్రామసభలో గ్రామస్తులు నడుమ గందరగోళం నెలకొనగా గ్రామసభ రసాభాసగా కొనసాగింది. నిరుపేదలను అర్హులుగా గుర్తించకుండా అనర్హులను అర్హులుగా గుర్తించారని గ్రామ సభలో ప్రజలు అధికారులను నిలదీసి వాగ్వాదానికి దిగారు. అర్హులకు కాకుండా అనర్హులకు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను వర్తింపజేస్తుందన్నారు. ఆర్థికంగా మెరుగ్గా ఉన్నవారికి, ఒకే ఇంట్లో ఇద్దరు ముగ్గురిని సంక్షేమ పథకాలకు ఎంపిక చేయడంలో అధికారులను నిలదీశారు. అర్హుల ఎంపికలో తప్పిదాలు జరిగాయని ప్రధానంగా ఇళ్ళు లేని నిరుపేదలు అధికారులపై తమ అసహనాన్ని వ్యక్తం చేశారు. జాబితాలో పేరు ఉన్నవారికి పేరు లేని వారికి మధ్య కొద్దిసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది. బిఆర్ఎస్ నాయకులు అధికారులను అనేక ప్రశ్నలతో నిలదీయగా పోలీసులు సైరన్ మోగించడంపై నాయకులు మండిపడ్డారు. సైరన్ మోగించినా భయపడేది లేదని ఏది ఏమైనా అర్హులందరికీ న్యాయం చేయాలని నాయకులు, గ్రామస్తులు పట్టుబట్టారు. క్రమంగా ఆందోళన సద్దుమనిగింది. అనంతరం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాసాని రవి గౌడ్ ఆధ్వర్యంలో అర్హులందరికీ న్యాయం చేయాలని అధికారులకు వినతి అందజేశారు. జాబితాలో పేర్లు లేని వారు నిరాశకు లోను కావొద్దని అర్హులందరికి సంక్షేమ పథకాలతో న్యాయం జరిగే వరకూ బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటూనే పోరాడుతుందన్నారు. ఎఏంసి మాజీ డైరెక్టర్ ఓరుగంటి యాదయ్య గౌడ్, దేవాలయ కమిటీ అధ్యక్షులు గండికోట యాదయ్య, మాజీ రైతు కన్వీనర్ పాలకూర్ల గౌడ్, మాజీ సర్పంచ్ జిల్లా రాములు, నాయకులు పోలేపల్లి కిషన్, బుచ్చిరెడ్డి, గిరి జంగయ్య, యువకులు బాయికాడి రామకృష్ణ, రాజు, బాయికాడి చిన్న రాజు, మహేష్, కమలాకర్ తదితరులు వినతి అందజేసిన వారిలో ఉన్నారు.

# మంత్రిపదవి ఎమ్మెల్సీ స్థానిక సంస్థల్లో ప్రాధాన్యత ఇవ్వాలి: అనిల్ కుమార్ యాదవ్





- కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి యాదవులదే కీలకపాత్ర

**శేరిలింగంపల్లి, జనవరి23 (ప్రజాజ్యోతి):**

సదర్ ను రాష్ట్రపండుగగా గుర్తించినందుకు సీఎం రేలవంత్ రెడ్డికి ఎంపీ ఏం అనిల్ కుమార్ యాదవ్ కి కృతజ్ఞతలు.మీడియాతో అఖిల భారత యాదవ మహాసభ నూతన అధ్యక్షుడు రవీంద్రనాథ్ యాదవ్. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి యాదవులు కీలక పాత్ర పోషించారని అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడు రవీంద్రనాథ్ యాదవ్ అన్నారు.ఇటీవల జైపూర్ లో జరిగిన అఖిల భారత యాదవ మహాసభ జాతీయ కార్యవర్గ సమావేశాల్లో నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం గురువారం ఉదయం ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడిన యాదవులకు మంత్రివర్గంలో స్థానం కల్పించడంతోపాటు టీచర్, గ్రాడ్యుయెట్ ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల సీట్ల కేటాయింపుల్లో యాదవులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి అభివృద్ధిలో దూసుకుపోతున్న తెలంగాణ రాష్ట్రంలోని నలుమూలల్లో ఉన్న యాదవుల అభివృద్ధి, సంక్షేమం కోసం తగిన కృషి చేస్తానని అన్నారు. అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు అఖిల భారత యాదవ మహాసభ జాతీయ అధ్యక్షులు స్వపన్ కుమార్ ఘోష్,కార్యనిర్వహక అధ్యక్షులు మాజీ ఎంపీ శ్యామ్ సింగ్ యాదవ్, జాతీయ కార్యనిర్వహక అధ్యక్షులు ఎస్ సోం ప్రకాష్ యాదవ్,జాతీయ ఉపాధ్యక్షులు సత్య ప్రకాష్ సింగ్ యాదవ్,జాతీయ ప్రధాన కార్యదర్శి , దక్షిణ భారత ఇంచార్జ్ ఆర్.లక్ష్మణ్ యాదవ్ , నియామక పత్రాన్ని విడుదల చేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి బల్బీర్ సింగ్ యాదవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే.. రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు, జిల్లా అధ్యక్షులకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ న్యాయకత్వం తనపై నమ్మకం ఉంచి, గురుతర రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తన తండ్రి కీ.శే. చింతల లక్ష్మణ్ యాదవ్ అఖిల భారత యాదవ మహాసభకు చేసిన సేవలే స్ఫూర్తిగా అందరికీ అందుబాటులో ఉంటూ సంఘం అభివృద్ధికి కృషి చేయాలనే దృఢ సంకల్పంతో ముందుకు రావడం జరిగింది చెప్పారు. అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులుగా, కోకపేట్ శ్రీ కృష్ణ యాదవ్ భవాన్ ట్రస్ట్ ఛైర్మన్ గా పనిచేసిన అనుభవంతో యాదవుల అభివృద్ధి కోసం మరింత సమర్ధవంతంగా పని చేస్తానని అన్నారు. అలాగే దశాబ్ది కాలంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తోపాటు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేసిన జాతీయ సంరక్షకులు బద్దుల బాబురావు యాదవ్ వంటి అనుభవజ్ఞులతో పనిచేయడం ఎంతో ఉత్సాహాన్ని నింపిందని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించి యదవులందరిని సంఘటిత పరిచి.వారి సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. త్వరలోనే రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు అన్ని విభాగాలను కలుపుకొని.పునః పరిశీలించి కొత్త కమిటీలను ఏర్పాటు చేస్తానని ఆయన తెలిపారు.కులగణన జరిగేంత వరకు రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్య నాయకులతో చర్చించి తగన కార్యాచరణ రూపొందించి, తనవంతు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా సదర్ పండగను తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు రాజ్యసభ సభ్యులు ఏం అనిల్ కుమార్ యాదవ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకోండి.

-మున్సిపల్ చైర్మన్, ఆనంద్ స్వరూప్ షెట్కార్.కమిషనర్



**కల్హే ర్. 23. జనవరి ప్రజా జ్యోతి**

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కు చెందిన వారు ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డు కొరకు అర్హులందరూ ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోవాలని నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, నారాయణఖేడ్ మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ సంయుక్తముగా ప్రకటన చేస్తూ 9 ,10.11.12 గల వార్డులలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు దరఖాస్తులు నిరంతర ప్రక్రియ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందించడానికి ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ఈశ్వర్, మున్సిపల్ సిబ్బంది పండరీ, తిరుపతి, నాయకులు సద్దాం సభకు వచ్చిన ప్రజానీకం తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసాకు అర్హత ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోండి: ఏ.డీ.ఏ. నూతన్ కుమార్

**కల్హే ర్. 23. జనవరి ప్రజా జ్యోతి**



నారాయణఖేడ్ నియోజకవర్గం లోని రైతులు.రైతు భరోసా కొరకు దరఖాస్తు చేసుకోవాలని నారాయణఖేడ్ డివిజన్ రైతు విస్తరణ అధికారి నూతన్ కుమార్ తెలిపారు ఆయన మాట్లాడుతూ జనవరి మొదటి తేదీ వరకు కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు పొందిన వారు దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు. దరఖాస్తు ఫారం, ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్, ఫోన్ నంబర్. క్షేత్రస్థాయి గ్రామ విస్తీర్ణ అధికారులకు అందచేయాలని కోరారు. పలు కారణాలవల్ల రైతు భరోసా గతంలో అందని రైతులు కూడా తమకు సంబంధించిన సరైన పత్రాలను సమర్పించి దరఖాస్తు చేసుకోవాలని భూమి ఉన్న ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## చింతపట్ల గేటు వద్ద రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి

- నిర్లక్ష్యంగా బైకును ఢీకొన్న మరో బైకు

**యాచారం, జనవరి 23 (ప్రజాజ్యోతి):**

నిత్యం రహదారుల్లో నెత్తురొడుతున్న రోడ్డు ప్రమాదాలు మృత్యువును కబళిస్తూనే ఉన్నాయి. ఠాణా పరిధిలో చింతపట్ల గేటు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. సీఐ నరసింహారావు తెలిపిన వివరాల మేరకు చింతపట్లకు చెందిన నక్కమల్ల జంగయ్య (50) వృత్తిరీత్యా సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వర్తిస్తున్నాడు. రోజులాగే విధుల్లోకి వెళ్లిన జంగయ్య గురువారం తన విధులు ముగించుకొని బైకు (బిఆర్ నెం. ఎపీ 28డిజి5299) పై బయలుదేరాడు. ఈ క్రమంలో చింతపట్ల గేటు సమీపంలో మూలమలుపు వద్ద చింతపట్లకు మల్లుతుండగా అదే సమయంలో ఎంఈ 1ఆర్జి 9125 ఆర్ 0027928 బైక్ డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా జంగయ్య బైక్ ను ఢీ కొట్టాడు. దీంతో జంగయ్య తలకు బలమైన గాయం అయ్యింది. రోడ్డు ప్రమాదాన్ని గమనించిన స్థానికులు కొందరు జంగయ్యను చికిత్స కోసం సమీప పద్మావతి ఆసుపత్రికి తరలించారు. జంగయ్య మృతి చెందినట్లు డ్యూటీ డాక్టర్ నిర్ధారించినట్లు పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని స్పష్టం చేశారు.

# దశాబ్ద కాలం అధికారంలో ఉండి ఏ ఒక్కరికి ఒక్క ఇల్లు కూడా ఇవ్వని గత ప్రభుత్వం

**– ప్రతిపక్ష నాయకులు ఇవాళ గ్రామ సభలలో ప్రజలను రెచ్చగొడుతున్నారు**

**– తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్**

**కూకట్ పల్లి, జనవరి 23 (ప్రజా జ్యోతి) :**



10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏ ఒక్కరికి ఇల్లు కూడా ఇవ్వని గత ప్రభుత్వ పాలకులు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న గ్రామ సభలో ప్రజలను రెచ్చగొడుతున్నారని తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందే విధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని, దయచేసి అన్ని గ్రామాల ప్రజలు గ్రామ సభలలో అధికారులు చెప్పే విషయాలను పాటిస్తూ అధికారుల సలహాలు సూచనలు తీసుకోవాలని అన్నారు. ఆరు గ్యారెంటీలతో ప్రజల కలను ప్రజా ప్రభుత్వం నెరవేస్తుందని అన్నారు. కొంత మంది బిఆర్ఎస్ నాయకులు గ్రామసభలలో ప్రజలను రెచ్చగొట్టి అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని, గ్రామ సభలో లేని ఎజెండాలను లేవనెత్తి ప్రజలని అయోమయానికి గురి చేసి గొడవలకు దారి తీస్తున్నారని, అటువంటి వారికి ఖబర్దార్, ప్రజలు అన్ని గమనిస్తున్నారని తెలిపారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి నియోజకవర్గ మొత్తంలో ఏ ఒక్కరికి ఒక్క ఇల్లు ఇవ్వలేదు, కనీసం రేషన్ కార్డు ఇవ్వలేదు, అలాంటి మీరు అధికారం కోల్పోయాక ప్రజల కష్టాల గురించి మాట్లాడటం ఎంతవరకు సమంజసము అనేది ప్రజలు గుర్తుచేసుకోవాలి. అమాయక ప్రజలను రెచ్చగొట్టి గ్రామ సభలలో వచ్చే అధికారులను ఇబ్బంది పెట్టి పేద కుటుంబాలకు అన్యాయం చేసే దిశగా ఈ రోజు బిఆర్ఎస్ చేస్తుందని, దయచేసి అన్ని గ్రామాల ప్రజలు గమనించి మీరు ఏ ఏ పథకాలకు అర్హులైనవారో ఆ పథకాలు పొందగలని తెలిపారు. గ్రామ సభలో ఎన్ని ఎజెండాలు ఉన్నాయో అధికారులు క్లుప్తంగా మీకు వివరిస్తారని, మీకున్న సందేహాలను సంబంధిత అధికారులను అడిగి అడిగి తెలుసుకోవాలని అన్నారు.

# బూత్ అధ్యక్షులు పార్టీకి మూల స్తంభాలు



**– రానున్న రోజుల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం**

**– నూతనంగా ఎన్నుకున్న మండల అధ్యక్షులు కౌన్సిల్ సభ్యులు బూత్ అధ్యక్షులను సన్మానించిన ఎంపీ**

**చేవెళ్ల జనవరి 23(ప్రజా జ్యోతి):**





బిజెపి పార్టీకి బూత్ అధ్యక్షులు మూల స్తంభాలు అని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో చేవెళ్ల నియోజకవర్గంలో నూతనంగా ఎన్నుకోబడిన మండల అధ్యక్షులు, కౌన్సిల్ సభ్యులు, బూత్ అధ్యక్షులకు అభినందన సన్మాన కార్యక్రమాన్ని కెజీఆర్ గార్డెన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి పాల్గొన్నారు. అనంతరం సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... దేశంలో కాంగ్రెస్ పార్టీ పని అయిపోయిందన్నారు. మోడీ నాయకత్వాన్ని దేశ ప్రజలంతా కోరుకుంటున్నారని మోడీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ ఫలితాలే బిజెపి పార్టీని గెలిపిస్తున్నాయని అన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల విజయం బూత్ అధ్యక్షులపైనే ఆధారపడి ఉందని అన్నారు. బూత్ అధ్యక్షులు బిజెపి పార్టీకి మూల స్తంభాలని అన్నారు. దేశంలో రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతున్నాడని రాజ్యాంగాన్ని పట్టుకుని తిరుగోద్దని రాజ్యాంగాన్ని పాటించాలని సూచించారు. రానున్న ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీ రెండు మూడు సీట్ల కోసం పోటీ చేస్తుందన్నారు. బిజెపి పార్టీ అంటే అంబేద్కర్ కు వ్యతిరేకంగా ఉండే పార్టీ అని ప్రతిపక్షాలు అనడం బెడ్డూరంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ను అవమానించిందని గుర్తు చేశారు. మోడీ అంబేద్కర్ నివసించిన ప్రాంతాలను అభివృద్ధి చేశారని తెలిపారు. గతంలో రాష్ట్రాన్ని పాలించిన నేతలు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఇప్పుడున్న నేత రాష్ట్రంలో ఏం చేయాలో తెలియక అయోమయంలో ఉన్నారన్నారు. తెలంగాణకు బిజెపి పార్టీ దిక్కు అని అన్నారు.రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బిజెపి కార్యకర్తలు పోటీ చేయాలన్నారు. మండల కేంద్రంలో బూత్ అధ్యక్షులు సైనికులుగా పనిచేయాలని ఎంపీ సూచించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులను కౌన్సిల్ సభ్యులను బూత్ అధ్యక్షులను ఎంపీ మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి శాలులతో సన్మానించారు. బిజెపి పార్టీ మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్, అసెంబ్లీ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల పార్టీ మండల అధ్యక్షులు అత్తెలి అనంతరెడ్డి షాబాద్ అధ్యక్షులు, మణయ్య, మొయినాబాద్ అధ్యక్షులు శ్రీకాంత్, నవపేట్ చంద్రకాంత్, శంకర్పల్లి, లీలావతి, దయాకర్ రెడ్డి శంకర్పల్లి మున్సిపాలిటీ, నాయకులు కొండా రాందేవ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బీర్ల నర్సింహ, వెంకట్ రెడ్డి, పాండు రంగారెడ్డి, డా.వైభవ్ రెడ్డి, గణేష్, సామ మాణిక్య రెడ్డి, శర్వలింగం, మిట్ట వెంకట రంగారెడ్డి, వాసు దేవ్ కన్నా , కృష్ణ, శ్రీనివాస్, మధుసుదన్ రెడ్డి,సతీష్ రెడ్డి, జయసింహ రెడ్డి, శేఖర్ రెడ్డి, మచెందర్ రెడ్డి, షేరి బాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఐదు మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిలుకూరు లో గందరగోళం మధ్య కొనసాగుతున్న గ్రామసభలు

**– ఇంతకుముందు పెట్టిన దరఖాస్తులు ఎక్కడ పోయే**

**– మండిపడ్డ బీజేవైఎం నాయకులు**



**మొయినాబాద్ జనవరి 23 (ప్రజా జ్యోతి )**

ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నగ్రామసభలు గందరగోళం మధ్య కొనసాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు పథకాలకు గ్రామ సభలలో దరఖాస్తుల స్వీకరణ, లబ్ధిదారుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న సభలో ప్రజలు అధికారుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంటున్నాది. మొయినాబాద్ మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇండ్ల జాబితాలో పేర్లు రాలేదని అధికారులను నిలదీశారు. ఇంతకుముందు పెట్టిన దరఖాస్తులు ఎక్కడ పోయే అని నిలదీశారు. రైతులకు రైతుబంధు కోసం నిలదీసి ప్రశ్నింన గ్రామస్తులు.

# సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్నారు

**– ప్రభుత్వ చీఫ్ విప్ పి. మహేందర్ రెడ్డి**






**శంకర్ పల్లి జనవరి 23. (ప్రజా జ్యోతి )**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్నారని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం శంకర్ పల్లి పురపాలక సంఘం చివరి సాధారణ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తు దారులకు తప్పనిసరిగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అదుతాయని తెలిపారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరంగా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ భానూరు వెంకటరామి రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, నాయకులు డి. వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ వై. ప్రకాష్ గుప్తా, మాజీ ఉపసర్పంచ్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీటీసీ అశోక్ కుమార్, నాయకులు జూలకంటి రామిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మణి గార్డెన్ శ్రీనివాస్, బొల్లారం వెంకటరెడ్డి, చేకూర్త గోపాల్ రెడ్డి, కౌన్సిలర్లు, కో– ఆప్షన్ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సుభాష్ చంద్రబోస్ పోరాట పంథా యువతకు ఆదర్శం



యాచారం, జనవరి 23 (ప్రజాజ్యోతి):

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని గురువారం జిల్లా కోర్టులో న్యాయవాదుల ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నజ్దిక్ సింగారం, తక్కల్లపల్లి తండాకు చెందిన న్యాయవాదులు వన్నవాడ రవీందర్ రెడ్డి, విజయ్ నాయక్ ఇతర న్యాయవాదులు మాట్లాడారు. ఆజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించి ఆంగ్లేయుల గుండెల్లో ఫిరంగులై పేలిన విప్లవ వీర కిషోరం అంటూ మహనీయుడిని కొనియాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం సుభాష్ చంద్రబోస్ చేసిన పోరాటం నేటి యువతకు ఆదర్శం అన్నారు. ప్రతి ఒక్కరూ సుభాష్ చంద్రబోస్ అడుగు జాడల్లో నడవాలని సూచించారు. కార్యక్రమం లో న్యాయవాదులు పీఠం ప్రదీప్, కొండల్ రెడ్డి, రామారావు, గులగారి కృష్ణ, నర్సింగ్ నరేష్, గురువయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టపడి చదవండి, లక్ష్యాన్ని సాధించండి

**– బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు,న్యాయవాది కోమటిరెడ్డి లక్ష్మీనరసింహారెడ్డి**



శంకర్ పల్లి జనవరి 23( ప్రజా జ్యోతి)

విద్యార్థులు ఇష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించాలని, విద్యార్థి జీవితంలో పదవ తరగతి పరీక్షలు అత్యంత కీలకమని బి ఆర్ ఎస్ వి నాయకులు న్యాయవాది కోమటిరెడ్డి లక్ష్మీనరసింహారెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా, శంకర్ పల్లి మండలం, మహాలింగాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్, పరీక్ష ప్యాడ్, పెన్నులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్ లకు, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో మొదటి స్థానం సంపాదించిన విద్యార్థికి ఇంటర్మీడియట్ చదువులు తన సొంత ఖర్చుతో చదివిస్తానని హామీ ఇచ్చారు. పరీక్షలు పూర్తయ్యే వరకు విద్యార్థులందరూ మొబైల్స్ కు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఎలాంటి పనులు చెప్పకుండా, బాగా చదువుకునేలా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరహరి, లెక్చరర్ ఫోరం అధ్యక్షులు వక్త తిరుపతి రెడ్డి, ఉపాధ్యాయులు అంజయ్య, మాజీ ఎంపిటిసి భవాని యాదగిరి, గొల్ల మల్లేశం, సంజయ్ కుమార్, ఇంద్రసేనారెడ్డి, రంజిత్ రెడ్డి, శ్రవణ్ కుమార్ రెడ్డి, నరేష్, యూత్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు జ్యోతి భీంభరత్ శుభాకాంక్షలు తెలియజేసిన యెన్కెపల్లి కాంగ్రెస్ నాయకులు

మొయినాబాద్ జనవరి 23 (ప్రజా జ్యోతి)

రంగారెడ్డి జిల్లా మహిళ అధ్యక్షురాలుగా ఎన్నికైన,జ్యోతి భీంభరత్, గురువారం ఉదయం తన నివాసానికి వెళ్లి యెన్కెపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి రంగారెడ్డి జిల్లా మహిళ అధ్యక్షురాలిగా ఎన్నికైనందుకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎలాగని సతనారాయణ గౌడ్, ఎదులకంటి వెంకటేష్, మొయినాబాద్ మండలం ఫిషర్మన్ ఆధాక్షులు తలారి భికక్షపతి ముదిరాజ్, చేవెళ్ల జయాకర్, రమేష్, విజయకుమర్, రవి, .రవి,. అనిల్, వెంకటేష్, అంజిబాబు గౌడ్, వెంకటేష్. సురేష్ గౌడ్ మహిపాల్, సత్యనారాయణ గౌడ్. మహేందర్.



మల్లేష్. కుమార్. మహేష్. శ్రీకాంత్. విజయ్ కుమార్. రాహుల్ గౌడ్. రవి శ్యామ్. తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో గట్టెక్కడానికే ప్రజల్ని మోసం చేస్తుంది

**– కొత్తపల్లి మాజీ సర్పంచ్ ఎండి హబీబుద్దీన్**

**– ఏడాది దాటినా అర్హులకు అందని సంక్షేమ పథకాలు**

యాచారం, జనవరి 23 (ప్రజాజ్యోతి):

ప్రభుత్వ సంక్షేమ పథకాలు రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులకై కొత్తపల్లిలో జరిగిన గ్రామసభలో మాజీ సర్పంచ్ ఎండి హబీబుద్దీన్ మాట్లాడారు. సంక్షేమ పథకాల కోసం అర్హులైన వారిని ఎంపిక చేయడంలో అధికారులు పారదర్శకత వహించడం లేదని అన్నారు. రైతు భరోసా కోసం దాదాపు 350 మంది రైతుల పేర్లను జాబితాలో నుంచి తొలగించారని అన్నారు. ఈ విషయమై అధికారులను ప్రశ్నించామని అన్నారు ఎందుకు అధికారులు ప్రభుత్వ ఆదేశాల మేరకు సాగుకు యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని అన్నారని పేర్కొన్నారు. గతంలో సాగుకు యోగ్యం కానీ భూములను ఎస్సీ ఎస్టీ బీసీలకు రాళ్లు, గుట్టలను కేటాయించి దున్నుకోవడానికి ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. గతంలో పేదలందరికీ భూములు పంచామని నేడు అవే భూములు సాగుకు యోగ్యం కాకుండా మారాయని రైతు భరోసా వర్తించడం లేదన్నారు.



ఇందిరమ్మ ఇళ్ల కోసమై దాదాపు 600 ఇల్లు సర్వే చేశారని అందులో కనీసం 20 ఇళ్లు రాని పరిస్థితి నెలకొందన్నారు. గ్రామంలో దాదాపు 300ల నుంచి 400 మంది ఉపాధి హామీ కూలీలు ఉండగా కనీసం 20 మంది భూమిలేని పేద రైతులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం లబ్ధి చేకూరే అవకాశం లేదన్నారు. సంక్షేమ పథకాల పేరుతో రానున్న ఎన్నికల్లో గట్టెక్కడానికే ప్రజల్ని మోసం చేస్తుందని ప్రజలంతా విషయాన్ని గమనిస్తున్నారని అన్నారు. ఏడాది దాటిన ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. గతంలో ఉన్న కేసీఆర్ పాలననే ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.

## వేగం ముఖ్యం కాదు ప్రాణం ముఖ్యం. మైనర్లకు హెచ్చరించిన నారాయణఖేడ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

కల్హే ర్. 23. జనవరి ప్రజా జ్యోతి

నారాయణఖేడ్ పట్టణంలో చౌరస్తా సమీపంలో వాహనాలు నడుపుతున్న మైనర్లను సీఐ శ్రీనివాస్ రెడ్డి సాయంత్రం వారికి హెచ్చరించారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వద్ద, జడ్పీహెచ్ఎస్ పాఠశాల వద్ద ఒకే వాహనంపై ముగ్గురు ప్రయాణం చేస్తూ ఎలాంటి ధ్రువపత్రాలు లేకుండా మైనర్లు వాహనాలు నడపడాన్ని చూసి వారిని ఆపి వేగం ముఖ్యం కాదు ప్రాణం ముఖ్యం. ఎలాంటి ధ్రువపత్రాలు లేకుండా వాహనంలో నడపడం నేరం. ఏదైనా జరగరాని సంఘటనలు జరుగుతే. మైనర్ లైన వారి తల్లిదండ్రులకు. శిక్షలు ఉంటాయని. కావున ఇది మొదటి హెచ్చరిక చెప్పి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని. తల్లిదండ్రులు తమ మైనార్టీ తీరని తమ పిల్లలకు



ద్విచక్ర వాహనములు గాని ఇలాంటి వాహనంలో గాని నడిపించడానికి అనుమతి ఇవ్వరాదని భారతీయ వాహన చట్టం ప్రకారం చర్యలు శిక్షలు ఉంటాయని హెచ్చరించారు.

## ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ ఎన్నిక

రాయపోల్ దౌల్తాబాద్,జనవరి23( ప్రజా జ్యోతి):



దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో గురువారం ఎంఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు ఈదన్నగారి సింహాచలం మాదిగ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి మాదిగ,జిల్లా అధికార ప్రతినిధి ముక్కపల్లి రాజు మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు.ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా దేవిగారి స్వామి,ఉపాధ్యక్షులుగా మైసిగారి శ్రీను, అల్వాల రాజు,అధికార ప్రతినిధి పంచమి శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శిగా కోటి కిరణ్,కోశాధికారిగా తూర్పు స్వామి,ప్రచార కార్యదర్శిగా ఎర్ర వరప్రసాద్,నల్క నర్సింలును ఎన్నుకున్నారు.తదుపరి ఎంఎస్పి మండల అధ్యక్షుడిగా అల్వాల నవీన్, అధికార ప్రతినిధిగా గయాకటి యాదయ్య,ప్రధాన కార్యదర్శిగా చింతపల్లి మధు ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మాట్లాడుతూ ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీనివాస్,పంచమి గణేష్, రాములు తదితరులు ఉన్నారు.

# క్రమశిక్షణతో ఆర్టీసీ ప్రయాణికులను గమ్యస్థానం చేర్చడంలో సురక్షితం

-మొదటిపేజీ తరువాయి

తరపున ఆర్టిసికి అందుతుందన్నారు. బస్టాండ్ హుస్నాబాద్ చుట్టూ ప్రక్కల గల 129 గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజలను సురక్షీతంగా చేర్చడంలో ఆర్టిసి అధికారుల అందరి సహకారం ఉందన్నారు. మా ప్రభుత్వం వచ్చిననాటినుండి ఆర్టిసి ఉద్యోగులకు డ్రైవర్లు, కండక్టర్ల పేరు మీద నియామక ప్రక్రియ ప్రారంభమైందని ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడానికి అన్ని చర్యలు తిసుకుంటున్నం త్వరలో 3 వేల ఉద్యోగాలు భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. బ్రస్సుల ఆదరణా పెరిగిందని ప్రతి గామానికి ఆర్టిసి బస్సు పోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పర్యావరణ సంరక్షణ కోరకు ఎలక్ట్రిక్ బస్సులు తీసుకువస్తున్నం అన్నారు. ఆల్ ఇండియా ట్రాన్స్పోట్ మినిస్టర్ మిటింగ్ లో సైతం మన తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న రవాణా సేవల గుర్చీ తెలపడం జరిగిందన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాలు జరుపు కుంటూన్నాం, రవాణా శాఖ తరపున అందరీ ప్రాణాలు కాపాడడం కోసం తగిన చర్యలు తిసుకుంటు ట్రాపిక్ అవర్నేస్ ప్రోగ్రామ్స్ చేస్తున్నం అని తెలిపారు.

అర్టిసి క్రమశిక్షణతో నడుస్తున్నదని అందరిని సక్రమంగా గమ్య స్థానానికి చేర్చడంలో ఎంతో పని చేస్తున్నారన్నారు. అలాగే కార్గో సేవలు వినియోగించుకోవాలని సూచించారు. హుస్నాబాద్ ను మరింతగా అభివృద్ధి చేయడంలో నాతో పాటు అందరి సహకారం అవసరమని అందరికి ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు.

ధునికరణతో ప్రజలకు మరింత సౌకర్యవంతం: జిల్లా కలెక్టర్ మను చౌదరి





హుస్నాబాద్ బస్ స్టేషన్ అన్ని అంశాల్ని కవర్ చేస్తూ ఓవరాల్ గా మనకి బస్ స్టేషన్ ని ఆధునీకరణ చేశారని జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. బస్ స్టేషన్ ఆధునీకరణ వల్ల హుస్నాబాద్ ప్రజలకు మాత్రమే కాదు చుట్టుపక్కల ఉన్న అక్కన్నపేట, వివిధ జిల్లాల నుంచి వచ్చే ప్రజలు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అలాగే నేషనల్ హైవే రావడం వల్ల మెదక్ నుంచి వెళుతున్న హైవే మీద ఎల్లప్పుడూ బస్సులు వస్తాయన్నారు. మెదక్, కామారెడ్డి, సిరిసిల్ల, వరంగల్, కరీంనగర్ చుట్టుపక్కల ఉన్న జనగామ అన్ని జిల్లాల ప్రజలు కూడా ఇక్కడి నుంచి ప్రయాణిస్తారని వారందరికీ కూడా ఈ బస్ స్టేషన్ మిడిల్ గా ఉందన్నారు. ఇక్కడి నుంచి ట్రాన్స్పోర్టేషన్ చుట్టుపక్కల మనకు ఏవైతే జిల్లాలు ఉన్నాయో అవన్నీ కూడా చాలా సులువుగా చాలా సౌకర్యంగా జరుగుతుందన్నారు. అన్ని గ్రామాలకి మనకి సదుపాయాలు ఉన్నాయన్నారు. గవర్నమెంట్ టేక్ అప్ చేసే ప్రతి ఆక్టివిటీ కూడా పబ్లిక్ వెల్ఫేర్ అన్నది దృష్టిలో పెట్టుకొని ముందుకు వెళ్తా ఉంటామన్నారు. దీంట్లో భాగంగానే మనకి మహిళలకు ఫ్రీ బస్ ట్రావెల్, అదొక్కటే కాకుండా మనకి భద్రత అనేది చాలా ఇంప్రూవ్ అయిందని ఇప్పుడు బస్సులో సేవ్ గా వెళ్లి మళ్లీ సేఫ్ గా సురక్షితంగా గమ్యాలకు రాగలుగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిజి ఆర్టిసి డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, వివిద డిపోల రిజనల్ మెనెజర్ లు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి స్వయంభూ శంభు దేవుడి జాతర

**వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆలయం ముస్తాబు**

**మూడు రోజులపాటు జాతర.**

**కల్యాణోత్సవానికి వేలాదిగా తరలిరానున్న భక్తులు.**

**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, (కొండపాక ):** మహిమాన్విత శైవ క్షేత్రమైన దుద్దెడ శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. ఈనెల 24 నుండి 26 వరకు వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణలతో శాస్త్రోక్తంగా వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. స్వయంభూ శంభు లింగేశ్వర సేవా సమితి ట్రస్ట్ ఛైర్మెన్ మంచాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేసి ఆలయ ప్రాంగణాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దారు.

**కాకతీయ రాజుల కాలంలో నిర్మాణం**

కాకతీయ చక్రవర్తి అయిన ప్రతాపరుద్రుని సామంత రాజు పానుగల్లు పురాదీసుడు మాధవరెడ్డి ఆలయ నిర్మాణం చేసినట్లు ఆలయ ప్రాంగణంలోని ఏకశిలా శాసనం ద్వారా ఆధారాలు లభిస్తున్నాయి. భారీ శిలలతో, చతురస్రాకారంలో నిర్మితమైన అపురూప బండరాళ్ల కట్టడం శంభు దేవాలయం ప్రత్యేకత. స్వయంభుగా భూమి నుండి వెలిసిన లింగం అని ఇక్కడి శివ లింగం ప్రతిష్ట కలిగి ఉంది. గర్భగుడి పై 36 అడుగుల ఎత్తున మట్టితో నిర్మించిన గాలిగోపురం 900 సంవత్సరాలు పూర్తయినా ఇప్పటికీ చెక్కుచెదరకపోవడం నిర్మాణశైలికి దర్పణం పడుతుంది. 16 ఏకశిలా స్తంభాలతో ఆలయంలోని ద్వార ప్రాంగణము వివిధ నాట్య భంగిమలతో కడు రమ్యంగా నిర్మించడం గొప్ప విశేషంగా చెప్పవచ్చు.

**దక్షిణాభిముఖంగా అమ్మవారు**

మహా శక్తి స్వరూపిణి పార్వతీ మాత గర్భాలయములో అభయ ముద్ర , డమరుకం, త్రిశూలము, లింగము ధరించి చతుర్భుజియై ఏకశిలతో చెక్కబడి ఉన్న సోమసూత్రంపై అమ్మవారు దక్షిణాభిముఖంగా ఉండడం శంభు దేవాలయానికి ప్రత్యేకతగా ఆగమశాస్త్ర పండితులు పేర్కొంటారు. శివలింగానికి కుడివైపున ఆలయంలో వీరభద్రుడు లింగాకారంలో ఉండడం మరో ప్రత్యేకత. సోమ సూత్రం పై అక్షయ జలాధిషుడు గా జలలింగం అడుగుభాగాన ఎల్లవేళలా నీరు ఉండడం విశేషమైతే ఈ జలాన్ని భక్తులు తమ శిరస్సుపై చల్లుకొని పునీతులవుతున్నారు.





**బ్రహ్మోత్సవ కార్యక్రమ వివరాలు**



పుష్య బహుళ దశమి శుక్రవారం రోజున విఘ్నేశ్వర పూజతో వార్షికోత్సవాలు ప్రారంభమవుతాయని శ్రీ స్వయంభూ శంభులింగేశ్వర సేవా సమితి ట్రస్ట్ ఛైర్మన్ మంచాల శ్రీనివాస్ తెలిపారు. ఉదయం పుణ్యా హవాచనం, అంకురార్పణ, స్వయంభు దేవుని మూలవిరాట్ అభిషేకం, పార్వతి దేవికి అభిషేకం, అలంకరణ, సాయంత్రం శకటోత్సవం వాహానాలు( బండ్లు తిరుగుట), అనంతరం తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 25వ తేదిన స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రవారాభిషేకం, అన్నాభిషేకం, అమ్మవారికి అభిషేకం, సుదర్శన హెూమం, చండీహెూమం, పూర్ణహుతి జరుగుతాయన్నారు. 26 వ తేది ఆదివారం ఉదయం స్వామి వారి ఎదుర్కోలు అనంతరం శుభ అభిజిత్ లగ్న పుష్కరాంశ సుముహుర్తన శివ పార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించటం జరుగుతుందనీ తెలిపారు. రాత్రి ఉత్సవ విగ్రహాలను రథోత్సవం నిర్వహించి పురవీధుల గుండా భజనలతో ఊరేగిస్తామని పేర్కొన్నారు. కల్యాణోత్సవానికి విచ్చేసిన భక్తులకు మహా అన్నప్రసాద వితరణకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు చైర్మన్ మంచాల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శంభు దేవుని కృపకు పాత్రులు కాగలరని పాలకమండలి సభ్యులు పిలుపునిచ్చారు.